VISALAANDHRA Phone 5301

Regd. No. H 203

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44.00	....	రు. 51.00
6 నెలలకు	రు. 22.00	....	రు. 25.50
3 నెలలకు	రు. 11.25	....	రు. 12.75
నెలకు	రు. 3.75	....	రు. 4.25

విశాలాంధ్ర

702729

సంపుటి 17, సంచిక 343 | విజయవాడ 26—3—1968 మంగళవారం [6 పేజీలు 12 పై.


100%
టెరిలిన్
సూటింగులకు,
షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

జోర్డాన్ పై ఇజ్రాయిల్ దాడికి భద్రతా సంఘం ఏకగ్రీవ ఖండన

ఐనా తాను తీర్మానాన్ని ఖాతరుచేసేదిలేదని ఇజ్రాయిల్ తిరస్కారం

తిరిగి సైనిక చర్యలు అవసరం కావచ్చునంటూ బెదిరింపు

ఐ. రా. స., మార్చి 25

గత గురువారంనాడు జోర్డాన్ పై ఇజ్రాయిల్ జరిపిన సైనిక చర్యలను భద్రతా సంఘం గతరాత్రి ఏకగ్రీవంగా ఖండించింది. పోరాట విరమణ ఉల్లంఘనకు సంబంధించిన సకల చర్యలకు విచారాన్ని వ్యక్తంచేసింది కాగా ఈ తీర్మానాన్ని ఇజ్రాయిల్ తిరస్కరించింది.

మార్చి 21 న ఇజ్రాయిల్ - జోర్డాన్ల మధ్య జరిగిన ఘటనలపై భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానం ఇలా వుంది:

జోర్డాన్, ఇజ్రాయిల్ ప్రతినిధుల ప్రకటనలను భద్రతాసంఘం విన్నది. జోర్డాన్, ఇజ్రాయిల్ శాశ్వత ప్రతినిధుల లేఖలలోని అంశాలను దృష్టిలోకి తీసుకున్నది.

పాలస్తీనాలోని ఐరాస పోరాట విరమణ పర్యవేక్షక బృందం అధిపతి అందచేసిన సమాచారాన్ని కూడా పరిగణలోనికి తీసుకున్నది.

పోరాట విరమణను ఉల్లంఘించే సకల చర్యలను ఖండించే 236 వ తీర్మానాన్ని (1967 జూన్ 12 న ఆమోదించినది) పునరుద్ఘాటిస్తున్నది.

జోర్డాన్ భూభాగంపై ఇజ్రాయిల్ సాయుధ బలగాలు జరిపిన సైనికచర్య పెద్ద ఎత్తున జాగ్రత్తగా పథకం ప్రకారం జరిపిన స్వభావం కలదని అభిప్రాయపడింది.

పోరాట విరమణ ఉల్లంఘనలను ఇతర సాయుధ చర్యలన్నింటిని విరోధించాలని, ఈ ఉల్లంఘనల గతంలోని ఘటనలను ఉపేక్షించరాదని భావించింది.

సైనిక చర్యలు జరిగిన ప్రాంతాల్లోని అరబ్ పౌరులను బదలను, పౌరస్వామ్య ... కలగచేయవలసిందిగా ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని కోరుతూ 1967 జూన్ 14 న ఆమోదించిన మరో తీర్మానాన్ని (237 వ తీర్మానం) పునరుద్ఘాటించింది.

1. ఆస్తులకు, ప్రాణాలకు సంభవించిన భారీ నష్టాలకు విచారాన్ని వ్యక్తం చేస్తున్నది.

2. ఐరాస ప్రణాళికను, పోరాట విరమణ తీర్మానాన్ని బాహాటంగా ఉల్లంఘించి ఇజ్రాయిల్ జరిపిన సైనిక చర్యను ఖండిస్తున్నది.

3. పోరాట విరమణను ఉల్లంఘించి జరిపిన సకలచర్యలకు విచారాన్ని వ్యక్తంచేస్తూ సైనిక ప్రతిచర్యలు, పోరాట విరమణ ఉల్లంఘనవంటి చర్యలు సహించబడవని, ఇటువంటి ఘటనలు మరల జరగకుండా చూసేందుకు సమర్థవంతమైన చర్యలను భద్రతా సంఘం పరిశీలించవలసి వుంటుందని ప్రకటించింది.

4. 237 వ తీర్మానానికి భిన్నంగా చర్యలు తీసుకొనడాన్ని ఇజ్రాయిల్ విరమించాలని కోరింది.

5. పరిస్థితిని పరిశీలనలో వుంచుకొని అవసరమైనప్పుడల్లా భద్రతా సంఘానికి నివేదించవలసిందిగా ప్రధాన కార్యదర్శిని కోరింది.

ఈ తీర్మానంపై ప్రైవేట్ చర్చల్లో సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

అరబ్ లు గెరిల్లా దాడులు జరుపుతున్నారని ఆరోపిస్తూ ఇజ్రాయిల్ చర్యలతోపాటు అరబ్ చర్యలను కూడా ఖండించాలని అమెరికా పట్టుబట్టింది.

అరబ్, పశ్చిమ దేశాల ప్రతినిధులతో

(మిగతా 2 వ పేజీలో)

మద్యనిషేధం అమలు సమస్య

శాసనసభ్యుల విమర్శను మంత్రి అంగీకరిస్తే మంచిదని స్పీకర్ సలహా

హైదరాబాద్, మార్చి 25

మద్యనిషేధం విషయంలో సభ్యుల విమర్శతో మంత్రి ఏకీభవిస్తే సమంజసంగా వుంటుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈరోజు సమావేశంలో అన్నారు.

దొంగసారా కేసులు గురించి సభ్యులు వేసిన ఒక ప్రశ్నకు మంత్రి జవాబు యివ్వబోతుండగా స్పీకర్ ఈ వ్యాఖ్యానం చేశారు.

శ్రీమతి ఈశ్వరీబాయి మరి కొందరు అడిగిన ప్రశ్నకు మద్య నిషేధ శాఖమంత్రి శ్రీ వెలిశెట్టి సత్యనారాయణరావు సమాధానం యిస్తూ 1966లో 8,633 దొంగ సారా కేసులు దొరికాయని అన్నారు.

అసలు ముఖ్యమయిన నేరస్థుల్ని ప్రభుత్వం వదలివేస్తున్నదని శ్రీ మాధవరావు ఆరోపించారు.

పలువురు సభ్యులు మంత్రిపై ప్రశ్నల వర్షం కురిపించబోగా మద్యనిషేధం రద్దు ఆవశ్యకతను ఇది సూచించుకున్నదని స్పీకర్ చెప్పారు.

మద్యనిషేధ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం ఆలోచించుచున్నదని మంత్రి అన్నారు.

లండన్ లో వియత్నాం యుద్ధ ప్రజా ప్రదర్శన

లండన్, మార్చి 24

వియత్నాంలో యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ వేలాదిమంది శాంతివాద యుద్ధ వ్యతిరేక వర్గాలకు చెందిన వ్యక్తులు నేడు బ్రిటన్ ప్రధాని విల్సన్ కు పిటిషన్ లను సమర్పించే నిమిత్తం ఆయన నివాసగృహం వద్దకు ప్రదర్శనగా సాగారు.

ట్రఫాల్గర్ స్క్వేర్ వద్ద గుంపుగా చేరిన ఈ ప్రదర్శకులు షాట్ డెన్ ఎండ్ వీధి వరకూ చిన్న చిన్న గుంపులుగా సాగారు.

నెంబర్ టెన్ స్ట్రీట్ లో ఉన్న ప్రధానికి పిర్యాది పత్రాలను సమర్పించేందుకు వీరు ప్రయత్నించగా, పోలీసులు నిరోధించారు. కొందరు ప్రదర్శకులు వీధుల్లోనే యోగుల వలె ఉద్యానసంవేశము చేస్తున్నారు. వారిని పోలీసులు అలాగే తీసుకపోయారు.

ఆంధ్రప్రదేశ్ మోటార్ ట్రాన్స్ పోర్ట్
వర్కర్స్ ఫెడరేషన్
5వ మహాసభ
నెల్లూరులో ఏప్రిల్ 6, 7 తేదీలలో
ప్రారంభకులు: శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ ఎం. ఎల్. సి.
అధ్యక్షులు, ఆం. ప్ర. స్టే. రో. ట్రా. వ. యూనియన్
అధ్యక్షులు: శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి
ప్రధాన కార్యదర్శి, ఆం. ప్ర. ట్రే. యూ. కాంగ్రెస్
ఉపన్యాసకులు: శ్రీ సుందర్యాల్
భారత్ మోటార్ కార్మికుల జాతీయ సమాఖ్య ప్రధానకార్యదర్శి
తదితర ప్రముఖ కార్మిక నాయకులు హాజరవుతున్నారు

కొత్త రకం ప్రదర్శకులు

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు యివ్వకుండా నిషేధించాలన్న ప్రతిపాదనకు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ సి. బి. గుప్తా ప్రాతికూల్యం వెల్లడించారు.

— శంకర్స్ వీక్లీ సౌజన్యంతో

రు.27 కోట్ల డ్రెయినేజ్ సెస్సు విధింపు

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం: బడ్జెట్ డిమాండ్లకు ప్రదేశ్ శాసనసభ ఆమోదం

హైదరాబాదు, మార్చి 25

1968 69 సంవత్సర రాష్ట్ర బడ్జెట్ డిమాండ్లపై శాసనసభలో ఈ రోజు ఓటింగు పూర్తయ్యింది.

వరద నివారణ పథకాల కోసమని, నూతనంగా డ్రయినేజ్ సెస్సును విధించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ, దీనివల్ల రు. 27 కోట్ల ఆదాయం రాగలదని చర్చకు సమాధానం యిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి ప్రకటించారు.

క్లుప్తంగా జరిగిన చర్చ అనంతరం ప్రస్తుతార్థిక సంవత్సర సప్లిమెంటరీ అంచనాలు, 1963-64 సంవత్సరం అదనపు ఖర్చుకు సంబంధించిన గ్రాంట్లను కూడా శాసనసభ ఆమోదించింది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డితో పాటు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కోట రామస్వామి, రహదార్ల శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కూడా తమ శాఖలపై జరిగిన చర్చల సమాధానాలు యిచ్చారు.

ఇరిగేషన్ శాఖ అధికారుల, శాసనసభ్యుల సమావేశం ఇటీవల జరిగిందని, నిర్మాణంలో వున్న వివిధ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయాన్ని పరిశీలించిందని, మూడు నాలుగేళ్లలో పూర్తి అయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యత యివ్వాలని నిశ్చయించినదని శ్రీ సిద్దారెడ్డి చెప్పారు.

రష్యా కిరోసిన్ దిగుమతి ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 25

1969 లో సోవియట్ యూనియన్ నుండి 5 లక్షల 80 వేల టన్నుల కిరోసిన్ ను దిగుమతి చేసుకోవటానికిగాను భారత్ కుదుర్చుకున్న ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయని నూనెశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఈరోజు లోక్ సభలో ఒక ప్రశ్నకు వ్రాత మూలకంగా జవాబు చెప్పారు.

పాట్నాలో పత్రికా ఉద్యోగుల సమ్మె

పాట్నా, మార్చి 24

పాట్నాలోని బీహార్ జర్నల్స్ సంస్థ ఉద్యోగులు పాత్రికేయులకూ, ఇతర పత్రికా ఉద్యోగులకూ వేతనసంఘం నిర్ణయాలను అమలు జరపాల్సిందిగా డిమాండ్ చేస్తూ నిన్నటి నుండి సమ్మె ప్రారంభించారు.

ఈ సమ్మె మూలంగా ఆ సంస్థ ప్రచురిస్తున్న "సెర్చిలైట్", "ప్రదీప్" అనే దిన పత్రికలు రెండు ఆగిపోయాయి.

అమెరికా గూఢచారి శాఖకు సమాచారం చేరవేస్తున్న హోంశాఖ కార్యదర్శి కుమార్తె

రాజ్యసభలో శ్రీ భూపేష్ ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 25

అమెరికా గూఢచారిశాఖ మాజీ ఉద్యోగి జాన్ స్మిత్ వ్రాసిన వ్యాసాల విషయమై యస్. యస్. పి. సభ్యుడు శ్రీ రాజ్ నారాయణ్ మరో సభ్యుడు తెచ్చిన కాల్ ఎటెన్షన్ తీర్మానం సందర్భంగా ఈ రోజు రాజ్యసభలో భారతదేశంలో అమెరికా గూఢచారిశాఖ కార్యకలాపాల గురించి పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఢిల్లీలోని విద్యాపరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ యల్. పి. సింగ్ కుమార్తె అమెరికా ప్రభుత్వానికి రహస్య సమాచారం అందచేస్తున్నదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా చర్చ సందర్భంగా ఆరోపించారు.

విద్యావ్యవహారాల పరిశోధన కేంద్రం ఢిల్లీ ప్రభుత్వ అనుమతితోనే పనిచేస్తున్నదని, అది న్యాయంగానే పనిచేస్తున్నదని హోం మంత్రి చావన్ అన్నారు. బాధ్యతాయుత ప్రభుత్వ ఉద్యోగులపై శ్రీ భూపేష్ గుప్తా ఇలా ఆరోపణలు చేయటం మంచిదికాదని అన్నారు.

"శ్రీ యల్. పి. సింగ్ విశ్వాసపాత్రుడయిన, సమర్థుడయిన అధికారి. ఈ కేంద్రం ఎవి అవాంఛనీయ కరంగా, దేశద్రోహకరంగా, భంగకరంగా పనిచేస్తున్నట్లయితే దానిని, పనిచేయటానికి శ్రీ సింగ్ అనుమతించరు" అని శ్రీ చావన్ అన్నారు.

కొన్ని రాజకీయ పార్టీలకు అమెరికా గూఢచారిశాఖ నుంచి డబ్బు లభించిందనే స్మిత్ ఆరోపణ గురించి ప్రభుత్వం దర్యాప్తు జరిపిందా? అని శ్రీ రాజ్ నారాయణ్ హోంమంత్రిని ప్రశ్నించారు.

ప్రధాని నియోజక వర్గంలో లక్షల కొలది అమెరికా డబ్బు వెచ్చించబడినట్లు న్యూయార్క్ టైమ్స్ లో వార్త ప్రచురితమయిందని శ్రీ రాజ్ నారాయణ్ చెప్పారు.

సభ్యుని ఆరోపణ అసత్యమైనదని శ్రీ చావన్ అన్నారు.

ఇటువంటి వార్త ప్రచురించిన పత్రికను ఎవరని శ్రీ ఎ. యమ్. తారిక్ (కాంగ్రెస్) ప్రశ్నించారు.

కొంతమంది ప్రముఖ రాజకీయ నాయకులకు అమెరికా గూఢచారిశాఖతో సంబంధం వున్నట్లు ఆధారాలు లేవని చావన్ అన్నారు.

కార్యకలాపాల గురించి పరిశీలనకు ఉన్నతాధికార పార్లమెంటరీ కమిటీని నియమించాలని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ సూచనను శ్రీ చావన్ తిరస్కరించారు.

స్మిత్ ఆరోపణలపై భారత ప్రభుత్వం అధికారులు దర్యాప్తుజరిపి రూపొందించిన నివేదికను ప్రచురించాలన్న సభ్యుల డిమాండ్ ను కూడా మంత్రి అంగీకరించలేదు.

మహేశ్ యోగికి అమెరికా గూఢచారి శాఖకు ఎటువంటి సంబంధం లేదని మరో ప్రశ్నకు హోంమంత్రి జవాబు యిచ్చారు.

భారత సైన్యంలోని ఇద్దరు అధికారులపై అమెరికా గూఢచారిశాఖ మాజీ ఉద్యోగి స్మిత్ చేసిన ఆరోపణలకు నిర్దిష్టమైన ఆధారాలు లేవని అన్నారు.

ఎన్నికలలో విదేశీ ధనం వినియోగం గురించి, అమెరికా గూఢచారి శాఖ అయితే యీ నివేదిక పరిశీలన తర్వాత ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటే ఆ విషయాలను సభవారికి తెలుపుతానని హోం మంత్రి హామీ యిచ్చారు.

చిన్నకార్ల సప్లై విషయంలో

పార్లమెంటు సభ్యుల ప్రత్యేక సదుపాయం దుర్వినియోగం

ప్రధానమంత్రి వివారం

న్యూఢిల్లీ, మార్చి 25

చిన్నకార్ల కేటాయింపులవిషయంలో పార్లమెంటు సభ్యులకు యిచ్చిన సదుపాయాన్ని కొందరు సభ్యులు దుర్వినియోగ పరచారని ప్రధాని ఇందిరా గాంధి ఈరోజు లోక్ సభలో చెప్పారు.

తీసుకున్న కార్లను కొందరు సభ్యులు రెండేళ్లయినా కాకముందే అమ్ముకున్న విషయం గురించి ప్రధాని ప్రస్తావించి, ముందు ముందు ఇటువంటి ఘటనలు జరగకుండా వుండాలని అన్నారు.

ప్రధాని ఈ ప్రకటన చేయబోగా ఏ నిబంధనక్రింద శ్రీమతి గాంధి ఈ ప్రకటన చేస్తున్నారో తెలపాలని శ్రీ మధులిమాయే కోరారు.

ఈ అంశంపై అనేక హక్కుల తీర్మానాలు స్పీకర్ ముందున్న దృష్ట్యా ప్రధాని ప్రకటన చేయటానికి వీలులేదని అన్నారు.

అధ్యక్ష స్థానంలో వున్న శ్రీ జి. యస్. ధిల్లన్ సభ్యుల అభ్యంతరాన్ని తోసివేశారు. ప్రధానికి ఎప్పుడయినా ప్రకటన చేసే హక్కు వుందని ఆయన స్పష్టం చేశారు. అంతర్యానాన సభాహక్కుల తీర్మానాలకు అటంకం వుండదని అన్నారు.

కార్ల విషయమై పలువురు సభ్యులు తనకు లేఖలు వ్రాశారనీ ఆయా కేసుల గురించి స్పష్టంగా పేర్కొన్నారని కొన్ని రెండేండ్లలోగా ప్రభుత్వ అనుమతిలేకుండా కారు అమ్మిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. డి. త్రిపాఠికి న్యాయస్థానం రు 1000 జరిమానా విధించిందని అన్నారు. కారు అమ్మకంపట్ల విచారం వ్యక్తంచేస్తూ, సభకు సరకులు లేని క్షమాపణచెబుతూ శ్రీ త్రిపాఠి తనకు లేఖ వ్రాశారని, ఆ లేఖను సభ్యులకు పంపమని తాను సూచించానని ప్రధాని అన్నారు. అందువల్ల ఆయన విషయాన్ని అంతటితో వదిలితే మంచిదని అన్నారు.

శ్రీ లలిత్ సేన్ తో సహా మరో యిద్దరు కాంగ్రెస్ సభ్యులకు సంబంధించిన కేసులు కోర్టుముందు వున్నాయని ఈ అంశాలగురించి స్పీకర్ తో సంప్రతించగా, కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి వుండాలని స్పీకర్ సలహా యిచ్చారని ప్రధాని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 24

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం మార్చి 21 నుండి ఏప్రిల్ 2వరకు ఇక్కడ జరుగనున్నది.

పాట్నాలో 8 వ పార్టీ మహాసభ ముగిసిన తరువాత వచ్చిన రాజకీయ పరిణామాలను యీ సమావేశం చర్చిస్తుంది.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశ సన్నాహక సభకు శ్రీ డాంగే నాయకత్వాన బుడాపెస్టు వెళ్ళిన ప్రతినిధివర్గం నివేదిక కార్యవర్గం ముందుంచబడుతుంది.

బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ పరిణామాలను కార్యవర్గం చర్చించనున్నది.

నిజాం చక్కెర కార్మికులవే సత్యాగ్రహ ప్రదర్శన

బోనసు సమస్యపై

హైదరాబాదు మార్చి 26

ప్రభుత్వరంగంలోని నిజాం చక్కెర ఫ్యాక్టరీ మేనేజిమెంటు బోనసు సమస్యను పరిష్కరించ నందుకు నిరసనగా నేడు కార్మికులు సత్యాగ్రహ ప్రదర్శన జరిపారు.

1967-68 సంవత్సరంలో కార్మికులు ఫ్యాక్టరీని విజయవంతంగా పూర్తిచేసినందుకు ఫ్యాక్టరీవద్ద జరిగిన ఉత్సవంలో ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు, జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటు హాజరై తిరిగి వస్తుండగా యీ ప్రదర్శన జరిగింది.

ప్రాంతీయ ప్రాతిపదికపై వైద్యకళాశాలసీట్లకు స్వస్తి

సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం గురించి వైద్యశాఖ మంత్రి శాసన సభలో వివరణ

హైదరాబాద్, మార్చి 24

ప్రాంతీయ ప్రాతిపదికమీద, జనాభా ప్రాతిపదిక మీద వైద్య కళాశాలల్లో సీట్లు యిచ్చే పద్ధతికి వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్వస్తి చెప్పటానికి నిర్ణయం అయ్యిందని విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ రోజు రాష్ట్ర శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఇప్పుడు అమలులోవున్న పద్ధతి చట్టవ్యతిరేకమైనదని సుప్రీంకోర్టు యిచ్చినతీర్పుదృష్ట్యా యీ మార్పు అవసరం అయ్యిందని మంత్రి అన్నారు.

ఇకనుంచి మార్కులనుబట్టి సీట్లు లభిస్తాయనీ తెలిసినా అయితే తెలంగాణా, తెలంగాణేతర కళాశాలకు సీట్ల విషయంలో ప్రాంతీయ కమిటీ చేసిన నిర్ణయాలు అమలు జరుగుతాయని చెప్పారు. అంటే ఆర్ట్స్ వున్న తెలంగాణా కళాశాలలకు ప్రత్యేకంగా జరుగుతాయి. మంత్రి ప్రకటనను సభ్యులు హర్షం వెలిబుచ్చినప్పటికీ వెనుకబడిన ప్రాంతాల

(మిగతా 2 వ పేజీలో)

ప్రమాదాలు తగ్గాయి రైల్వేల ప్రగతి

న్యూఢిల్లీ, మార్చి 25

1965-66 లో రైల్వే ప్రమాదాల్లో 41 మంది మరణించగా 1966-67 లో 209 మంది మృతి చెందారు. క్రిందటి యేడాది ఎంతమంది చనిపోయారో యింకా లెక్కలు తేలలేదు.

1966-67 లో ఎన్నడయినా గత 15 ఏండ్లలో రైలు ప్రమాదాలసంఖ్య 63.5 శాతంతగ్గిపోయిందని, రైల్వేశాఖ లెక్కలు తెలుపుతున్నాయి. ఈ 15 ఏడ్లలో రైళ్లలో ప్రయాణం చేసేవారి సంఖ్య 51.4 శాతం పెరిగింది.

1951-52 లో భారత రైల్వేలు 29 కోట్ల కిలో మీటర్ల ప్రయాణంచేయగా 1966-67లో 45 కోట్లకిలో మీటర్ల ప్రయాణం చేశాయి.

63,864 కోట్ల కిలో మీటర్ల విస్తీర్ణం మేరకు భారత రైల్వేలు వ్యాపించి వున్నాయి. 11,600 ఇంజన్లు, 33,100 పాసింజర్ బోగీలు 3,75,000 సరుకుల రవాణా పెట్టెలు భారత రైల్వేలకు వున్నాయి.

రోజుకి 60 లక్షల మంది ప్రయాణీకులు వీటిలో ప్రయాణం చేస్తున్నారు. 5,52,000 టన్నుల సరుకులు రవాణా అవుతున్నాయి.

దేశంలో 7000 స్టేషన్లువున్నాయి. ఈ శాఖలో 13.6 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. రోజూ 10 వేల రైళ్ళు నడుస్తున్నాయి.

వ్యవసాయకార్మికుల కనీస వేతనాలు

శాసనసభలో కార్మిక మంత్రి జవాబు

హైదరాబాద్, మార్చి 25

వ్యవసాయ కార్మికులకు పునర్నిర్ణయించిన కనీస వేతనాలను ఈ శాసనసభ సమావేశం ముగిసేలోపు సభలో ప్రకటించేందుకు ప్రయత్నిస్తానని కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసనసభలో చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య ఈ విషయాన్ని లేవనెత్తారు. పునర్నిర్ణయించిన వ్యవసాయ కార్మిక కనీస వేతనాలను ప్రకటించాలని, వేతనాలు, తదితర అంశాలను డిమాండ్ చేస్తూ 60 వేల మంది వ్యవసాయకార్మికులు ఇటీవల శాసనసభవద్దకు వచ్చారని శ్రీ సుబ్బయ్య అన్నారు.

శ్రీ సుబ్బయ్య లేవనెత్తిన ప్రశ్నకు జవాబుగా మంత్రిపై సమాధానం చెప్పారు.

సోవియట్ చే 400 టన్నుల నికెల్ సరఫరా

మాస్కో స్నేహహస్తానికి అధికారుల అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 24

ప్రపంచంలో చాలా కొరతగా వున్న నికెలు 400 టన్నులు భారతదేశానికి సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది.

ఈ లోహము చాలా అపురూపమైనది. భారత దేశంలోని మిశ్రమ ఉక్కుపరిశ్రమ అభివృద్ధికి ఇతోధికంగా ఈ నికెల్ ఉపయోగపడగలదని భావిస్తున్నారు.

నికెల్ ఎంత కొరతగా వుందంటే అనేక దేశాలు యీ లోహాన్ని బయటికి రానివ్వకుండా దాచిపెట్టుకుంటున్నాయి.

నికెల్ చాలా అత్యవసరమైనాయీ దశలో భారతదేశానికి సరఫరాచేస్తున్న సోవియట్ ను భారతవర్గాలు అభినందిస్తున్నాయి.

మంచి పాటలు గల చిత్రం!
మధుపిక్చర్స్
మంచికుటుంబం
దర్శకత్వం వి. మధుసూదనరావు • నిర్మాత వి. మల్లిఖార్జునరావు
నవయుగ

నాగార్జున పేట

బంజరు సాగుదార్లపై జిల్లా ఫారెస్టు అధికారి దాడి:

ఖాళీ చేయకపోతే కాల్చిస్తానని బెదిరింపు

విజయపురి, మార్చి 24

గత 10 సంవత్సరాలుగా అడవి బంజర్లు సాగుచేసుకుని జీవితం గడుపుతున్న నాగార్జునపేట బంజరు సాగుదార్లపై నల్లగొండ జిల్లా ఫారెస్టు అధికారి మార్చి 22 న తన సిబ్బందితో కలసి దాడి జరిపారు. బంజరు భూములనుండి తొలగిపోవాలనీ, లేకపోతే తుపాకితో కాల్చి చంపిస్తాననీ హుకుం జారీచేసి వెళ్ళిపోయారు.

ఇండ్లను కూలగొట్టి యీ గ్రామాన్ని లేకుండా చేయాలనీ హుకుం జారీచేశాడు. "మీ తాతగాడి సొమ్మనుకున్నారా? ఇక్కడే నుండి రెండు వారాల లోపల లేచిపోండి. లేదా మీ యిండ్లు తగలబెట్టిస్తాను. తుపాకితో కాల్పిస్తా. మళ్ళీ మాట్లాడారంటే జైల్లో పెట్టిస్తాను. మిమ్మల్ని యిక్కడనుండి తన్ని తరిమికొట్టమని పైనుండి మాకు ఆర్డర్లు వచ్చాయి" అంటూ సాగుదార్ల మీద గుడ్లురిమి గర్జించాడు.

అధికారి ఆరవతం పూర్తయాక సాగుదార్లలోనుండి బాణావతు కపూరా అనే సాగుదారు తాపీగా నెమ్మదిగా యిలా సమాధానమిచ్చాడు.

తినడానికి కూడు లేక ఆకలిమంటతో రోజూ కాస్తకాస్త చచ్చేకంటే మీ తుపాకుల గుండ్లతో ఒక్కసారిగా చావడమే మంచిది." అని ముక్తసరిగా సమాధానమిచ్చాడు.

19-3-68 తేదీన హైదరాబాదులో కూలిదండు ప్రదర్శనలో "నాగార్జునపేట వ్యవసాయ కార్మికసంఘం "అనే బ్యానరుతో ఎర్రజెండాలతో నాగార్జున పేట అడవిబంజరు సాగుదార్లుకూడా పాల్గొన్నారు. నాగార్జునపేట బంజరు భూములను గురించి గత పది సంవత్సరాలనుండి తాము ఈ భూములను సాగుచేసిన సందర్భంలో తమపై ప్రయోగించిన నిర్బంధ విధానం, అది ఎలాంటి అక్రమమో వివరిస్తూ, యిప్పటికైనా యీ భూములకు పట్టాలు యివ్వాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ ముఖ్యమంత్రికి, అడవులశాఖ మంత్రికి, ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక మహజర్లు కూడా దాఖలుచేసి వచ్చారు.

కాని యింతలోనే ఫారెస్టు అధికారి [illegible] యిలా దాడి చేయడంలో అంతర్యమేమిటో సాగుదార్లకు బోధపడలేదు.

రెండు వారాలలో ఖాళీ చేయకపోతే పోలీసులతో వచ్చి దాడి చేస్తాము" అంటూ ఫారెస్టు అధికారి వెళ్ళిపోయాడు. తనవెంట వచ్చినవారితో ముంపు గ్రామాలకు చెందిన ఎవరో భూమి కొనుగోలుదార్లు కూడా వచ్చారు. "వీళ్ళను మేము వెళ్ళగొడతాం. ఈ భూములను మీరు కొనుక్కోవచ్చు" అంటూ ఆ కొనుగోలుదార్లతో అధికారి అన్నాడు.

"ఇలాంటి పరిస్థితిలో వున్న యీ భూములను ఎవరు కొంటారు? మాకు ఈ భూములు వద్దులెండి" అని ఆ కొనుగోలుదార్లన్నారు. అయినప్పటికీ అధికారి మరోసారి సాగుదార్లను బెదిరించి వెళ్ళిపోయాడు.

శివాయి జమా భూములు పంచాలి

కళ్యాణదుర్గం తాలూకా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

కళ్యాణదుర్గం, మార్చి 24

అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం తాలూకాలోని శివాయి జమా భూములు 57000 ఎకరాలను జనాభా నిష్పత్తిపై పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేస్తూ తాలూకా కమ్యూనిస్టు సమితి కేంద్రప్రభుత్వ కరువు పరిశీలన కమిటీకి మెమొరాండం సమర్పించింది.

అనంతపురం జిల్లాలో శాశ్వత క్షామనివారణ చర్యలు అమలుజరపడానికి కేంద్రం నియమించిన ప్రత్యేక కమిటీ కళ్యాణదుర్గం తాలూకాకు మార్చి 23న వచ్చిన సందర్భంలో ఈ మెమోరాండం సమర్పించింది. ఇంకా ఇలా తెలియజేశారు.

భూగర్భంలో నిక్షిప్తమయిన శాశ్వత జలనిధులను పరిశీలన జరిపి, ప్రభుత్వమే ఆధునిక మైన యంత్రాల ద్వారా బావుల ప్రాజెక్టును నిర్వహించాలి.

మనిషికి 5 ఎకరాల శివాయిజమా భూమిని పంచే పద్ధతిని రద్దు చేసి, విస్తారంగా లభించుతున్న వేల ఎకరాల శివాయిజమా బంజరు భూములను బీదప్రజల జనాభా నిష్పత్తిపై [illegible] సత్వరమే పంపకం చేయుటకు చర్యలు తీసుకోవాలి. సబ్‌డివిజన్‌తో నిమిత్తం లేకుండా ప్రత్యేక సిబ్బందిని ప్రత్యేకాధికారాలతో ఎక్కడికక్కడ నియమించాలి.

ప్రతి బావికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలి. పట్టాలు మంజూరు చేసి, 2 సంవత్సరాలలోగా తాలూకాలో సాగుకు లాయకయిన 57 వేల ఎకరాల భూమిని ఉచితంగా బీదలకు పట్టాలకివ్వాలి.

చింతతోపులను పెంచే కార్యక్రమంలో గ్రామ పంచాయితీలకు ప్రత్యేకనిధులు కేటాయించాలి.

నిరంతరం క్షామ ప్రాంతంగావుంటూ ప్రజల్లో కొనుగోలుశక్తి అతితక్కువగా వున్నందున ప్రభుత్వం సరఫరాచేయు బియ్యం, మైలో, గోధుమలు ధాన్యాదుల వగటు ధరలను కనీస స్థాయికి తగ్గించి బీద ప్రజలకు చౌకగా సరఫరా చేయాలి.

క్షామప్రాంతం కొబట్టి రసాయనిక ఎరువుల ధరలు రైతాంగమునకు అందుబాటులో లేనందువల్ల అధికోత్పత్తికి ప్రోత్సాహకరంగా ఈ తాలూకాలో ఎరువుల ధరలు తగ్గించి, నష్టాన్ని సబ్సిడీ రూపంలో ప్రభుత్వమే భరించాలి.

[illegible] విధానం ఈ ప్రాంతమునకు వర్తించకుండా చూడాలి.

నర్మదా నదీ జలాల వివాదం

లోక్‌సభలో కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25

నర్మదా నదీజలాల పంపిణీపై తుది నిర్ణయానికి రావడానికి మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు రెండు మాసాల్లో సమావేశం కానున్నారని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ రాబిదాష్ ప్రశ్నకు జవాబిస్తూ వివాదం సంప్రదింపులద్వారా పరిష్కారం కావాలని వారు కోరుకుంటున్నారని డాక్టర్ రావు చెప్పారు. వారు ఒప్పందానికి రావడంలో విఫలం చెందినట్లయితే, ఆ వివాదం అంతర్రాష్ట్రీయ నదీజలాల వివాదాలచట్టం ప్రకారం ట్రిబ్యునల్‌కు పంపబడుతుందన్నారు.

మధ్యప్రదేశ్, గుజరాత్ ముఖ్యమంత్రులు సంతకాలు చేసిన ఒప్పందాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి తిరగతోడటం విచారకరమని మంత్రి అన్నారు.

మధ్యప్రదేశ్, గుజరాత్‌ల మధ్య ఒక ఒప్పందం కుదిరేటట్లు ప్రయత్నించేందుకు మరోసారి ముఖ్యమంత్రుల సమావేశం అవసరమన్నారు.

శివసేన దౌష్టికం

కార్పొరేషన్ ఎన్నికల ప్రచార సందర్భంగా

బొంబాయి, మార్చి 24

బొంబాయిమునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ శివసేనదౌర్జన్యకాండ మితిమీరుతోందని శాసనసభ్యుడు, బొంబాయి కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. జి. పాట్కర్ ఈ క్రింది ప్రకటన చేశారు.

ఎన్నికలకు నిలబడ్డ అభ్యర్థులు వారి కుటుంబాలు కూడా శివసేన దౌష్టికానికి గురిఅవుతున్నాయి. గత జనరల్ ఎన్నికలలో ఈశాన్య బొంబాయిలో చేపట్టిన పద్ధతులను శివసేన పునరావృతం చేస్తున్నట్లు కనపడుతోంది.

గెలుపొందేందుకు ఈ ఎత్తుగడ పనికి రావు ఎందుకనగా ప్రస్తుతం పరిస్థితి [illegible] విధంగా ఉంది. ఈ దుండగీడులపట్ల అధికార పార్టీ, రాష్ట్రప్రభుత్వం వైఖరి విచిత్రంగా ఉంది.

శివసేన కార్యకలాపాలకు నిరసనగా, ఏహ్యభావం ప్రకటించినా పోలీసుశాఖ వీరి దుండుగ చర్యలను అరికట్టడంలో విఫలమైంది.

కార్మికుల ఘెరావ్‌లను ఒక నిముషం పాటు కూడా సహించని రాష్ట్ర ప్రభుత్వం సినిమాకువెళ్ళే ప్రజలను ఆటంకపరచనే శివసేన చర్యలను అనుమతించింది. అందుచే స్పష్టంగా బోధపడే విషయమేమంటే ప్రభుత్వం శివసేన చర్యలకు బహిరంగంగానైనా లేక రహస్యంగానైనా మద్దతు నిస్తున్నది.

ఈ విషయాన్ని ఓటర్లు గుర్తించి తమ అభిమాన అభ్యర్థిని పట్టుదలతో గెలిపించి నిజమైన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్రాసు రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద సినిమా షూటింగుకు రోజుకు మద్రాసు ప్రభుత్వం వసూలు చేయబడే చార్జీని వెయ్యి రూపాయల నుంచి 300 రూపాయలకు తగ్గించిందని మద్రాసు వార్త.

రాజధానిలో కిరోసిన్‌కోసం ప్రజల పడిగాపులు

ప్రజల కష్టాలు చూడనొల్లని అమాత్యవర్యులు

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, మార్చి 23

రాష్ట్రంలో, రాజధానిలో లక్షలాది కుటుంబాలను యాతన పెడుతున్న కిరసనాయిలుకొరత తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు శాసనసభలో ప్రతిపక్షసభ్యులు కొందరు ప్రతిపాదించిన తీర్మానంపై మాట్లాడుతూ రాష్ట్రపౌరసరఫరాలశాఖమంత్రి శ్రీవల్లూరి బసవరాజు, గత నాలుగు రోజులలో రాజధాని రోజువారి అవసరాలకు తగినంత కిరసనాయిలు సరఫరా చేసినందు వల్ల యిబ్బంది ఏమీలేదని సమాధానం చెప్పారు. అంతేగాక మంత్రి రష్యాలో రేవులకు సంబంధించిన యిబ్బందులవల్ల కిరసనాయిలు రావడంలో జాప్యం జరిగిందని, తమ సహజ ధోరణిలో హైదరాబాదు నుండి వ్లాడివోస్టాక్ (సోవియట్‌రేవు) వరకు గల సుదీర్ఘ ప్రాంతపు వాతావరణ శాస్త్రపరమైన కొన్ని అమూల్య సూత్రీకరణలను పేర్కొన్నారు.

ఇంతకు ప్రస్తుతాంశమైన రాజధాని పౌరులకు కిరోసిన్ నూనె లభ్యం కావడం లేదనే అంశంపై సభలో చెప్పిన సాకులు, సావధాన సమాధానంలో [illegible] మినహా, ఇప్పుడు తీర్చే నిర్దిష్ట యోజన ఏమీ లేకపోగా అసలా యిబ్బందే లేదనటు 'కిరోసిన్ నూనె మిక్క—అందుకే మందుకొంటారా' నిలబడే ప్రజల క్యూలు మిథ్య' అనే ధోరణిని వ్యక్తపరిచారు.

శాసన సభలో ఉదయం మంత్రిగారి ఈ సమాధానంతో క్యూలు లేవు కాబోలు అనుకుని అలా కోఠీవైపుకి వెళ్ళి చూస్తే మాస్టాప్ ఫోటో గ్రాఫరు [illegible] ఆధారంలేదని ప్రక్కనే వున్న ఫోటో తెలుపుతోంది.

ప్రజలు [illegible] ఎక్కడికి పోవక్కరలేదు. కార్లో వెళ్ళే మంత్రులు కళ్ళు మూసుకుని పోకుండా కావలసినన్ని దృశ్యాలు చూడవచ్చు. కాని, వున్న చిక్కల్లా ఒకటే - ఏమంటే మన మంత్రులు కావాలని గంతలు కట్టుకున్న "ధృతరాష్ట్ర పక్షులు."

భద్రతా సంఘం ఖండన

(1 వ పేజీ తరువాయి)

ప్రైవేటు చర్చల సందర్భంలో భారత ప్రతినిధి జి. పార్థసారధి ఈ తీర్మానాన్ని సూచించినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఇస్రాయిల్ తిరస్కృతి

జోర్డాన్‌పై ఇస్రాయిల్ చర్యలను ఖండిస్తూ భద్రతాసంఘం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని యిస్రాయిల్ తిరస్కరించింది. సైనికచర్యలు మరలా రగవచ్చునని భద్రతాసంఘాన్ని బెదిరించింది.

ఇస్రాయిల్‌ను అభిశంసించే ముందు, ఇస్రాయిల్ దాడికి దారితీసిన ఘటనలను కూడా దృష్టిలోనికి తీసుకోవాలని అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ అన్నారు.

భారత్, పాకిస్తాన్, సెనెగల్ దేశాలు లోగడ ప్రతిపాదించిన తీర్మానం స్థానే ఈ రాజీ తీర్మానం ఆమోదింపబడింది.

సమావేశం వాయిదా

ఇస్రాయిల్ చర్యను ఖండించే తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం భారతీయ కాలమాన ప్రకారం సోమవారం 8.44 గంటలకు భద్రతా సంఘం సమావేశం వాయిదా పడింది.

పశ్చిమాసియాలో ఉద్రిక్తత

పి. టి. ఐ. విలేకరి కథనం

కైరో, మార్చి 24

పశ్చిమాసియాలో క్రమంగా ఉద్రిక్తత ప్రబలిందని, అరబ్ ఇస్రాయిల్‌ల మధ్య యుద్ధంపునః ప్రారంభమయ్యే అవకాశం వుందని పి. టి. ఐ. విలేకరి ఫ్రెడ్ లాజరస్ తెలుపుతున్నారు.

గత గురువారంనాడు జోర్డాన్‌పై ఇస్రాయిల్ జరిపిన దాడి స్థానిక ఘటనకాదని జోర్డాన్ తరపున సిరియా, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లు జోక్యం చేసుకోవాలని ఇస్రాయిల్ కోరుతున్నదని, తద్వారా ఈ రెండు అరబ్ దేశాలపై దాడిచేయడానికి పథకం వేసిందని స్పష్టమవుతున్నదని అరబ్‌లు చెబుతున్నారు.

గత గురువారంనాడు ఐక్య అరబ్ రిపబ్లిక్, సిరియాలపై దాడికి అధునాతనమైన విమానాలను ఇస్రాయిల్ సిద్ధం చేసిందని పశ్చిమ వర్గాలు తెలుపుతున్నవి.

అరబ్‌లు తమ సైనిక శక్తిని పెంపొందించుకోడాన్ని అనుమతించరాదని ఇస్రాయిల్ కృత నిశ్చయంతో వుందని, అరబ్ ఆయుధ సంపత్తిని ధ్వంసం చేయడానికి క్రొత్త సాకులు వెతుకుతున్నదని ఈ వర్గాలు తెలిపాయి.

ఇస్రాయిల్ షరతులపై కాల్పుల ఒప్పందంపై అరబ్‌లు సంతకం చేయడానికి సిద్ధపడని పక్షంలో తమ సరిహద్దు వెంటనున్న ఏ అరబ్ దేశాన్ని [illegible] ఇస్రాయిల్ పథకం వేసినట్లు గుర్తింపు పెరుగుతున్నది.

ఇస్రాయిల్‌కు అమెరికా వత్తాసు

జోర్డాన్‌పై ఇస్రాయిల్ జరిపిన దాడిని ఖండించాలని ఆఫ్రో-ఆసియా దేశాలు భద్రతా సంఘంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్న అమెరికా వైఖరి దృష్ట్యా పశ్చిమ ఆసియాలో ఇస్రాయిల్ విధానాలకు అమెరికా మద్దతును కొనసాగిస్తున్నదని స్పష్టమౌతున్నది.

ఈ పరిస్థితుల దృష్ట్యా జోర్డాన్‌తో ఒక అవగాహనకు రావడానికి సిరియా వైఖరి మారే అవకాశమున్నది. హుస్సేన్ పాలనకు సిరియా అభ్యంతరం చెబుతున్నప్పటికీ జోర్డాన్‌తో ఆచరణ యుక్తమైన ఏర్పాటుకు సిద్ధపడవచ్చునని విశ్వసనీయ వర్గాలు తెలుపుతున్నాయి.

తూర్పు యూరప్ సోషలిస్టు దేశాల ఆర్థిక మహాసభ

త్వరలో జరిపేందుకు నిర్ణయం

మాస్కో, మార్చి 25

అద్యతన భావిలో తూర్పు యూరప్ సోషలిస్టు దేశాల ఆర్థిక మహాసభను శిఖరాగ్ర స్థాయిలో జరపాలని నిన్న తూర్పు జర్మనీలోని డ్రెస్‌డెన్‌లో ముగిసిన యీ దేశాల అగ్రనాయకుల సమావేశం నిర్ణయించినట్లు అధికార ప్రకటన వెలువడింది.

సోషలిస్టు దేశాల పరస్పర ఆర్థిక సహకార సమితికి లోబడి, తమదేశాల మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించుకునే విషయమూ, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ భవిష్యత్ పురోభివృద్ధి గురించి యీ సమావేశంలో విపులమైన చర్చలు జరిగాయని యీ ప్రకటన తెలియజేసింది.

జెకోస్లోవేకియా పరిణామాలు

డ్రెస్‌డెన్, (తూర్పుజర్మనీ) మార్చి 23

జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీలో పెత్తందారీ ధోరణికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమంగురించి, జెక్ పార్టీనాయకుడు డ్యూబెక్ నేడిక్కడ తూర్పు యూరప్ దేశాల కమ్యూనిస్టునాయకుల సమావేశంలో వివరించారు.

డ్యూబెక్‌తోపాటు ఈ సమావేశంలో పాల్గొంటున్న మిగతా జెక్ నాయకుల పేర్లు ప్రకటించలేదు. అయితే జెక్ ప్రతినిధివర్గంలో ప్రధాని జోసెఫ్ లెనార్టు, డిప్యూటీ ప్రధాని ఓల్డ్రిచ్ సిర్‌నిక్ వున్నట్లు తెలుస్తున్నది.

తూర్పు జర్మనీ పార్టీ నాయకుడు వుల్‌బ్రిడ్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నెవ్‌తోపాటు ప్రధాని కొసిగిన్ కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. పోలెండ్, హంగరీ, బల్గేరియా నాయకులు కూడా సమావేశానికి హాజరవుతున్నారని రాయిటర్ తెలియజేసింది.

పోలెండ్ పార్టీ అధ్యక్షులు గోముల్కా, హంగరీ పార్టీ నాయకుడు కాదార్, బల్గేరియా డిప్యూటీ ప్రధాని షీల్‌ఓక్‌లు సమావేశం హాలు ముందుగా కారులో వెళ్తూ కనిపించారు.

ఈ సమావేశంలో పలు ఆర్థిక రాజకీయ అంశాలు చర్చకు వస్తాయని అంతకుక్రితం ఒక అధికార ప్రకటన వెలువడింది.

మాని పార్టీ ప్రథమ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబెక్ ఆ సమావేశంలో వివరిస్తారు.

స్థానిక ఎన్నికల వాయిదా

జెకోస్లోవేకియాలో సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే చర్యలకు అనుగుణంగా ప్రస్తుతం అమలులోవున్న వోటింగ్ పద్ధతి లేనందున, యీ సంవత్సరంలో మే 19న జరప నిర్ణయించిన స్థానిక ఎన్నికలను వాయిదా వేయడం భావ్యమని నేడు కేంద్ర కమ్యూనిస్టుపార్టీ పత్రిక తెలియజేసింది.

ఎన్నికల చట్టాన్ని సవరించాల్సిన అవసరం కలదనీ, ఎన్నికల తేదీని వాయిదా వేయవలసిందిగా అన్ని అభిప్రాయాలవారు వ్యక్తంచేసినట్లు కమ్యూనిస్టుపార్టీ పత్రిక రూడ్ ప్రావో ప్రకటించింది.

జెక్ ప్రెసిడియం సమావేశం

అధ్యక్షుని ఎన్నిక తేదీ నిర్ణయానికి

ప్రాగ్, మార్చి 24

జెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వాన్ని మరింత ప్రజాస్వామిక వంతం చేసేందుకువీలుగా, జెకోస్లోవేకియా అధ్యక్షుణ్ణి పార్లమెంటు పద్ధతుల ద్వారా ఎన్నుకొనేందుకు యీ వారంలోనే ఒక కార్యక్రమాన్ని అమలు జరుపుతుంది.

గత శుక్రవారం అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చిన నొవోట్నీ స్థానంలో మరొక వ్యక్తిని ఎన్నుకొనేందుకు జెక్ జాతీయ పార్లమెంటు సమావేశానికి తేదీ నిర్ణయించేందుకు మంగళవారం నాడు ప్రెసిడియం సమావేశమౌతుంది.

జెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశం గురువారం జరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని మరింత ప్రజాస్వామికవంతంచెయ్యడానికి గతమూడు నెలలుగా విపులంగా కొనసాగించిన కార్యక్ర

క్యూషు దీవిలో భూకంపం

టోక్యో, మార్చి 25

జపాన్‌కు దక్షిణంగా ఉన్న 'క్యూషు'అనే దీవిలో నేడు రెండు పెద్ద భూకంపాలు సంభవించాయి. రాత్రి విద్యుత్, నీటి సరఫరాలు ఆగిపోయాయని అక్కడి వాతావరణ పరిశోధనశాఖ వారు తెలియపరచారు.

ఒక ఇల్లు పూర్తిగా నాశనమైందని మరొకటి కొంతవరకూ దెబ్బతిందనీ అయితే ప్రాణనష్టం సంభవించినట్లు లేదనీ పోలీసు రిపోర్టులో తెలియపర్చబడింది.

ఈ భూకంపనలు భారత కాలమాన ప్రకారం శనివారం రాత్రి 9.23, 9.51 గంటలకు సంభవించాయి.

జపాన్ మాజీ మంత్రి మృతి

రోడ్డు ప్రమాదంలో

టోక్యో, మార్చి 25

జపాన్‌లో రెండవ ప్రపంచ యుద్ధానంతరం మంత్రివర్గంలో [illegible] నదాయుషి యొషుగా నేడు ఇక్కడ ఒక రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. ఆయన ఒకప్పుడు ఉత్తర చైనాలో జపాన్ సైన్యానికి కమాండరుగాకూడా ఉండేవారు. నిన్న ఆయన ఒక బస్సు క్రిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రిలో చేర్చబడ్డ అనంతరం నేడు మరణించారు.

సికింద్రాబాద్ టెలిఫోన్ ఎక్స్చేంజ్‌కు కొత్తగా 1800 లైన్లు ఇవ్వబడుతున్నాయి. వీటికి మార్చి 30న కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ గుజ్రాల్ ప్రారంభోత్సవం చేస్తారు.

వాణిజ్య సభ ఫలప్రదమయ్యే సూచన:

కార్యదర్శి ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 24

ఢిల్లీలో జరుగుతున్న ఐరాస వాణిజ్యం అభివృద్ధి ద్వితీయ మహాసభ అధ్యక్షుడు శ్రీ దినేష్‌సింగ్ ప్రధాన కార్యదర్శి రాల్ ప్రెబిష్‌లు ఎంత నిరాశ నిస్పృహచెందినా మహాసభను సఫలం చేసేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నారు.

అయితే నేటి ప్లీనంలో నౌకా విషయంలో ఇప్పటివరకూ తెగని సమస్యపై ఒక తీర్మానం చేయబడటంతో, రేపు ముగిసే ఈ మహాసభ సఫలవంతమయ్యే సూచనలు కన్పిస్తున్నాయని అభిజ్ఞవర్గాలు విశ్వసిస్తున్నాయి.

కృష్ణరాయబారం నాటక ప్రదర్శన

విజయవాడలో శ్రీ నటరాజ కళా మండలిచే

విజయవాడ, మార్చి 24

ఇక్కడ వెలిసిన హనుమత్ [illegible] గ్రంథాలయంహాలులో శ్రీనటరాజకళామండలి ఆధ్వర్యాన శ్రీ తిరుపతి వెంకట కవీశ్వరుల విరచితమైన శ్రీ కృష్ణరాయబారం నేడు ప్రదర్శింపబడింది. ఈ నాటకాన్ని ఆంధ్ర ఆర్టిస్ట్సు అసోసియేషన్ [illegible] ప్రదర్శించారు.

శ్రీకృష్ణ పాత్ర వహించిన శ్రీ పీసపాటి నరసింహమూర్తి, ధర్మరాజు పాత్ర వహించిన శ్రీ కంమహరి చిరంజీవరావు బాగా అభినయించారు.

కలకత్తాలో 4 వ అఖిల భారత పాత్రికేయుల సభ

మార్చి 29-31 మధ్య

న్యూఢిల్లీ, మార్చి 24

అఖిలభారతపాత్రికేయుల ఫెడరేషన్ 4వ మహాసభ కలకత్తాలో మార్చి 29 నుంచి 31 వరకూ జరగబోతూ వుందని ఫెడరేషన్ కార్యకర్తలు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

వేజ్‌బోర్డు నిర్ణయించిన స్కేళ్ళను పత్రికాధిపతులు పాత్రికేయులకు వెంటనే యివ్వాలనే సమస్యపై దేశవ్యాపితంగా ఏప్రిల్ 3 వ వారంలో పాత్రికేయులు నిరవధిక సమ్మె చేయాలనే ఈ సమావేశం పిలుపు ఇవ్వబోతూవుంది.

కందూభాయ్ దేశాయ్‌కి సన్మానం

ఆంధ్ర గవర్నరుగా నియమింపబడనున్న సందర్భంలో

అహమ్మదాబాదు, మార్చి 24

తనను గవర్నరుగా నియమించడం గాంధీజీ సిద్ధాంతాలు అనుసరించే కార్యకర్తను గౌరవించడమేనని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమింపబడనున్న శ్రీ కందూభాయ్ దేశాయ్ నేడు వర్ణించారు.

గాంధీజీ స్థాపించిన అహమ్మదాబాద్ జౌళి కార్మిక సంఘం ఏర్పాటు చేసిన సన్మానసభలో కందూభాయ్ దేశాయ్ సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

అంతకుముందు జౌళి కార్మిక సంఘానికి దేశాయ్ చేసిన సేవలను శ్రీయుతులు వాసవదా, శంకర్‌లాల్ బాంకర్ అభినందించారు.

గుజరాత్‌లో సహకార నూలుమిల్లు

అహమ్మదాబాదు, మార్చి 24

గుజరాత్‌లో సబర్‌కాంతా జిల్లాలో నెలకొల్పబడుతున్న సహకార నూలుమిల్లు ఈ సంవత్సరాంతానికి పూర్తవుతుంది.

పై మిల్లుకు కావలసిన పెట్టుబడిధనం రు. 23 లక్షలలో సుమారు రు. 12.25 లక్షలు యింతవరకు వసూలయినట్లు నూలుమిల్ ఛైర్మన్ శ్రీ అమూభాయ్ పటేల్ హిమత్‌నగర్‌లో ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు. సుమారు 400 సహకార సంస్థలు, 500 మంది పత్తి ఉత్పత్తిదారులు వాటాలు పెట్టుబడి పెట్టినట్లు ఆయన చెప్పారు

ఇంఫాల్‌కు భారత్ అధికార్ల జట్టు పయనం

షిల్లాంగ్, మార్చి 24

భారత ప్రభుత్వ అధికారులు ముగ్గురున్న ఒక జట్టు నేటి మధ్యాహ్నం షిల్లాంగ్ చేరింది. ఈ జట్టులో హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కౌల్, విదేశాంగ శాఖలో నాగాలాండ్ విభాగంకు చెందిన ఉప కార్యదర్శి కాంసనీ ఉన్నారు.

వారు కొద్దిసేపు ఇక్కడ ఉన్న అనంతరం కోహిమా వెళ్ళారు. అక్కడ సాయంత్రం కొందరు పుర ప్రముఖులతో సంభాషణలు జరిపిన అనంతరం వారు రేపు ఇంఫాల్ వెళ్ళి అక్కడి తాజా పరిస్థితిని గూర్చి అధ్యయనం చేస్తారు.

కిన్యాలోని భారతీయులు

లోక్‌సభలో కేంద్రమంత్రి శ్రీ భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25

కిన్యాలోని ఆసియనేతరులు అవసరంగా ఒకటి, రెండేళ్ళపాటు కిన్యాలో తమ తమ వృత్తులు చేసుకునేందుకు కిన్యా ప్రభుత్వం అవకాశం కల్పించవచ్చునని ఆ దేశంవెళ్ళి తిరిగివచ్చిన కేంద్ర మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. ఈ సౌకర్యం వలన, భారతీయులకు కూడా కొంత వెసులుబాటు కలగవచ్చునని ఆయన అన్నారు.

దక్షిణ చైనాపై అమెరికా విమానం కూల్చివేత

టోక్యో, మార్చి 24

చోదకుడులేని అమెరికా విమాన మొకదానిని గత శుక్రవారంనాడు దక్షిణ చైనాలో కూల్చి వేసినట్లు చైనా వార్తా పత్రిక నేడు తెలిపింది.

2౹ లక్షల 50 వేల [illegible] అధికార పత్రిక ఇలా రాసింది.

అమెరికా తరుచుగా చైనా గగనతలాన్ని అతిక్రమించడంద్వారా తమ దురాక్రమణ స్వభావాన్ని, గూఢచారి చర్యలను ముందుకు తీసుక వెళ్ళుతున్నారు

భువనగిరి తాలూకా కమ్యూనిస్టు పార్టీకి విరాళాలు

వివాహాల సందర్భంగా

విజయవాడ, మార్చి 25

హాజీపురం గ్రామం శ్రీ రామిడి చిన ఆదిరెడ్డి కుమారుని వివాహ సందర్భంగా భువనగిరి తాలూకా కమ్యూనిస్టుపార్టీకి 15 రూపాయలు కానుకగా యిచ్చారు.

* * *

కాచారం గ్రామానికి చెందిన శ్రీ దుంపల రాజిరెడ్డి ద్వితీయ కుమారుడు శ్రీ రాయిరెడ్డి వల్లూరు గ్రామస్థులు శ్రీ వెల్లెపోట యాదవరెడ్డి పుత్రిక చి॥ కమలాబాయిలకు వల్లూరు గ్రామంలో జరిగిన వివాహ సందర్భంగా వధూవరులు తాలూకా కమ్యూనిస్టుపార్టీకి 10 రూపాయలు కానుకగా యిచ్చారు.

నేపాల్‌లో పంచాయితీ ఎన్నికలు

జిల్లాజడ్జీలు హాజరుకానందున జరగని స్థితి

ఖాట్మండు, మార్చి 25

ఎన్నికలు నిర్వహించ వలసిన జిల్లాజడ్జిల గైరుహాజరు కారణంగా నేడు నేపాల్‌లోని 14 జిల్లాల్లో పంచాయితీలకు జరగవలసిన ఎన్నికలు జరగలేదు.

మరో నాలుగు జిల్లాలో పంచాయితీలఖాళీ లకుసంబంధించిన నోటీసులు ఎన్నికలకమిషనరునుండి సకాలంలోఅందనందున అక్కడ కూడా నేడు ఎన్నిక జరగలేదు.

అయినప్పటికీ 23 జిల్లాల్లో నిర్ణయించిన ప్రకారం ఎన్నికలు జరుగుతున్నవి.

విశాఖపట్నంలో తుపాకి కాల్పుకు పోర్టరు మృతి

విశాఖపట్నం, మార్చి 24

ఇక్కడ ఆగ్నేయ రైల్వే యార్డులో ఒక పోర్టరు నేటి తెల్లవారుఝామున ఒక రైల్వే పోలీసు సైనికుని తుపాకి కాల్పులకుగురై మరణించినట్లు తెలుస్తోంది.

ఆ రైల్వే సైనికుడి వద్దనుండి పోలీసులు తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు సాగుతోంది.

అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రణాళిక

ఐ.రా.స. వాణిజ్య సభ రూపొందిస్తుందని కేంద్ర మంత్రి ప్రకటన

బెంగుళూరు, మార్చి 25

భారతదేశ సూచన మేరకు అభివృద్ధి కార్యక్రమం, దాని అమలుకు ఒక ప్రణాళిక ఐరాస వాణిజ్య మహాసభలో రూపొందుతుందని కేంద్ర రవాణా నౌకామంత్రి డాక్టర్ వి.కె. ఆర్. వి. రావు తెలియజేశారు. భారత సూచనను మహాసభఏకగ్రీవంగా ఆమోదించినందుకు ఆయన స్వాగతం పలికారు. దీని ఫలితంగా ఋణం యివ్వవలసిందిగా బ్రిటన్ వంటి దేశాలను అడగడానికి అవకాశాలు ఏర్పడతాయనీ పై సూచన ఫలితంగా ఋణ సౌకర్యాలు ఉదారంగా వుంటాయనీ ఆయన అన్నారు. ఆయన నేటి వుదయం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ పై విధంగా తెలియజేశారు.

లంకాస్టరు (ఇంగ్లాండు), మార్చి 24

గత శనివారం ఇంగ్లాండులోని వేక్ జిల్లాలో వరదలు వచ్చినందువల్ల ఒక నగరం యితర ప్రాంతాలనుండి పూర్తిగా వేరుపడి పోయింది. నలుగురు యువకులు ఏమైనదీ తెలియడంలేదు.

వైద్య కళాశాలల సీట్లు

(1వ పేజీ తరువాయి)

వారికి దీనివల్ల అన్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే వెనుకబడిన జిల్లాలకు నష్టం కల్గవచ్చునని అన్నారు.

సభ్యుల అభిప్రాయం సరియైనది కాదని ఆర్థికంగాను, విద్యారంగంలోనూ అభివృద్ధి చెందిన గుంటూరుజిల్లాకు చెందిన విద్యార్థికి, రాయలసీమ విద్యార్థికంటె తక్కువ మార్కులు వచ్చినా, ప్రాంతీయ ప్రాతిపదిక, జనాభాదృష్ట్యా సీటు లభించిన సంఘటనలున్నాయని మంత్రి అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలకు యీ సీట్ల విషయంలో ఏదోరకంగా ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య కోరారు.

సుప్రీంకోర్టు తీర్పును ఖచ్చితంగాపూర్తిగా గౌరవించాలని శ్రీ వై వెంకటరెడ్డి (డి.యఫ్.) అన్నారు.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో అమలు జరుగుతున్నసీట్ల రిజర్వేషన్‌కు, సుప్రీంకోర్టు తీర్పువల్ల ఏమేరకు విఘాతం కల్గుతుందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. శివయ్య ప్రశ్నించారు.

ఈ విషయంలో యథాతథ పరిస్థితి కొనసాగుతుందని మంత్రి అనగా, ఈ పద్ధతిని మార్చాలని కొందరు సభ్యులు కోరారు. తెలంగాణా ప్రాంతీయ కమిటీ సిఫారసులకు విరుద్ధంగా తానేమీ చేయలేనని మంత్రి అన్నారు.

వైద్య కళాశాలల సీట విషయంలో ప్రవేశ పరీక్షలువంటివాటిని జరపాలని, ఆ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు యివ్వాలని కొందరు వైద్యులయిన సభ్యులు సూచింగా

ఈ [illegible] పద్ధతిని కొంతకాలం ప్రభుత్వం పరిశీలించిందని, విశ్వవిద్యాలయాధికారులు తీవ్ర అసమ్మతి తెలిపిన ఫలితంగా దానిని వదులుకున్నామని అన్నారు.

ఇంజనీరింగ్ సీట్ల విషయంలో మాదిరిగా వైద్య కళాశాలల సీట్లను కూడా తగ్గించే యోచన వుందా? అని శ్రీ కొడుగంటి గోవిందరావు అడిగిన ప్రశ్నకు 'లేదని' మంత్రి జవాబు చెప్పారు.

పుదుచ్చేరి శాసన సభ స్పీకర్ ఎన్నిక

పుదుచ్చేరి, మార్చి 25

పుదుచ్చేరి శాసనసభస్పీకర్‌గా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మణిక్యా సాగరెడ్డియ్యార్ నేడు ఎన్నికయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంకట సుబ్బయ్య రెడ్డియ్యార్ ఆయన పేరును ప్రతిపాదించారు.

కాంగ్రెస్ అభ్యర్థిపై శ్రీ తిలక్ కనకరాజు పోటీచేశారు.

శ్రీ మణిక్యాసాగరెడ్డియ్యార్‌కు 16 ఓట్లు కనకరాజుకు 14 ఓట్లు పోలయ్యాయి.

శాసనసభలోని మొత్తం స్థానాలు 30

చిట్‌ఫండ్ పేరుతో మోసం

బందరు, మార్చి 24

బందరు వాస్తవ్యుడు జల్లి లోకనాథ సుబ్రహ్మణ్యం (బియ్యం వ్యాపారస్థుడు) చిట్‌ఫండ్ పద్ధతిపై (నెలసరివాయిదాలు) చీట్లు వేసి మెంబర్లకు సొమ్ము చెల్లించక 5 వేల రూపాయల వరకు అపహరించినందువలని బందరు పోలీసు సబ్‌యిన్‌స్పెక్టర్ అతనిని అరెస్టుచేసి బందరు అడిషనల్ మునసబ్ డిస్ట్రిక్టు కోర్టులో కేసు [illegible] చేసి, ముద్దాయిని జామీన్‌పై విడుదల చేశారు. సబ్‌యిన్‌స్పెక్టర్ జి. వెంకటప్పయ్య కేసును దర్యాప్తు చేస్తున్నారు. (ఏవి)

అమెరికాలో 9 నెలల కాలం కొనసాగిన సమ్మె

వాషింగ్టన్, మార్చి 2

9 వ మాసంలో ప్రవేశించిన వివాదాన్ని పరిష్కరించేందుకుఅమెరికాలోగల కంపెనీలలో ప్రధానమైన అమెరికన్ స్మెల్టింగ్ అండ్ రిఫైనింగ్ కంపెనీ నేడు కార్మిక యూనియన్‌తో పూర్తి ఒప్పందం కుదుర్చుకున్నది.

ఈ ఒప్పందం అమెరికన్ స్మెల్టింగ్ కంపెనీల కార్యకలాపాలన్నింటికీ వర్తిస్తుందని, ఈ కంపెనీకి చెందిన ప్రతినిధి ఒకరు చెప్పారు. ఒప్పందం వివరాలను [illegible] లేదు.

ఫెల్ప్స్ డాడ్ కార్పొరేషన్‌లో ఇంతకు 8 రోజుల క్రితమే సమ్మె విరమింపబడింది.

ఇరుమారు సింహళ పౌరుల నిర్బంధం

దొంగరవాణా అనుమానంపై

మదురై, మార్చి 25

భారత్ నుండి సింహళానికి వస్తువులను దొంగరవాణా చేస్తున్నారని అనుమానంపై నిన్న రామేశ్వరం పోలీసులు నెల్సన్, గుణరత్న అనే ఇరువురు సింహళ పౌరులను అరెస్టు చేశారు.

వారివద్ద సింహళ భారత దేశాలకు చెందిన 8 వేల రూపాయల ధనం పట్టుబడింది.

తిరువనంతపురం, మార్చి 25

కేరళ రాష్ట్రంలో రేషన్ కార్డు హోల్డర్లకు కేంద్రం కేటాయించిన బియ్యాన్ని ప్రభుత్వం సమానంగా పంచిపెట్టాలని కోరుతూ ప్రభుత్వ సెక్రటరియట్ వద్ద పికెటింగ్ జరుపుతున్న 85 మంది యువజన కాంగ్రెస్ వాలంటీర్లను పోలీసులు నేడు ఉదయం అక్కడి నుండి తీసుకుపోయారు.

విశాలాంధ్ర

1968, మార్చి 26 మంగళవారం

జాతీయ విద్రోహి పాటిల్

భారతదేశం నేడు ఆహార రంగంలో స్వయం పోషకత్వం సాధించలేకపోయిందీ అంటే ఆ "ఘనత"లో ముప్పాతిక మువ్వీసం ఎస్. కె. పాటిల్ మహాశయునికి చెందుతుందని చెప్పవచ్చు

ఆహార మంత్రిగా ఎస్.కె. పాటిల్ అమెరికా పి ఎల్. 480 ఆహారధాన్యాల ఉచ్చులో భారతదేశాన్ని ఇరికించాడు దేశం ఆహార స్వయం పోషకత్వం సాధించకుండా అనునిత్యం అమెరికా వైపు అర్రులు సాచుతూ తిండిగింజల కోసం చిటచివరకు భారత ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పణంగా పెట్టుకోవలసిన దుస్థితి తెచ్చిపెట్టాడు. అమెరికా పనుపున రూపాయి విలువను తగ్గించుకొన్న ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోయిన సంగతి అందరికీ తెలిసిందే।

శ్రీ పాటిల్ చేసిన ఘనకార్యం మరొకటికూడా ఉంది ఆహార ధాన్యాల దిగుమతి మింజువలె ఆ బాకీ కొంతైనా తీరిపోతుందనే సాకుతో భారతదేశం నుండి అమెరికాకు పంచదార ఎగుమతి పథకాన్నొకదానిని తయారుచేశాడు ఈ పథకం ప్రకారం భారత ప్రభుత్వ సబ్సిడీక్రింద భారతదేశ మార్కెట్లో, అంతర్జాతీయ మార్కెట్లోఎవరూ ఇవ్వనంత కారుచౌకగా అమెరికాకు పంచదార అమ్మాలి. ఈవిధంగా అనేకకోట్ల రూపాయల ధనాన్నిభారతప్రజల నెత్తిమీద రుద్దిన మహానుభావుడు శ్రీ పాటిల్.

గత ఎన్నికలలో భారత గుత్తపెట్టుబడిదారుల నుండి లక్షలకు లక్షలు విరాళాల పేరిట ముడుపులు స్వీకరించడంలోనే కాక అమెరికా సి ఐ. ఎ. వెదజల్లిన డబ్బును వివిధ రాష్ట్రాలకు పంచడంలో పాటిల్‌కు ప్రధాన పాత్ర ఉందని అనేక పత్రికలు బైటపెట్టాయి.

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు యివ్వకుండా నిషేధించాలనే సూత్రాన్ని వ్యతిరేకించుతూ "రుచిమరిగిన పులి" లా కంపెనీల నుండి విరాళాలు వసూలు చేసుకొనడం తమ జన్మహక్కు అన్నట్లుగా శ్రీ పాటిల్ నేడు వాదించుతున్నాడంటే ఆయన ఎవరి మద్దతుతో, ఎవరి ప్రయోజనాల రక్షణకు రాజకీయ రంగలో నిలబడి ఉన్నాడో వేరే చెప్పనక్కరలేదు.

అమెరికా సామ్రాజ్యవాదులకు అత్యంత విశ్వాసపాత్రుడైన భృత్యుడుగా, భారత దేశంలోని గుత్త పెట్టుబడిదారులకు నమ్మిన బంటుగా దేశరాజకీయ జీవితాన్ని తన కుట్రలతో, కుహకాలతో ఈవిధంగా కలుషితం చేస్తున్నందుకు రాజకీయ శిక్షగానే గత జనరల్ ఎన్నికలలో బొంబాయి నగర ప్రజలు పాటిల్‌ను పిటీమన్ను చేశారు

ఇటువంటి భారత బడా పెట్టుబడిదారుల, అమెరికా సామ్రాజ్యవాదుల బంట్లు అధిపత్యంలో ఉంటూ వచ్చిన ఫలితంగానే భారతదేశ ఆర్థికవ్యవస్థ దివాళాతీసే స్థితికి వచ్చింది. తీవ్రమైన పారిశ్రామిక సంక్షోభంలో తగుల్కొంది భారత పంచవర్ష ప్రణాళికలు స్తంభించిపోయాయి దేశ ఆర్థిక పురోభివృద్ధి అంధకార బంధురంగా ఉంది

ఇట్టి క్లిష్టపరిస్థితిలో సోషలిస్టు దేశాలు ముఖ్యంగా సోవియట్ భారత పారిశ్రామిక రంగంలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించుకోడానికి తమ చేతనైన సహాయం చేస్తామని ముందుకు వచ్చాయి

వందల కోట్ల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలో నిర్మించిన ఉక్కు ఫ్యాక్టరీలు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలు చేసే ఉత్పత్తులు విడుదలకాక, అవి మూలపడే పరిస్థితినుండి తప్పించడానికి సోవియట్ రష్యా ఆ ఉత్పత్తులన్నింటినీ తాము ఖరీదుచేయడానికి, ఆ పరిశ్రమలు నిరర్థకంగా పడిఉండకుండా పని చెప్పడానికి భారత ప్రభుత్వంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొంది. ఇందులో ప్రధానమైనది 60 లక్షల టన్నుల రైల్వే పట్టాలు, 10 వేల రైల్వే కోచీలను కొనడానికి చేసుకున్న ఒడంబడిక.

ఈ ఒప్పందాన్ని భారత జాతీయ ప్రయోజనాలను కాంక్షించే ప్రతివారు ఇదకు గుత్తపెట్టుబడిదారులలోని కొన్ని వర్గాలు, వారి పత్రికలు సైతం హర్షించాయి భారతదేశం ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుండి బైటపడటానికి ఇది ఎంతగానో తోడ్పడగలదని ఆశాభావాన్ని వ్యక్తంచేశాయి.

కాని శ్రీమాన్ ఎస్. కె. పాటిల్‌కు ఈ ఒప్పందం అనుమానాస్పదంగా ఉందట సోవియట్ రైల్వేగేజీలకు, భారత రైల్వే గేజీలకు భేదా ఉందట, అందుచే సోవియట్ ఈ సామాగ్రిని ఏమి చేస్తుందోనని చింతగా ఉందట।

అమ్మపెట్టనూ పెట్టదు. అడుగుకోని తినానివ్వదు అన్నట్లు భారతదేశ ఇంజనీరింగ్, పారిశ్రామిక సరకులను పశ్చిమదేశాలు కొనవూకొనవు. లేదా అందుకు మార్కెట్ చూపనూచూపవు

భారతదేశం ప్రపంచ మార్కెట్లోకి తన ఇంజనీరింగ్ సామాగ్రిని విడుదలచేసుకొనలేక, నెలకొల్పిన భారీపరిశ్రమలకు పని కల్పించలేక సతమతమవుతూంటే ఈదేశాలకు ఏమీపట్టనూలేదు కాని సోవియట్ తదితర సోషలిస్టు దేశాలు భారతదేశానికి అండగా నిలబడటం మాత్రం ఈ దేశాలకు పనికిరాదు అది సహజంకాగా, ఎస్. కె. పాటిల్‌కు ఎందుకీ కడుపుమంట? ఎందుకీ కుళ్ళంక?

భారత జాతీయ ప్రయోజనాలను కోరే ఎవరూ ఈవిధంగా శోధించరు కుళ్ళంకాలు లేవదీయరు జాతీయ ప్రయోజనాలకు ద్రోహాలు మాత్రమే ఇటువంటి దుష్టతలంపులు కల్గిఉంటారు ఎస్. పాటిల్ అట్టి ఆ జాబితాలోని చేరదగిన మొట్టమొదటి వ్యక్తి

గుడిని మింగేవారికి గుడిలోని లింగమొకలెక్కా!

మంత్రి శ్రీ రామలింగరాజు కుటుంబం ఆక్రమించుకున్న దేవునిఆస్తి పూర్వాపరాలు

మంత్రి శ్రీ రామలింగరాజు - కుటుంబం గుడిమూలం రామలింగేశ్వరస్వామి ఆస్తి అయిన దాదాపు వేయి ఎకరాల భూమి ఏ విధంగా స్వాహా చేసుకున్నది. ఇందుకు ఆయన కుటుంబం వేసిన యెత్తులు యీ వ్యాసం వివరిస్తుంది.

గుడిమూల రామేశ్వరం గ్రామంలో యున్న శ్రీ రామలింగేశ్వరస్వామి ధర్మకర్త నుండి ప్రస్తుతం దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు తాతగారు శ్రీ పద్మనాభరాజు ఎకరానికి 1 రూపాయి కౌలు చొప్పున 99 సంవత్సరాలకు 1930 సంవత్సరమునకు పూర్వం కౌలుకు తీసుకొనుట జరిగింది. దేవుని భూమి 1000 యకరాలు ఈ కుటుంబం భుక్తం చేసుకొనుటకు అంకురార్పణ ఈ విధంగా జరిగింది

ఈభూమిని సాగుకొనికి తెచ్చుటకుగాను అప్పటి యున్న పేదలైన 4 హరిజన కుటుంబాలకు, 4 తెలగా కుటుంబాలకు ఈ భూమిని కొంత సబ్‌లీజుకు యిచ్చారు. సబ్ లీజు తీసుకొన్న కుటుంబాలు 10 సంవత్సరముల వరకు ఏ విధమైన శిస్తు చెల్లించనవసరం లేదని ఉచితంగా పండించుకోవచ్చు నన్నారు. ఈవిధమైన కృషిఫలితంగా 1937 నాటికి 270 యకరాలు సాగులోకి తేబడింది కాని పది సంవత్సరాలు ఉచితంగా పండించుకోవచ్చునని ప్రవేశపెట్టబడ్డ కౌలుదార్లు కష్టించి భూమిని సాగుకొనికి తెచ్చి ఫలితం అనుభవించే స్థితికి వచ్చేసరికి 10 ఏండ్లు గడువు పిండకముందే 5 ఏండ్లకే భూములు నుండి వెళ్ళగొట్టబడ్డారు.

అంతేకాదు. దేవుని సొంతి ఈనాం భూములు 200 ఎకరాలు అనుభవించుచున్న భజంత్రీలు, జంగాలు, దేవదాసీలు, అర్చకులు వగైరాలను గ్రామం నుండి దౌర్జన్యంగా వెళ్లగొట్టి 200 యకరముల భూమిని స్వాధీనం చేసుకున్న సంగతి యిప్పటి అందరకు తెలిసిందే.

ఇంతకూ జిల్లా కలెక్టరు వారిచే గుడిమూల దేవుని ట్రస్టీని ఏర్పాటుచేసి భూమిని ట్రస్టీ ఆజమాయిషీ క్రిందకు అప్పచెప్పాలని చెప్పబడింది. కాని శ్రీ రామలింగరాజు కుటుంబం భూమిని ట్రస్టీకి స్వాధీనం చేయలేదు.

1939 న దేవదాయ ధర్మాదాయశాఖ ఏర్పాటు చేయబడింది. ఈ శాఖ ట్రస్టీని ధృవపర్చి భూమిని ట్రస్టీకి స్వాధీనం చేయమన్నా. కూడా శ్రీ రామలింగరాజు కుటుంబం తిరస్కరించింది. ఈ నాటి నుండికూడా భూమిని శాశ్వతం చేసుకొనుటకు వీరు అనేక పన్నుగడలు జరిపారు. ఆ పద్ధతిలో భాగంగానే జమీందారీ విధానం రద్దుచేయాలని మద్రాసు శాసనసభకు రైతులు నడిపిన సుప్రసిద్ధమైన ప్రదర్శనలో శ్రీ రామలింగరాజు పాల్గొన్నారు. జమీందారీ విధానం రద్దు బిల్లు పాసై చట్టం అయిన పిమ్మట ఈనాం ఎస్టేటులకూ ఈ చట్టం వర్తించవన్నపుడు ఈనాం ఎస్టేట్లకు కూడా ఈ చట్టం వర్తించాలని రైతులు సాగించిన ఆందోళనలో నాయకులలోనూ శ్రీ రామలింగరాజు కృషి కల్పారు.

1947లో ఈనాం ఎస్టేట్ల రద్దుబిల్లు పాసైనది. రామేశ్వరం శివారు గుడిమూలంగ్రామం ఈనాం క్రిందకు వస్తుందని శ్రీ రామలింగరాజు కుటుంబం, ఇది ఈనాంఎస్టేటు క్రిందకురాదని దేవాదాయ ధర్మాదాయశాఖ వాదించింది ఈ తగాదాను విచారించడానికి ముగ్గురుతో కూడిన ట్రిబ్యునల్‌ను ప్రభుత్వం నియమించగా ఈ బిల్లుదేనికి వర్తించదని చెప్పి శ్రీ రామలింగరాజు కుటుంబం వాదనను తిరస్కరించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖవారి వాదం ట్రిబ్యునల్ ఆమోదించింది.

కే. శ్రీ. కళా వెంకట్రావు మద్రాసులో మంత్రిగా యుండగా ట్రిబ్యునల్ తీర్పును పునరాలోచనకు పిటీషన్ పెట్టగా పునరాలోచనకు ప్రభుత్వం అర్జిదారులే హ్యా పాత ట్రిబ్యునల్‌కే బాధ్యత అప్పచెప్పక ఈ ట్రిబ్యునల్‌లో పాతవారితోబాటు కొందరు క్రొత్తవారిని నియమించారు. ఈ క్రొత్త ట్రిబ్యునల్ ఈనాం దారీ బిల్లు దీనికి వర్తించును తీర్పు యిచ్చింది. ఈ విధంగా రెండు ట్రిబ్యునల్సు ఒకదానికొకటి పరస్పర విరుద్ధంగా తీర్పులు యివ్వటంతో గతిలేక దేవాదాయ ధర్మాదాయ శాఖ కోర్టుకు వెళ్ళింది

1955 లో ఆంధ్రలో జరిగిన మధ్య ఎన్నికల తరువాత శ్రీ కళా వెంకట్రావు తిరిగి మంత్రి అయిన నిడ ఈనాం ఆంధ్రిక సవరణ చట్టం తెచ్చారు.

శ్రీ కళా వెంకట్రావు చేతి చలువ మూలకంగా పొందిన ఈ సవరణ చట్టం పుణ్యమా అంటూ శ్రీ రామలింగరాజు కుటుంబానికి ఈ భూములు శాశ్వతంగానిలిచిపోయే హక్కు ఏర్పడింది. దేవాదాయశాఖవారు ఇక విధిలేక కోర్టుకొయిన్న కేసును ఉపసంహరించుకున్నారు. ఈ విధంగా రామేశ్వరం శివారు గుడిమూల శ్రీ రామలింగేశ్వరస్వామి నైవేద్య దీపాలకు తోపిపెట్టిన దేవుడే నిర్భాగ్యుడుగా మార్చివేయబడి. నేడు దీపం పెట్టె దిక్కులేక దరిద్రుడై దీనావస్థ అనుభవిస్తున్నాడు.

శ్రీ భూపతి వెంకటనరసయ్య

యావత్తు గాథను ఒక్కముక్కలో చెప్పాలంటే శ్రీ కే. కళా వెంకట్రావు చేతి చలువ, శీఘ్ర లిటిగేషన్ల పాపం "దేవుడు" సర్వం కోల్పోయి దరిద్రుడుగా మారిపోవటం, శ్రీరామలింగరాజు కుటుంబం దేవుని ఆస్తినంతా ఆక్రమం చేసుకొని సర్వసౌఖ్యాలను అనుభవించుచూ యుండటం యావన్మంది సర్వవిదితం.

ఇప్పటికే మరో సంగతి వ్రాస్తే నరిపోతుంది జాతీయోద్యమంలో శ్రీరామలింగరాజు కుటుంబం ఏవిధమైన త్యాగాలు చేయకపోగా. 1942 క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా ఆరెస్టయిన వారికి శిక్షలు పడుటకు వీరుగా తమ అనుచరులచే కోర్టులలో అనేక సాక్ష్యాలు యిప్పించారు. వీరి కాంగ్రెసు చరిత్ర అంతా స్వార్థపూరితమైనదేని భూములుకాజేయుటకు కాంగ్రెసుముసుగులో [illegible] రహస్యమేమీ కాదు.

అయితే నేం దేవునిభూమి 1000 యకరాలు కాజేసిన దానికి ఫలితంగా "దేవుని దయ"వల్ల నేడు శ్రీ రామలింగరాజు నాల్గోతు దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రులై. యావదాంధ్ర దేశంలోని దేవుళ్ళు సేవచేయు మహాభాగ్యానికి నోచుకొన్నారు. గుడిమూల దేవుని "అనుభవం" ఆయనేనట సదా తోడుగా నిలుస్తూ యుండవచ్చు. ఆయన నోచినదు ఒకడు అంతర్వేది దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా యుండే అర్హత కల్పించబడింది. ఎంతటి సదన కాలం!

గుడిమూల దేవునిభూములపై శాసనసభలో కొందరు సభ్యులు వేసిన ప్రశ్నలకు మంత్రి పుంగవులు విరుద్ధాంధ్ర గ్రాంధిక భాషలో గాంభీర్యంగా ఏమైనా చెప్పి బూకరించవచ్చుగాక! సరైన నీడకూడాలేక శిథిలావస్థలోనోయున్న గుడిలో నిత్య దారిద్ర్యం అనుభవించుచున్న శ్రీ రామలింగేశ్వరస్వామి దుస్థితికి మంత్రివర్యుల కుటుంబమే కారణమనే విషయం పైన పేర్కొన్న గాథ కాదనలేని నగ్నసత్యంగా నిరూపిస్తుంది.

దీనికి సంబంధించిన మరొక ఆసక్తిదాయకమైన సంగతి.

ఈ దేవస్థానం యొక్క ఆదాయం దాదాపు లక్షరూపాయలు యుంటుందని. దేవస్థాన శాఖవారు 1948 లో అంచనా కట్టారు. ఈ శాఖ నిర్వహణనిమిత్తం ఆదాయంలో 7 శాతం దేవస్థానం శాఖకు చెల్లించాలి. ఈ ప్రకారం సుమారు 25 సంవత్సరాలకు ఇంచుమించుగా 2 లక్షల రూపాయలు, వడ్డీ మరో 40 వేలు వెరసి 2 లక్షల 40 వేల రూపాయలు శ్రీ రామలింగరాజు కుటుంబం చెల్లించాలని. దీనినివసూలుచేయుటకు దేవాదాయశాఖచే 1960 నుండి దఫదఫాలుగా శ్రీ రామలింగరాజు కుటుంబం పంటపొలాలను జప్తుచేయుటకు [illegible] వసూలు కాకుండా జప్తుమాఫీ చేయుటకుట జరుగుతూవచ్చింది.

అప్పులున్న భూమికి మీరాశీహక్కు పొందినాయనుకతికిస్తుకోవాల్సిందిగా దేవదాయశాఖ శ్రీ రామలింగరాజుపై వత్తిడి తెస్తుండగా, దరుదుతెమిగిలియున్న దేవునికి ఎవరైన దయసంచి కానుకలు ఇచ్చే దాని నుండి వసూలు చేసుకోవాలి లేదా చేతనైతే దరిద్రునిగా మార్చివేయబడ్డ గుడి మూల దేవునినుండే రాబట్టుకోవాలి దేవదాయ మంత్రి శ్రీ రామలింగరాజు సెలవిస్తూ యున్నారు.

ఈ బాకీని రామలింగరాజు గారి నుండి వసూలుచేయుటానికి [illegible] ప్రయత్నం చేస్తూ యుండటం, అవసరమైతేశ్రీరామలింగరాజు కాంగ్రెసులో ముఠాలు మార్చి [illegible] పెట్టటం పరిపాటిగా తయారయింది. అయితే శ్రీ రాజు మంత్రి అయిన పిదప అంతుకోసం దేవదాయ మంత్రిగా యుండగా ఈ బాకీ మాఫీ చేయబడిందేమో మరి మనకు తెలియనివిషయం.

నేడు రెండు పంటలు పండుచూ మడేశ్రం లాంటి 1000 యకరాల మాగాణీభూమిని శిక్తం చేసుకొనగా లేంది, బోడిసంబల 40 వేల రూపాయలు ఒక లెక్కా! అనా!

ఆహార ధాన్యాలకు కనీస ధర

ఉత్పత్తి పెరగ గలదని శ్రీ తిమ్మారెడ్డి ఆశాభావం

హైదరాబాదు, మార్చి 24

రైతులకు,వారుపండించిన పంటకుకనీస ధర నిర్ణయించడంవల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగ గలదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ అన్నారు.

నేని సాయంత్రం సాంద్ర వ్యవసాయ అభివృద్ధి పథకం గోష్టిని ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

1960లో పశ్చిమగోదావరిజిల్లాలో ప్రవేశ పెట్టబడిన సాంద్ర వ్యవసాయ పథకం దృష్ట్యా సాంద్రవ్యవసాయ సాధకబాధకాలను గురించి ఈ గోష్టి చర్చిస్తుంది.

ఈ గోష్టికి హాజరవుతున్నవారిలో భారత ప్రభుత్వ కార్యదర్శి శ్రీ బి.శివరామన్, భారతదేశంలోగల ఫోర్డు ఫౌండేషన్ ప్రతినిధి తదితరులు వున్నారు.

50 ఫ్రెంచి మిరేజి విమానాల కొనుగోలు పాకిస్తాన్ చే

రావల్‌పిండి, మార్చి 23

ఫ్రాన్సు నుండి పాకిస్తాన్ సుమారు 50 సూపర్ సానిక్ మిరేజ్ 3 రకం విమానాలను కొంటున్నట్లు నేడిక్కడ జరిగిన విమాన ప్రదర్శనలో పాకిస్తాన్ బయటపెట్టింది.

పాక్ దినోత్సవ సందర్భంగా జరిగిన విమాన ప్రదర్శనలో పాకిస్తాన్ విమాన దళాధిపతి మార్షల్ నూర్‌ఖాన్ పై విషయం తెలియజేశారు. ఈ ప్రదర్శనలో అమెరికా, చైనా, బ్రిటిష్ తయారు మిరేజ్ విమానాలు పాల్గొన్నాయి.

బ్యాంకుఉద్యోగుల నిరసన దినం

అమలాపురంలో

అమలాపురం, మార్చి 22

తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో బ్యాంకు ఉద్యోగులు, బాకీలపై సామాజిక ఆజమాయిషీ బిల్లుకు వ్యతిరేకంగా ఈ రోజున నిరసన దినం పాటించారు.

ఆంధ్రా బ్యాంకి, జీవిత బీమా సంస్థ సహకార బ్యాంకు, తంతి, తపాలాశాఖ ఉద్యోగులు పెద్ద ఎత్తున సామాజిక ఆజమాయిషీ బిల్లులోని 36 ఎ.డి.ని రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ప్రదర్శనం జరిపారు.

స్టేటుబ్యాంకువద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు ప్రధాన వీధులన్నీ చుట్టుముట్టి ఆంధ్ర బ్యాంకువద్ద అంతమైంది. వీరికి అమలాపురం [illegible] తమ సౌభ్రాతృత్వాన్ని వ్యక్తం చేశారు.

కనీస వేతనాలకై ప్రత్యక్ష కార్యాచరణ

నెల్లూరులో జరుగనున్న ప్రదేశ్ మోటార్ ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ మహాసభచర్చించనున్న ప్రధానాంశం

(విశాలాంధ్ర విలేఖరి)

నెల్లూరు, మార్చి 22

కనీస వేతనాల కమిటీ మోటారు కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించి, అడ్వయిజరీబోర్డుకు పంపింది. వారు కూడా ఆ నివేదికను పరిశీలించి, ఆమోదానికి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు ఆ నివేదికను ప్రచురించి అధికారముద్ర వేయలేదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి. నిరసనగా ఆంధ్రప్రదేశ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఫెడరేషన్ ప్రత్యక్ష కార్యాచరణకు తలపడుతూవుంది. ఏప్రిల్ 6, 7 తారీఖుల్లో నెల్లూరులో జరుగనున్న మోటారుట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఫెడరేషన్ మహాసభ యీ అంశాన్ని తీక్షణంగా చర్చించి కార్యక్రమాన్ని రూపొందిస్తుంది

మోటారు కార్మికులకు ఇప్పుడు అమలులో వున్న కనీసవేతనాలు ఆ రాష్ట్ర ప్రభుత్వం 1961లో నిర్ణయించినవి. 1960 సంవత్సరములో వున్న ధరలననుసరించి అవన్నీ నిర్ణయించారు. [illegible] కొన్ని కొన్ని ప్రాంతాలలో [illegible] ఆ కనీస వేతనాలు సయితం అమలు జరగటంలేదు. కనీసవేతనాలు ప్రతి ఐదేండ్లకొకసారి పునర్నిర్ణయించుచుండాలని చట్టం పేర్కొంటుంది.

ఆ ప్రకారం అమలుపరిచి ప్రభుత్వం గత సంవత్సరం కనీసవేతనాల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి మోటారు కార్మికులకు కనీస వేతనాలు ఎలా వుండాలో ప్రభుత్వానికి నివేదిక పంపింది ఆ నివేదికను అడ్వయిజరీ బోర్డువారు కూడా పరిశీలించి తమ సిఫార్సులు పంపించినట్లు 1967 అక్టోబరులోనే కొన్ని పత్రికలు ప్రచురించాయి. కాని ప్రభుత్వం యీ నూతన సిఫార్సులు యింతవరకూ గెజెట్లో ప్రకటించలేదు. దీని ఫలితంగా మోటారు పరిశ్రమలోని వివిధ తరగతుల కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. అందుచే రాష్ట్ర ఫెడరేషన్ ఈ విషయమై మోటారు కార్మికులను ప్రత్యక్ష కార్యాచరణకు ఒక పిలుపు యివ్వదలచినట్లున్నది. అందుచే యీ విషయం నెల్లూరులో జరిగే మహాసభలో చర్చించబడుతుంది.

1961 లో నిర్ణయించిన కనీసవేతనాలు యిప్పుడు ప్రభుత్వం ప్రకటించనందుచేత కాలయాపన చేస్తున్న వేతనాలు [illegible] యివ్వబడినాయి.

వర్కింగు స్టాఫ్	1961లో నిర్ణయించబడ్డ కనీస వేతనాలు రూపాయల్లో	1967 అక్టోబరులో కనీసవేతనాల అడ్వయిజరీ బోర్డువారు సిఫార్సు చేసినవి
డ్రయివర్లు— (ఒక టవును నుండి మరియొక టవునకు వెళ్ళే సర్వీసుల)	78.0.0	115.00
,, ,, (సిటీ సర్వీసుల్లో)	91.0.0	135.00
,, ,, ఘాట్ రోడ్లమీద	104.0.0	155.00
కండక్టర్లు చెకింగులు.	65.0 0	100.00
వర్క్‌షాపు కార్మికులు—		
మెకానిక్కులు	104.0.0	155.00
ఫిట్టరు, ఎలక్ట్రీషియన్, టర్నరు బ్లాక్‌స్మిత్, వెల్డరు, మౌల్డరు, వల్కనైజరు	97.50	139.00
కార్పెంటరు, పెయింటరు, టిల్లరు, పేపరు, టింకరు.	91.0.0	135.00
పై మూడు తరగతులలోఅసిస్టెంట్లు	71.50	100.00
హెల్పరు, గ్రీసరు, ఫైర్మన్, క్లీనరు, లోడరు	58.50	85.00
క్లర్కు, టైంకీపరు	92.0.0	115.00
[illegible]బాయ్లు	52.0.0	80.00
అక్కౌంటెంటు, క్యాషియరు	92.0.0	130.00
వాచ్‌మన్	—	80.00

ఆదిలాబాదు మునిసిపల్ మాజీ ఛైర్మన్ చే రు. 13000 స్వాహా

కోర్టుద్వారా రాబట్టేందుకు మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

ఆదిలాబాదు, మార్చి 24

ఆదిలాబాదు మునిసిపల్ మాజీ అధ్యక్షులు శ్రీ శంకర్‌లాల్ దుర్వినియోగ పరచిన రు 13000 లను రాబట్టేందుకు ఈ నెల 16వ తేదీన ఆదిలాబాదుమునిసిపల్ కమిటీ ప్రత్యేక సమావేశంలో చర్చించింది.

ఈ విషయంపై దర్యాప్తు జరిపిన సబ్ కమిటీ సలహామేరకు కోర్టులో దావావేసి ఈ మొత్తాన్ని రాబట్టేందుకు ఈ సమావేశం తీర్మానించింది.

సబ్‌కమిటీ నివేదిక

19.7.62న మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం ద్వారా రు. 3000 మంజూరు అయినాయి. కాని ఆదేమొత్తాన్ని 5.5.62న పొందినట్లు సంబంధి లెక్కల్లోవుంది ఇది విచిత్రమైన పద్ధతి. ఇదేకాక కౌన్సిల్ తీర్మానం లేకుండానే చౌకటిలో పేరుమీద రు. 10000 చైర్మన్‌ మంజూరు చేసి అధికార దుర్వినియోగం చేశారు.

ఇంకా ఒక గుమాస్తా ద్వారా రు. 8000 అనూ, తాను స్వంతంగా రు. 5000, తీసుకున్నారు. ఇట్టి రూపాయలు వారంరోజులలోగా జమకట్టవలసిందిగా ది 27.7.63 న మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్‌కు నోటీసు పంపింది.

ఈ సందర్భంలో ఛైర్మన్ ఇచ్చిన సంజాయిషీ అసంబద్ధంగా ఉండటమే కాక చౌకటిలో తొమ్మిది కొనుగోలు చేసిన బంధువులకు రూపాయలు మంజూరు చేసినట్లు హోంగార్డుల స్పష్టంచారు. కాని అట్టిపని యేమీ [illegible] జరిగినట్లు [illegible] మునిసిపల్ అధికారులను మోసగించి నిధులు దుర్వినియోగ పరచిన ఛైర్మన్ శ్రీ శంకర్ లాల్‌పై చట్టరీత్యా చర్యతీసుకొని దుర్వినియోగ పరచిన మొత్తాన్ని కోర్టుద్వారారాబట్టాలని సబ్‌కమిటీ తననివేదికలో పేర్కొన్నది

మంగళగిరి బి. ఐ. టి. లేబర్ యూనియన్ మహాసభపై మార్క్సిస్టుల దౌర్జన్యం

కార్మిక సమైక్య శక్తిముందు తోక ముడుచుకొని పారిపోయిన వైనం

మంగళగిరి, మార్చి 26

బి. ఐ. టి. లేబర్ యూనియన్ వార్షిక సమావేశం మార్చి 22 వ తేదీ జరిగింది. దాన్ని ఎలాగైనా విచ్ఛిన్నచేయాలని మార్క్సిస్టులు విఫలయత్నం చేశారు. తుదకు గుండాయిజానికి కూడా తలపడ్డారు. కాని కార్మికుల సమైక్యతవలన తోక ముడుచుకొని పారిపోయారు.

కార్మికుల ప్రతిఘటనతోనూ, దెబ్బలాట జరుగుతుందనితెలిసి పోలీసులు వచ్చేసరకు గూండాలు పరారియ్యారు.

కంపెనీ గేటువద్ద మార్క్సిస్టులు తిష్ఠవేసి కార్మికులను సమావేశానికి పోకుండా అడ్డగించ ప్రయత్నం చేసినా, 90 శాతం కార్మికులు సభకు హాజరయ్యారు. దానితో కినుకవహించిన మార్క్సిస్టులు తమ తాబేదార్లతో సమావేశాన్ని విచ్ఛిన్నంచేసి తమ పలుకుబడి సాధించాలని ప్రయత్నించి విఫలులయ్యారు.

గుంటూరుజిల్లా మంగళగిరి బి ఐ టి. లేబర్ యూనియన్ వార్షిక సమావేశం యూనియన్ అధ్యక్షులు శ్రీ [illegible] అధ్యక్షతన నేటిఉదయం 11 గంటలకు కంపెనీ ప్రక్కనున్న తోటలో జరిగింది

సభలో శ్రీ [illegible] కార్మికుల సమస్యలను గురించి వివరించిన అనంతరం, రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె మల్లయ్యలింగం మాట్లాడుతూ రాష్ట్ర బి. ఐ. టి. వర్కర్స్ యూనియన్ స్థాపించినదగ్గరనుండీ అనేక పోరాటాలుజరిపి కార్మికుల కోర్కెలను సాధించిందన్నారు. రాష్ట్ర యూనియన్ ఈనాడు మేనేజిమెంట్‌తో అధికార సమస్యలపై సంప్రతింపులు జరుపుతున్నది రాష్ట్ర యూనియన్ ఈనాడు సంప్రతింపుల్లో బోనస్‌రేటు పెంచాలని, యిప్పటివరకు 8.33 శాతంఇస్తున్న బోనస్‌ను 10 శాతంకు పెంచాలనిఅన్నారు.

వృద్ధాప్యంవల్లగాని అనారోగ్యంవల్లగాని లేక మరణించినపుడుగాని వారిస్థానంలో ఇతరులను పెట్టుకొనుట [illegible] మోటా-రేటిలో ఏదో ఒకటి ఆయన జరుగుతున్నది. రెండూ ఆయన జరగాలని యూనియన్ పోరాడుతున్నది. పై హక్కుల సాధనకు కార్మిక వర్గంలో బలమైన ఐక్యత అవసరమైన ఈ నాడు కార్మిక సంఘాలలో మార్క్సిస్టులు చీలికలు కలిగించి కార్మికవర్గ పోరాట శక్తిని బలహీనపరుస్తున్నారు. కార్మికవర్గం ఈ ఐక్యతా విచ్ఛిన్నకుల ఆటను కట్టించి ఐక్యమత్యంతో రాష్ట్ర సంఘం అండను [illegible] కోర్కెలను సాధించుకోవాలని ఉద్బోధించారు.

కార్మికులు మీటింగును వెళ్ళి తీసరారని ఇప్పుతం చెప్పారు.

ఇంతకాలంగా యూనియన్ నాయకత్వం మీద తాము చెబుతున్నది అబద్ధాలు. కట్టుకథలు రుజువవుతున్న సమయంలో [illegible] కార్మిక వ్యతిరేకత మాటల్లో [illegible] అటకట్టు తుండనే భయంతో మార్క్సిస్టులు అనేకం యింటిగుండా జరగకుండా చేయాలని అన్ని ప్రయత్నాలు చేశారు.

వీరి విచ్ఛిన్నక చర్యలు తంత్రాల పూర్తిగా కార్మికులు వీరిని అసహ్యించుకుంటున్నారు.

యూనియన్ సాధించిన హక్కులు

రాష్ట్ర యూనియన్ పోరాటం వలన గత సంవత్సరం 56 పైసలు ఈ సంవత్సరం 31 పైసలు కూలి పెరిగింది. ఈ పెరుగుదల జనవరి 1 వ తేదీ నుండి అమలుజరిగినట్లుంది.

(వి. వి.)

పశ్చిమజర్మనీలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

విద్యార్థులపై ఆశ్విక దళాల ప్రయోగం

బెర్లిన్, మార్చి 23

వియత్నాంలో అమెరికా విధానాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు ప్రారంభించిన విద్యార్థుల్ని చెదరగొట్టడానికి పశ్చిమజర్మనీ ప్రభుత్వం ఈరోజు పశ్చిమ బెర్లిన్‌లో ఆశ్వికదళాలను వినియోగించింది.

అమెరికా సాంస్కృతిక కేంద్రం ఎదుట రోడ్డుకు అడ్డంగా విద్యార్థులు బైఠాయించి రాకపోకల్ని ఆపివేశారు. పోలీసుల హెచ్చరికలను విద్యార్థులు ఖాతరు చేయకపోవటంతో ఆశ్వికారూఢులైన సాయుధ పోలీసులు రంగప్రవేశం చేశారు.

రోమ్‌లో జాన్సన్ దిష్టిబొమ్మకు [illegible]

ఇటలీ రాజధాని నగరం రోమ్‌లో వేలాది విద్యార్థులు జాన్సన్ దిష్టిబొమ్మను ఉరితీసి, తర్వాత ఆ బొమ్మను దహనం చేశారు.

ఇటలీలోని ఇతర ప్రాంతాలలో కూడా విద్యార్థులు, కార్మికులు, కమ్యూనిస్టు వాలంటీర్లు ఇటువంటి ప్రదర్శనలు జరిపారు.

వియత్నాం యుద్ధానికి అమెరికా వైమానికుని నిరసన

మాస్కో, మార్చి 23

అమెరికా వైమానిక దళానికి చెందిన ఒక యువ నీగ్రో స్టాఫ్ సార్జెంట్ నేటి రాత్రి మాస్కో టెలివిజన్‌లో వియత్నాం యుద్ధరంగంలో అమెరికన్ [illegible] అవలంబించుచున్న కిరాతక చర్యలను గూర్చి ఒక ప్రకటన చేశారు.

బీహార్ మంత్రివర్గంలో చేరటానికి జనసంఘ్ సంసిద్ధత

జాతీయ కార్యవర్గ తీర్మానం

భోపాల్, మార్చి 23

బీహార్‌లో నూతనంగా ఏర్పడిన శ్రీ భోలా పాశ్వాన్ మంత్రివర్గంలో జనసంఘ్ ఎటువంటి షరతులులేకుండానే చేరనుందని ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ వాజపేయి (ఎం.పి) నేడిక్కడ అన్నారు.

నిన్నటినుంచి ఇక్కడ జరుగుతున్న జనసంఘ కార్యవర్గ సమావేశం ఇందుకు అనుగుణంగా బీహార్ జనసంఘ శాఖకు ఆదేశాలు ఇచ్చిందని ఆయన తెలియజేశారు.

నూతన మంత్రివర్గం చిన్నదిగా ఉండాలన్న శ్రీ పాశ్వాన్ అభిప్రాయంతో జనసంఘ్ ఏకీభవిస్తున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసునుంచి వెలువడి వచ్చి ఐక్యసంఘటనలో చేరిన సభ్యులు, కాని మంత్రివర్గంలో వున్నప్పటికీ శాసనసభ సభ్యత్వానికి రాజీనామాచేసి తిరిగి ఎన్నికలను ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

భారతీయ క్రాంతిదళ్ అన్ని అభిప్రాయభేదాలను మర్చిపోయి నూతన మంత్రివర్గంలో చేరాలని ఆయన అన్నారు.

"అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందానికి వ్యతిరేకత"

ప్రస్తుత రూపంలో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై భారత్ సంతకం చేయరాదని జనసంఘ్ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

భారతదేశం ప్రస్తుతం అణుబాంబు తయారు చేయనప్పటికీ చేసేహక్కు ఆ అవకాశాన్ని ఒదులుకోరాదని ఆ తీర్మానం కోరింది.

ఇస్కస్ సభ్యులతో శ్రీ రొమాష్కిన్ ఇష్టాగోష్ఠి

నెల్లూరులో

నెల్లూరు, మార్చి 22

నెల్లూరు రోటరీక్లబ్బువారు ఆహ్వానించిన సందర్భంలో నెల్లూరు విచ్చేసిన మద్రాసులోని సోవియట్ కాన్సల్ [illegible] ఆఫీసర్ శ్రీ రొమాష్కిన్ యీరోజు సాయంకాలం 5 గంటలకు శ్రీ వి. అనంతరామయ్య యింటివద్ద నెల్లూరు ఇండో - సోవియట్ సాంస్కృతిక మండలి సభ్యులతో ఇష్టాగోష్ఠి జరిపారు. ఈ సందర్భంలోజరిగిన సమావేశానికి నెల్లూరు ఇస్కస్ శాఖ అధ్యక్షులు శ్రీ [illegible] సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు. సోవియట్ ప్రజల జీవితం, [illegible] విశ్వవిద్యాలయం [illegible] గూర్చి శ్రీ రొమాష్కిన్ అనర్గళమైన తెలుగులో మాట్లాడారు. ఆంధ్రదేశంలో ఇస్కస్‌సంస్థ దాని అభివృద్ధి పట్ల ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సభ్యులందరికి తేనీటి విందు ఇవ్వబడింది. శ్రీ బి. వి. [illegible] వందన సమర్పణ చేశారు.

(వి. వి.)

హర్యానాలో భూతత్వ పరిశోధనా సంస్థ

న్యూఢిల్లీ, మార్చి 24

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆధ్వర్యాన హర్యానా రాష్ట్రంలోని హిస్సార్‌వద్ద ఒక భారీ భూతత్వ పరిశోధనా సంస్థ స్థాపించబడుతుంది.

[ఈ సంస్థ మట్టిలోని వివిధ లవణాలను గూర్చి ముఖ్యంగా పరిశోధన జరుపుతుంది.]

ఈ సంస్థలో [illegible] (మట్టి) తత్వశాస్త్ర విభాగం, ఇంజనీరింగ్ విభాగం, వృక్షతత్వశాస్త్ర విభాగం, పరిపాలనా విభాగం. మొత్తం 4 విభాగాలు వుంటాయి.

ఈ సంస్థలో ప్రధానంగా దేశంలోని క్షార, లవణ భూములను గూర్చి మురుగు పారుదలను గూర్చి పంటలకు నీటి పారుదలనుగూర్చిపరిశోధనలు జరుగుతాయి.

రేడియో

బుధవారం మార్చి 27
శక 1890 ★ చైత్ర 6

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం 6.00 వందేమాతరం. శుభోదయం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. తరంగములు. భజనలు: 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు: 7.00 తె. వా: 7.15 హైదరాబాదు వలె: 7.45 హిందీ పాఠము: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళాసమాజం: స్త్రీల కార్యక్రమం హై. రిలే: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్యబృందం: 6.30 ఆంధ్రదేశపు జానపద గేయాలు: 6.45 వెలుగుబాట. 7.00 తె. వా: 7.15 పంటసీమలు: 7.45 ఈనెల పాట: 7.50 వాద్యసంగీతం: 8.00 ప్రాక్పశ్చిమ నాటకరంగం. రూపకం: 8.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం: 8.50 ఈరోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 జాతీయ కార్యక్రమం ఢి. రిలే: 9.45 లలిత సంగీతం: 10.00 ఆర్. సుబ్బారావు: వీణ: 10.30 ఆం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం: మంగళధ్వని - కార్యక్రమవివరణ: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 ఎస్. రాజం: వయొలిన్. 7.45 సూక్తిముక్తావళి: 7.50 [illegible]: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము వి. రిలే: 1.00 మహిళా సమాజం: స్త్రీల కార్యక్రమం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రా. వా. ఉర్దూ (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6.20 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట 7.30 లలిత సంగీతం: 7.45 విరామ సంగీతం: 7.50 పద్యపఠనం: [illegible] రిలే. 8.30 ఆర్. జానకిదేవి గాత్రం [illegible] ఈరోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 [illegible] 9.30 ఆంగ్లం: 9.45 చిత్రసీమ: 10.00 ఆర్. జానకిదేవి గాత్రం. 10.30 ఆం. వా. 10.35 హిం. వా. 10.4[illegible] వాతావరణ సూచన - జనగణమన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11 10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రా॥ 10.40 వర

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్ర ట్యూన్స్: 2.10 ఉ. వా: 2.20 సుగమ సంగీత్: 2.30 శాస్త్రీయ సంగీత్. 2.50 సుగమ సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 చిత్రపట్ సే: 8.30 ఎస్. రాజం: వయొలిన్: 9.00 సుగమ గీత్: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం 10.00 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం. మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీత అంజలి. క్రైస్తవ పాటలు: 7.30 పామాలై శీర్కాళి గోవిందన్: 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం. 1.00 పాశ్చాత్య సంగీతం. 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై).
సా॥ 5.30 నుండి 6.05 వరకు
60.98 మీటర్లపై కూడా

సాయంత్రము 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ తెలుగు. 6.30 మాయా: నాటిక, రచన: ఆచార్య ఆత్రేయ: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 చిత్రగానం: 8.00 అంజలి. 8.15 పిఠాపురం గుళం వి. వి. సుబ్రహ్మణ్యం: గాత్రం: 8.45 విరామ సంగీతం: 8.50 ఈరోజు పార్లమెంటులో: 9.00 ఆం: వా: 9.15 ఢిల్లీనుండి రిలే. 9.30 జాతీయ కార్యక్రమం ఢి. రిలే, 9.45 వాద్యసంగీతం: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 ఆ. వా: 10.35 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.

మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు మహాసభకు ప్రతినిధుల ఆయత్తం

రాష్ట్రం నలుమూలలా సన్నాహాలు

విజయవాడ, మార్చి 25

నెల్లూరులో జరిగే మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ మహాసభలో పాల్గొనుటకు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో సన్నాహక కార్యక్రమాలు ప్రారంభింపబడినాయి

ఆంధ్రప్రదేశ్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభకు ఆంధ్రలో నలుమూలలనుండి, యూనియన్లు ప్రతినిధులను పంపుటకు సన్నాహాలు చేస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లానుండి మూడు యూనియన్‌లు. విశాఖనుండి రెండు యూనియన్‌లు తూర్పు గోదావరి నుండి కాకినాడ, అమలాపురం ప్రాంతాలనుండి, పశ్చిమ గోదావరి నుండి మూడు యూనియన్‌లు కృష్ణా జిల్లానుండి మూడు యూనియన్‌లు గుంటూరుజిల్లానుండి రెండు యూనియన్‌లు నెల్లూరుజిల్లా యూనియన్. చిత్తూరుజిల్లా తిరుపతి నుండి ఒక యూనియన్. కడపజిల్లా యూనియన్. అనంతపురంజిల్లానుండి రెండు యూనియన్‌లు. హైదరాబాద్ నగరంనుంచి ఒక యూనియన్, నల్లగొండ, మహబూబ్‌నగర్‌జిల్లాలనుంచి ఒక్కొక్క యూనియను యింతవరకు ప్రతినిధులను పంపుతున్నట్లు తెలియజేశాయి.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో తదితర జిల్లాలనుంచికూడా ప్రతినిధులను పంపడానికి పెద్దయెత్తున సన్నాహాలు జరుగుతున్నట్లు వార్తలందుతున్నాయి.

అఖిలభారత ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ సుందరంను ఆహ్వానించడం జరిగింది ఆంధ్ర ప్రదేశ్ నుండి ప్రముఖ కార్మిక నాయకులు హాజరవుతారు

నెల్లూరులో ఆహ్వానసంఘం చాలా చురుకుగా యేర్పాట్లు చేస్తున్నది. ఈ యేర్పాట్లు సక్రమంగా జరగడానికి యూనియన్‌లు తాము ఎంతెంతమందిని పంపుతున్నదీ ఆహ్వాన సంఘం వారి ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగోరుచున్నారు. శ్రీ పి. రామకోటయ్య. నెల్లూరుజిల్లా మోటారు లేబర్ యూనియన్ రైల్వేఫీడర్‌రోడ్, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆఫీస్‌కూడా 1.4.68న తేదీనుండి. నెల్లూరుకు మార్చబడుతుంది. అందువల్ల ఫెడరేషన్‌కు వ్రాసేవి. పంపేవి. అన్నీ నెల్లూరు ఆహ్వానసంఘం అడ్రస్‌కే పంపగోరుచున్నాను.

ఒరిస్సా చెక్‌పోస్టు అధికారుల ఆగడం

మోటారు వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీ బి. వి. రాజు అరెస్టు

విజయవాడ. మార్చి 25

ఒరిస్సా చెక్‌పోస్టు అధికారులు ఆంధ్రకు చెందిన 70 లారీలను అక్రమంగా ఆపడం గురించి రాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ నాయకుడు శ్రీ జోస్యభట్ల ఒక ప్రకటనలో ఖండించారు

శ్రీకాకుళంజిల్లా సాలూరు సరిహద్దులోని ఒరిస్సా ప్రభుత్వ చెక్ పోస్టు వద్ద ఆంధ్రకు చెందిన సుమారు 70 లారీలను ఒరిస్సా కమర్షియల్ టాక్స్ అధికారులు తమ చెక్ పోస్టువద్ద గత 4 రోజులుగా నిలిపివేసి అక్రమంగా డ్రైవర్లను బాధించడం ప్రారంభించారు. ఈ లారీలు ఒరిస్సా రాష్ట్ర ప్రాంతాలనుండి సరుకును మామూలుగా తెస్తున్న సందర్భంలో యీ ఘటన జరిగింది

ఈవిషయంలో సాలూరు లారీ వర్కర్స్ యూనియన్ ఒరిస్సా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోగా 23.3.68న సాలూరు మోటారు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ బి. వి. రాజుతో సహా 30 మందిని అరెస్టుచేశారు.

అటవీప్రాంతపు చెక్‌పోస్టువద్ద నిర్బంధము పెంచడంవల్ల డ్రైవర్లు తిండికూడా లేక నానాబాధలు పడుతున్నారు. ఇది చాలా దుర్మార్గం.

ఇట్టి దుర్మార్గాలు జరుగుతున్నాయని వాటిని నివారించవలసిందనీ 15.1.68న ఆంధ్ర ముఖ్యమంత్రికి. పోలీస్ యిన్‌స్పెక్టర్ జనరల్‌కు. రోడ్ ట్రాన్స్‌పోర్టు కమిషనరుకు నేను మెమొరాండం యిచ్చినా యింతవరకు చర్యతీసుకోకపోవడం శోచనీయం.

అందువల్ల వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోక్యం చేసుకుని అరెస్టు చేసిన లారీ డ్రైవర్లను వెంటనే విడుదల చేయించి యీ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

యూనియన్ అధ్యక్షుని హత్యా ప్రయత్నం

మార్క్సిస్టు గూండాలచే

మంగళగిరి, మార్చి 20

గుంటూరుజిల్లా మంగళగిరి బి. బి. టీ. లేబరు యూనియన్ అధ్యక్షుడు శ్రీ కట్టుకోళ్ళ పింతయ్య యూనియన్ శాఖ సమావేశం గురించి రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ కె. యమ్. లింగంతో మాట్లాడి రావటానికి మంగళగిరి బస్‌స్టాండ్‌లో నిలబడి వుండగా మార్క్సిస్టులకు సంబంధించిన గూండాలు వేమూరి రాఘవరావు [illegible]. సల్లూరి గోవయ్య మరికొందరు తప్పత్రాగిన స్థితిలో శ్రీపింతయ్యను బండబూతులుతిట్టుచూ యిక్కడ మీటింగు పెట్టించుదాం ఆని చొక్కా పట్టుకొని కత్తితో పొడవబోయారు. ఇంతలోకే పదిమంది పోగై ఈ ద్రోహులను బుజ్జగించటానికి ప్రయత్నించే వరకు కత్తి అక్కడే పారవేసి గూండాలు పలాయనమైనారు. చింతయ్య ఈ సంఘటను గురించి పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. వేమూరి రాఘవరావనే అతను [illegible] బి. బి. టి. కంపెనీలోని మార్క్సిస్టు ముఠాకు చెందిన మరొకని బంధువని తెలుస్తున్నది. (వి. వి.)

మూసి ప్రాజెక్టు నిర్మాణానికి పన్ను

ఒంగోలులో కలెక్టరు విజ్ఞప్తి

ఒంగోలు, మార్చి 24

ఒంగోలులో ఈనెల 13వ తేదీన జరిగిన అభివృద్ధిబోర్డు సమావేశంలో జిల్లాకలెక్టరు మాట్లాడుతూ మూసి ప్రాజెక్టు నిర్మాణం 'ఒంగోలు తాలూకా' మంజూరు అయింది అన్నారు.

ఈ ప్రాజెక్టుక్రింద ఉన్న పాత ఆయకట్టు దారులు అభివృద్ధి నీటితీరువా పన్ను ఎకరానికి రు. 100 నూ, కొత్త ఆయకట్టు దారుకు ఎకరానికి రు. 200 చెల్లించవలసి ఉంటుందన్నారు.

ఈ పన్ను ఎంత తొందరగా చెల్లిస్తే అంత తొందరగా పని ప్రారంభమౌతుందని ఆయన చెప్పారు.

ఈ సందర్భంలో భూమి తనఖా బ్యాంకు రైతులకు తగువిధంగా సహాయం చేస్తుందని కావున రైతులు శిస్తులు, బ్యాంకులకున్న బకాయిలు వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టరు కోరారు.

నేలటూరులో మశూచి వ్యాప్తి

ముగ్గురి మరణం

ఒంగోలు. మార్చి 24

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా నేలటూరు గ్రామంలో ఈనెల 20వ తేదీ వరకు మశూచివల్ల ముగ్గురు చనిపోయారు. 60 మందికి ఈ వ్యాధి వ్యాపించింది.

మేదర మెట్లలో కొట్లాట

ఒంగోలు. మార్చి 23

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా మేదర మెట్లగ్రామంలో లారీబ్రోకర్ల ముఠాల మధ్య ఈనెల 13వ తేదీన పెద్దకొట్లాట జరిగింది.

ఈ సందర్భంలో సోడాబుడ్లు తదితర సాధనాలు వాడినట్లు తెలియవచ్చింది.

గాయాలు తగిలిన వారిని ఆసుపత్రిలో చేర్చారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

సభలు-సమావేశాలు

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఏప్రిల్ 7, 8వ తేదీలలో నల్గొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

జిల్లా సమితి సభ్యులందరూ 6వ తేదీ రాత్రికే జిల్లా కేంద్రానికి చేరుకోవాలి.

నల్లగొండజిల్లాకమ్యూనిస్టుసమితికార్యవర్గ సమావేశము ఏప్రిల్ 6 ఉదయం 10 గంటల నుండి జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. కావున జిల్లా కార్యవర్గ సభ్యులంతా సకాలంలో రావలసిందిగా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆమట్ల రామచంద్రారెడ్డి తెలియజేస్తున్నారు.

సమావేశానికి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ హాజరగుచున్నారు.

* * *

నల్లగొండ జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం నల్లగొండలో ఏప్రిల్ నెల 8వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలనుండి ప్రారంభమౌతుంది. కావున నల్లగొండ జిల్లా రైతు సంఘ కార్యవర్గ సభ్యులందరు సమావేశానికి హాజరు కావలసిందిగా జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి కోరుతున్నారు.

* * *

నల్లగొండజిల్లా వ్యవసాయ కూలిసంఘ కార్యవర్గ సమావేశము ఏప్రిల్ నెల 8వ తేదీ మధ్యాహ్నం రెండుగంటలనుండి నల్గొండలో ప్రారంభమౌతుంది. సమావేశానికి సభ్యులంతా హాజరు కావాలసిందిగా జిల్లా వ్యవసాయకూలీ సంఘ అధ్యక్షులు శ్రీ ధర్మభిక్షం తెలియజేస్తున్నారు.

* * *

వరంగల్ జిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం ఏప్రిల్ 7వ తారీఖు సాయంకాలం 4 గంటలకు వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

మే నెలలోనే గిరిజన మహాసభ

ఐక్యత ప్రదర్శించాలని ఆహ్వానసంఘ విజ్ఞప్తి

బొంబాయి, మార్చి 24

అఖిలభారత గిరిజన మహాసభ వచ్చే మే. 25 26 తేదీలలో నాగపూర్‌లో జరుగుతుందని మహాసభ ఆహ్వానసంఘఅధ్యక్షులు శ్రీ నారాయణసింగ్. ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కె. దేశముఖ్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ మహాసభకు అన్ని రాష్ట్రాలనుండి దాదాపు 1000 మంది ప్రతినిధులు వస్తారు. ప్రత్యేకంగా అస్సాం. త్రిపుర. మణిపూర్. బీహార్. బెంగాల్. మధ్యప్రదేశ్ మహారాష్ట్ర. ఆంధ్ర. గుజరాత్. రాజస్థాన్, నుండి ఇంకా ఆదివాసులైన పార్లమెంటు సభ్యులు. శాసనసభ్యులు. మాజీ పార్లమెంటు శాసనసభ్యులు. సాంఘిక సేవా కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరవుతారు.

ఆహ్వాన సంఘం ఇంకా 50000 కొండ జాతులవారిని నాగపూర్, బస్తర్, అదిలాబాదు ప్రాంతాల నుంచి సమీకరిస్తుంది.

కాంగ్రెస్ ఏజెంట్లు విచ్ఛిన్నకరచర్యలు

ఆదివాసులలోని కొంతమంది కాంగ్రెస్ ఏజెంట్లు ప్రభుత్వ తొత్తు సంఘాల ఇటువంటి సమావేశాన్ని ఫిబ్రవరి నెలలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి తప్పుదారిన పట్టించే కాంగ్రెస్ ఏజెంట్ల మోసపు ప్రకటనలను గుర్తించి ఐక్యంగా కొండజాతి ప్రజలంతా [illegible] ఏక నిర్ణయంపై నిలబడి మే నెలలో జరిగే మహాసభను జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

గుంతకల్లులో నాటక పోటీలు

గుంతకల్, మార్చి 24

గుంతకల్ కళా సమితి (రైల్వే ఇన్‌స్టిట్యూట్) తొమ్మిదవ నాటక పోటీలు జూన్ నెల మొదటి వారంలో జరుగుతాయి.

ఈ సంవత్సరం అదనంగా ఏకపాత్రాభినయం: తమిళం. కన్నడ భాషల్లోకూడా నాటక పోటీలు నిర్వహిస్తారు.

ఎంట్రీలు చేరుటకు ఏప్రిల్ 20వ తారీఖు ఆఖరు దినమని కళా సమితివారు ప్రకటించారు. వివరాలకు కార్యదర్శి కళా సమితి. రైల్వే ఇన్‌స్టిట్యూట్ గుంతకల్లు.

మానవాభ్యుదయం, సంఘశ్రేయస్సుకే కళ

ఫిలించాంబర్ సన్మానసభలో పద్మశ్రీ ఎన్.టి.ఆర్. అభిభాషణ

విజయవాడ, మార్చి 24

కళ కేవలం కళ కోసమే కాదని. అది ప్రజల కోసం, మానవాభ్యుదయంకోసం, సంఘశ్రేయస్సుకోసమూనని తాను చిత్తశుద్ధిగా భావిస్తున్నానని, అందువల్లనే సంఘ సేవా కార్యకలాపాల్లో శుభచింతకుడిగా తాను చేయగలిగిన సహాయం చేస్తున్నానని పద్మశ్రీ ఎన్. టి. రామారావు నేడిక్కడ అభిభాషించారు.

సుప్రసిద్ధ తెలుగు చిత్ర నటుడు శ్రీ ఎన్. టి. రామారావుకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చి సత్కరించిన సందర్భంగా నేటి సాయంత్రం ఇక్కడ ఫిలిం వాణిజ్య మండలి కార్యాలయంలో ఫిలిం వాణిజ్య మండలి ఆధ్వర్యాన సన్మానసభ జరిగింది.

ఈ సభకు ఫిలిం వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ జి. కామరాజు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యం. ఎన్. రాజు [illegible] అభినందన సందేశాలను చదివి వినిపించారు.

పిమ్మట జి. కామరాజు స్వాగతం చెపుతూ శ్రీ ఎన్.టి.ఆర్. కళాప్రతిభను ఉగ్గడించారు.

ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య. విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ [illegible] రాజగోపాలరావు గారలు శ్రీ యన్. టి. రామారావు కళా సేవను ప్రస్తుతించూ ప్రసంగించారు.

శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్య ఎన్. టి. ఆర్. నటనను ప్రస్తావిస్తూ పద్యాలు చదివారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ తుమ్మపాటి కుటుంబరావు, శ్రీ [illegible] నరసింహశాస్త్రిగారలు ప్రసంగించారు.

పిమ్మట శ్రీ రామారావు తనకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ విభిన్న యాసధారణలో బాధ్యత తీసుకున్న పాత్రలను అనుకరించిన తీరు గురించి వివరించారు.

కళా రంగంలో తాను నిష్ణాతుడనని ఈనాటికీ తాను భావించడంలేదని వివిధ పాత్రల నిర్వహణలో ప్రయోగం మాత్రమే చేసానని కళ ఒక మహాసముద్రమని, దానిలో తన లాంటివారు ఒక బిందువు మాత్రమేనని చెప్పారు.

ఈనాడు అసభ్యచిత్రాలే ఎక్కువగా వస్తున్నాయన్న విమర్శను ప్రస్తావించి. కళ పవిత్రంగా వుండాలని ఎవరూ వాంఛించరనీ, నేటి పరిస్థితుల్లో కళ కేవలం ఒక వ్యాపారంగా పరిణమించినకారణంగా పెట్టుబడి పెట్టినవారు నష్టాన్ని కోరుకోరని అన్నారు

"మన సంస్కృతిని కాపాడాలంటే మనం మడిగట్టుకొన్న మాత్రాన సరిపోదు ఆ మడిని చెడగొట్టేవారిని నిరోధించాలి. నేడు చెడే ఆకర్షణీయంగావుంది. ఈ ధోరణులను అరికట్టడానికి సంఘంలోని పెద్దలూ ప్రభుత్వమూ కృషిచేయాలి. చలనచిత్ర పరిశ్రమకు రక్షణ కల్పించి ఈ చెడుగు నిర్మూలనకు పూనుకోవాలి" అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే బిట్రగుంట బ్రాంచి విస్తృత సమావేశం

బిట్రగుంట. మార్చి 21

దక్షిణ మధ్య రైల్వే ఉపాధ్యాయ సంఘం బిట్రగుంట బ్రాంచి సర్వసభ్య సమావేశం శ్రీ జె. కృపానందం అధ్యక్షతన జరిగింది.

శ్రీ యస్. ఆర్. [illegible] అధ్యక్షులుగాను. శ్రీ ఎ. క్రిష్ణకుమార్ ఉపాధ్యక్షులుగాను. శ్రీ జి. [illegible] కార్యదర్శిగాను. శ్రీమతి జి. సుభాషిణి ఉపకార్యదర్శిగాను. శ్రీ ఎ. పీతాంబరం కోశాధికారిగాను. మరి కొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఒంగోలు తాలూకా

పెదకొత్తపల్లి హరిజనవాడలో అగ్ని ప్రమాదం

లక్షరూపాయల ఆస్తినష్టం: శ్రీ పి. వి. యల్. నారాయణ 10 బస్తాల బియ్యంసాయం

ఒంగోలు, మార్చి 24

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకాలో పెదకొత్తపల్లి హరిజనవాడలో ఈనెల 18న అగ్నిప్రమాదం సంభవించినందువల్ల 125 ఇండ్లు దగ్ధమైపోయాయి. సుమారు ఒక లక్షరూపాయలదాకా ఆస్తినష్టం జరిగింది.

మార్చి 19వ తేదీ ఒంగోలు తాలూకా తహసిల్దారు ఆ గ్రామానికి వెళ్ళి అగ్నిబాధితులకు అవసరమైన సాయం చేయగలమని వాగ్దానం చేశారు.

విజయవాడలో అన్నపూర్ణా ఆర్టు అసోసియేషన్ నిర్మాణం

విజయవాడ మార్చి 24

విజయవాడలో అన్నపూర్ణా ఆర్ట్స్ అసోసియేషన్ అనే సంస్థ స్థాపించబడింది. అధ్యక్షులుగా శ్రీ పి. హెచ్. రామారావు. ఉపాధ్యక్షులుగా, శ్రీ కె భగవాన్‌సింగ్. ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. కె మూర్తి. ఉప కార్యదర్శిగా. శ్రీ పి వెంకటేశ్వరరావు కోశాధికారిగా శ్రీకృష్ణమూర్తిగారలు ఎన్నుకోబడ్డారు.

స్వర్ణకార సమ్మేళన్ సమావేశం

తణుకు, మార్చి 24

పశ్చిమ గోదావరి జిల్లా పెరవలిబ్లాక్. మరియు తణుకు పట్టణ స్వర్ణకార సమ్మేళన్ సంఘ కార్యాలయం తణుకులో ప్రారంభించారు. శ్రీ సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. 150 మందికి పైగా స్వర్ణకారులు హాజరయ్యారు.

సభానంతరం శ్రీ [illegible] రామనర్సింహ శాస్త్రి అల్పాహార విందు చేశారు.

పోరుమామిళ్ళలో ప్రభుత్వోద్యోగుల సమావేశం

కడప, మార్చి 24

కడపజిల్లా పోరుమామిళ్ళ సమితికిచెందిన యన్. జి. వో. నాల్గవతరగతి ఉద్యోగులు పంచాయతీరాజ్ ఉద్యోగుల సంయుక్త సమావేశం పోరుమామిళ్ళలో జరిగింది

కడపజిల్లా జె. సి. ఎ. కన్వీనర్ శ్రీ ఆర్. వి. [illegible] సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ టి. సుధాకరమూర్తి అధ్యక్షత వహించారు. జె. సి. ఎ. కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేసిన అంశాన్ని యీ సమావేశంలో చర్చించారు.

100 మందికి వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం

బ్రాహ్మణ కొత్తపల్లిలో

మానుకోట, మార్చి 23

వరంగల్‌జిల్లా మానుకోట తాలూకా బ్రాహ్మణ కొత్తపల్లిలో శ్రీయుతులు కొండపల్లి గోపాలరావు. [illegible] వెంకన్న [illegible]. రామలింగం ఈనెల 13వ తేదీన 100 మందిని వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా చేర్చారు.

గడ్డి అమ్ముకునే ఆడ కూలీలపై అక్రమ వసూళ్ళు నిలుపుదల

నెల్లూరు, మార్చి 22

నెల్లూరు టప్పుకు మహబూబ్‌ఖాన్ సావిడి వద్ద బారకాసు మైదానమునవుండి. నెల్లూరు టప్పుకు పరిసర గ్రామాలలోని హరిజన స్త్రీ కూలీలు ఎగలెంత కష్టించి పచ్చిగడ్డి కోసుకొని వచ్చి సాయంకాలం నెల్లూరు మోసుకొని వచ్చి యీ బారకాసు మైదానంలో అమ్ముకుని ఒక రూపాయిలేదా రూపాయిన్నరకన్నా తక్కువతో కుటుంబ పోషణ జరుపుకుంటుంటారు. ఇట్టి నిరుపేదలు తెచ్చుకునే పచ్చిగడ్డి మోపులకు మార్కెట్టు యజమానులు ఒక్కొక్క మోపుకు 20 పైసలు. 15 పైసలు 10 పైసలు చొప్పున అక్రమంగా వసూలు చేస్తూ లాభంగడిస్తున్నారు. మునిసిపాలిటీ యెన్నడూ యీ బారకాసుమైదానంను పాట పెట్టి దిలేదు. ఇదిమార్కెట్టుకాదు. ఎక్కడో ఒక [illegible] మూలలోవున్న [illegible] మార్కెట్టును పాటపాడిన యజమానులు యీ పచ్చిగడ్డి అమ్ముకునే కూలీలను గోళ్ళూడగొట్టి ప్రతిదినం అక్రమంగా అయిదారు రూపాయలకూపైగా జేబులో వేసుకొని పోతున్నాడు. ఈ విధంగాచాలాకాలంనుండి జరుగుతున్నది ఈ విషయం కమ్యూనిస్టునాయకుడు శ్రీ పి. రామకోటయ్య మునిసిపల్ యెగ్జిక్యూటివ్ కమిటీ మీటింగులోనూ సాయంత్రం జరిగిన నెల్లూరుమునిసిపల్ కౌన్సిలు మీటింగులోనూ ఛైర్మన్‌ను అడిగారు. ఛైర్మన్ శ్రీ ఆనం వెంకటరెడ్డి యిది అక్రమమేనని, [illegible] మార్కెట్టుకు సంబంధంలేని బారకాసులో పచ్చిగడ్డి అమ్ముకునే వారివద్ద డబ్బుగుంజే అధికారం యెవ్వరికీ లేదనీ. అది చట్ట వ్యతిరేకమనీ అంగీకరించక తప్పలేదు. వెంటనే కమ్యూనిస్టు కౌన్సిలర్లు శ్రీ పి. రామకోటయ్య. జి. వేణు రామిరెడ్డి. టి రామయ్య బారకాసుకు పోయి ఆ హరిజన స్త్రీలకు యీ విషయం తెలియజేశారు. ఆ కూలీలంతా యెంతో సంతోషించారు. (వి. వి.)

ప్రభుత్వం షరతు

మంగళగిరి ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి కొనసాగింపుకు

మంగళగిరి, మార్చి 24

మంగళగిరిలోని ఇ. యస్. ఐ. ఆసుపత్రిలో ఈ నెల 30వ తారీఖులోగా 430 మందినైనా కనీసం నమోదు చేయించుకోకపోతే ఆ స్కీమును రద్దుచేస్తామని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

ప్రస్తుతం డిస్పెన్సరీలో 270 మందికి వైద్యసౌకర్యమున్నది.

వీరు కృష్ణా సిమెంటు కంపెనీలో పనిచేసేవారు.

తక్కువ మంది ఇక్కడ ఉన్నారని ఇక్కడ ఆసుపత్రి అనవసరమని ప్రభుత్వ భావన. కాని వాస్తవ విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చినా వివరించుకునే స్థితిలో లేదు.

ఈ స్కీమును పింగాణికంపెనీకి, [illegible] మిల్లుకు, [illegible] కంపెనీకి, ఫ్యాక్టరీ కంపెనీకి వర్తింప జేయాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకోగా సాంకేతిక అభ్యంతరాలు చెబుతూ దాటవేస్తున్నది. ఇంకా ఈ స్కీమును మంగళగిరి చేనేత సహకార కేంద్రాన్ని కూడా చేర్చితే 430 మంది కన్నా ఎక్కువమంది స్కీములో చేరుతారు.

కావున వాస్తవ విషయాలను ప్రభుత్వం గుర్తించి ఈ స్కీమును కొనసాగించాలని గుంటూరు తాలూకా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ శివరాము కృష్ణయ్య కోరుతున్నారు.

ఉప్పల్ హైస్కూల్ వార్షికోత్సవం

ఉప్పల్. మార్చి 24

స్థానికోన్నత పాఠశాలయందు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ యమ్ భోజరెడ్డిఅధ్యక్షతన మంత్రి శ్రీ సత్యనారాయణరావు ప్రధాన అతిథిగా మార్చి 19వతేదీన వార్షికోత్సవము విజయవంతముగా జరుపబడినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. కృష్ణారావు స్వాగతమునలికి వార్షికనివేదికను చదివారు. గౌరవసభ్యులుగా యమ్ [illegible] గ్రామసర్‌పంచ్ శంకరయ్య, విద్యాకమిటీ ప్రెసిడెంట్ మోహన్‌రెడ్డి హయాత్‌నగర్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి. ఉపన్యసించారు.

మంత్రిగారిచే బహుమతి ప్రదానము జరుపబడెను. తెలుగు పండితులు వి. శంకరయ్య వందన సమర్పణను గావించిరి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమములతో ఉత్సవం ముగింపబడెను.

గన్నవరం తాలూకాలో ప్రత్తి పంటకు తెగులు

[illegible], మార్చి 24

గన్నవరం తాలూకా. [illegible] గ్రామంలో సుమారు 90 ఎకరాల మాగాణి భూములో ఈ 218 ఎస్ ప్రత్తి వేశారు. ఇందులో కొంత భాగము [illegible] మిగతా భాగము దున్నివేశారు. ఈ రెంటితోట దున్నివేసిన తోటలు ఏపుగా పెరిగాయి. పరిసర గ్రామాలకన్నా యిక్కడ ప్రత్తి తోటలు చాలా ఎత్తుగా పెరిగాయి.

ఇటీవల కురిసిన వర్షము వల్ల ప్రత్తిపువ్వులోనికి నీరుపోయినందున పువ్వురాలిపోతున్నది. [illegible] మొన్న మసుగు [illegible] ఎక్కువ [illegible] రైతాంగం మిక్కిలి ఆందోళన చెందుతున్నారు.

దోమపోటు సమీపంలోగల [illegible] ఎక్కువ [illegible] జరిగింది. పరిసర గ్రామాల కన్నా ఇక్కడి పొలాలు ఏపుగా వున్నాయి. కాని వీనిలో మసుగు [illegible] దోమపోటువల్ల నష్టం వాటిల్లుతుంది. దోమల నివారణకై [illegible] ఎండ్రిన్ [illegible] ముమ్మరంగా వాడుతున్నారు.

సొసైటీల ధనం స్వాహా

కాళహస్తి తాలూకా పలు గ్రామాలలో

కాళహస్తి. మార్చి 24

కాళహస్తి తాలూకా అక్కుర్తి గ్రామ మల్టిపర్పస్ క్రెడిట్ సొసైటీలో సుమారు 15 వేల రూపాయలు దుర్వినియోగం చేయబడ్డట్టు తెలుస్తూంది. ప్రస్తుతం సొసైటీ అధ్యక్షులుగా వున్న శ్రీ తాటివర్తి సుబ్బారామిరెడ్డి ఇంతకు మునుపు అక్కుర్తి గ్రామ మునసబుగా వుంటూ రివెన్యూ పైకం స్వప్రయోజన నిమిత్తమై వాడుకున్నందుకు ఉద్యోగం నుంచి తీసివేయబడ్డాడు.

సొసైటీ కార్యదర్శిగావున్న శ్రీ ఆర్మేటి సుబ్బారామిరెడ్డి 1961 సంవత్సరంలో ఎరువుల బ్లాక్ మార్కెట్టులో అమ్ముతుండగా. పట్టుకొని పోలీసులు కేసుపెట్టారు. కోర్టులో అపరాధం పడింది. శ్రీ ఆర్మేటి సుబ్బారామిరెడ్డి ఎరువుల బ్లాకుమార్కెట్టుచేస్తూ పట్టుబడ్డకాలంలో సొసైటీ అధ్యక్షులుగా వుంటూవుండేవాడు ఆ తర్వాత గ్రామరివెన్యూ లెక్కలు స్వాహాచేసి ఉద్యోగ ఉద్వాసన చెప్పించుకున్న శ్రీ తాటివర్తి సుబ్బారామిరెడ్డి సొసైటీ అధ్యక్షులైనారు. ఇంత జరుగుతున్నా సొసైటీఅధికారులు పట్టించుకోవడంలేదు. దొంగలు దొంగలు చేరి వూళ్ళు పంచుకొన్నట్లు. సొసైటీ పైకం అపహరించబడింది. సొసైటీలో జరిగిన మోసమంతా కూడా బినామీ పేర్లతో అప్పులు యిచ్చినట్లు రాసి అధ్యక్షులు స్వప్రయోజనం వాడుకున్నట్లు తెలుస్తూంది.

కాళహస్తి తాలూకా పలుసొసైటీల్లో యీ విధంగా ధనం స్వప్రయోజనం వాడుకున్నట్లు తెలుస్తూంది.

జలపాళూరు, కాపుగున్నేరి, ఆరె, గ్రామాల సొసైటీలు యీ విధంగా వున్నాయని తెలుస్తుంది.

ఇందుమూలంగా సెంట్రల్ బ్యాంకులో అవి అప్పులు చెల్లించలేక నూతనంగా రైతులకు అప్పులు యివ్వలేక మూలబడి వున్నాయని. అంటున్నారు.

యాల్వగి సహాయక స్టేషన్ మాస్టర్ తొలగింపు

యాల్వగి (హుబ్లి) మార్చి 21

గత మంగళవారం రాత్రి హుబ్లీవద్ద సంభవించిన ఘోర రైలు ప్రమాదంపై విచారణ సందర్భంగా ఒక సహాయక స్టేషన్ మాస్టర్‌ను, ఒక పాయింట్స్‌మెన్‌ను తొలగించడం జరిగిందని మైసూరు రైల్వే డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. చలపతిరావు నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

బెంగుళూరులోని రైల్వే భద్రత సహాయ కమీషనర్ రేపటి నుంచి హుబ్లీలో విచారణ జరుపుతారని ఆయన తెలిపారు. ప్రమాదం మూలంగా 6 లక్షల రూపాయల విలువైన రోలింగ్ స్టాక్‌లను రైల్వే నష్ట పోయిందని ఆయన తెలిపారు.

రైల్వే ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 500రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి, గాయపడ్డవారికి 300రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తారని ఆయన తెలియ పర్చారు. ఈ ప్రమాదానికి ఎక్కువ భాగం రైల్వే పనివారి అశ్రద్ధే కారణమని ఆయనతెలిపారు.

భారత్‌లో మతకల్లోలాలు

పాక్ విదేశాంగమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 21

భారత్‌లో మత కల్లోలాలకు బాధ్యులైన వారిపై తగిన చర్య తీసుకోవాలని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి షరీపుద్దీన్ పిర్జాదా భారత్‌ను నేడు కోరారు.

ఈ విషయాన్ని పాక్ రేడియో ప్రసారం గావించింది.

ఇస్లామాబాదులో పిర్జాదా ఒక ప్రకటనలో మీరట్. కరీంగంజ్ కలకత్తా. అలీఘర్ కల్లోలాలలో ముస్లింలు యాతనలకు గురియైనారని అన్నారు. ఈ సందర్భంలో ఆయన రెండు దేశాలలోని మైనారిటీలకు సంబంధించిన నెహ్రూ - లియాకత్ ఒప్పందాన్ని పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకునే విషయంలో భారత పాకిస్తాన్‌పై కటువుగాను ద్వేషంతోను వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

గుండె మార్పిడి పొందిన వారిలో ఆరోగ్యంగా జీవిస్తున్న డాక్టర్ ఫిలిప్‌బ్లెయిబర్గ్ ఇంటివద్ద హాయిగా వుంటున్నారు.

ఢిల్లీలో శ్రీ కందూభాయికి వీడ్కోలు

రాష్ట్రానికి కాబోయే గవర్నర్

న్యూఢిల్లీ, మార్చి 22

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ ఖండూభాయిదేశాయ్‌కి నేడు ఇక్కడ బి. యస్. టి. యు. సి. విందు. వీడ్కోలు యిచ్చింది.

శ్రీ కందూభాయికి ఇచ్చిన విందులో శ్రీయుతులు మురార్జీ దేశాయ్ అశోక్‌మెహతా, తెంకాల్ హార్డీ కె. యస్. రావు. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు

వచ్చే నెలమధ్యలో ఆయన హైదరాబాదులో పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు

ఒరిస్సాలో లేడీ డాక్టర్ పట్ల అసభ్య ప్రవర్తన

విచారణ సంఘం ఏర్పాటు

భువనేశ్వర్, మార్చి 22

ఇద్దరు ఐ. ఎ. యస్ ఉద్యోగులు డిసెంబర్ 27న, టాల్‌చెర్ కటక్ బస్సులో ఒక లేడీ డాక్టర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన విషయాన్ని. పరిశీలించే నిమిత్తం ఒరిస్సా ప్రభుత్వం నేడొక విచారణసంఘాన్ని నియమించింది.

ఈ అసభ్యచర్యపట్ల శాసన[illegible]ల్లోను, బయటను పెద్దయెత్తున [illegible] చెలరేగింది.

అంతకుపూర్వం యస్. వి. బి. వైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రప్రభుత్వానికి ఒక అల్టిమేటం పంపుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం సరిగా పరిష్కరించకపోతే దాని వల్ల ఉత్పన్నమయ్యే చర్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసివుంటుందని హెచ్చరించారు.

జాతీయ సమైక్యత ప్రతిబింబించే విద్యావిధానం

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ కౌన్సిల్ డిమాండ్

విజయవాడ. మార్చి 24

ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సంఘ జనరల్ కౌన్సిల్ మార్చి 16, 17 తారీఖుల్లో విజయవాడలో జరిగినప్పుడు ఉపాధ్యాయులకు చెందిన పలు సమస్యలపై, యింకా జాతీయ జీవితంలో పొడమాపుతున్న సమస్యలపై పలు తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించింది.

భాషా సమస్యపై కౌన్సిల్ జనరల్ తీర్మానాన్ని ఆమోదిస్తూ, జాతీయ సమైక్యతకు దోహదమిచ్చే విధంగా భాషా వివాదాన్ని వివిధ పక్షాలతో సంప్రతించి రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఉపాధ్యాయ లోకాన్ని నేడున్న [illegible] నుండి విముక్తి గావించేందుకు. రిట్రెంచిమెంటు పథకాన్ని ఆపుచేయాలని, ఎయిడెడ్ పాఠశాలలన్నీ తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ ఉత్తర్వుపై హైకోర్టు మంజూరు చేసిన "స్టే" ఆర్డర్ల దృష్ట్యా ప్రభుత్వం తన ఉత్తర్వును, హైకోర్టు తుది తీర్పు యిచ్చేంతవరకు ఎవ్వరికీ వర్తించకుండా ఆపుచేయాలని, ఏజెన్సీ ఉపాధ్యాయులపై బనాయించిన కేసులను ఉపసంహరించుకోవాలని, బకాయిలు, ఇంటి అద్దె, కంటింజెన్సీలు నూతనంగా యిచ్చినది. ఎ. మొత్తాలను త్వరితగతిన ఉపాధ్యాయులకు చెల్లించాలని నాన్‌పానల్ టీచర్లను కంటిన్యూ చేయాలనే వివిధతీర్మానాలను కౌన్సిల్ ఆమోదించింది.

కన్నడభాష అధ్యయనం

ఉత్తరప్రదేశ్ పండితులచే

మైసూరు. మార్చి 22

మైసూరు విశ్వవిద్యాలయంలో 10 నెలలపాటు కన్నడ భాషాధ్యయనం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు విద్యార్థులను పంపింది ఇదేసమయంలో వీరు మైసూరు విశ్వవిద్యాలయంలోని పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులకు హిందీ అధ్యాపకులుగా కూడా వుంటారు.

వీరిలో ఒకరు లక్నోకు చెందిన కుమారి [illegible]. మరియొకరు డాక్టరు (కుమారి) మాలతి టాండన్ ఆగ్రాకు చెందినవారు.

భారత భూటాన్ మైత్రి వర్ధిల్లాలి

పారో విమానాశ్రయంలో శ్రీ మురార్జీ ప్రకటన

పారో, మార్చి

భూటాన్ దేశంలో మూడురోజులు పర్యటించడానికి వచ్చిన భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయికి పారో విమానాశ్రయంలో భూటాన్‌రాజు జిగ్మేదోర్జివాంగ్చు భారతీయ ఉద్యోగులు, భూటాన్ ప్రజలు ఘనస్వాగతం యిచ్చారు.

శ్రీ దేశాయి భూటాన్ దేశం [illegible] భారత్ ప్రభుత్వ సహాయంతో నిర్మించబడ్డ తొలి భూటానీస్ విద్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో శ్రీ దేశాయ్ సంభాషించుతూ భారత్ దేశం భూటాన్‌కు గణనీయంగా సహాయపడుతుందని, భూటాన్ ప్రజల మధ్య శతాబ్దాల మైత్రి వర్ధిల్లాలని, ఆకాంక్షించారు.

దక్షిణ వియత్నాంలో వీత్మిన్ల పోరాట పటిమ

ఆరు వారాల్లో లక్ష 50 వేల మంది శత్రు సైనికుల వధ

2200 విమానాలు, 3500 సైనికశకటాలు ధ్వంసం; 233 యుద్ధనౌకల, లాంచీల ముంపు

ఏడువందల గ్రామాల్లోని లక్షా అరవైవేలమంది పౌరుల విముక్తి

పెకింగ్, మార్చి 24

దక్షిణ వియత్నాంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం వీరోచితంగా పోరాడుతున్న వీత్మిన్ దళాలు బ్రహ్మాండమైన విజయాలు సాధిస్తున్నాయి. ఆరువారాల్లో 150000 శత్రు సైన్యాలను హతమార్చాయి.

కకావికలై పోతున్న శత్రుసైన్యాలకు కలిగిన నష్టాల వివరాలను గత మంగళవారంనాడు వీత్నాంగ్‌వారు ఒక ప్రకటన తెలియచేశారు. ఈ ప్రకటనను నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రసారం చేసింది.

ఆ ప్రకటనలో యీ క్రింది విధంగా తెలియచేయబడింది.

మార్చి 16 న నాటికి ముందటి 45 రోజులలో దక్షిణ వియత్నాంలో జాతీయ విముక్తి దళాలు మొత్తం 150000 శత్రు సైన్యాలను హతం చేశాయి. ఈ సైన్యాలలో 45000 అమెరికా, కీలుబొమ్మ సైన్యాలు వున్నాయి. 2200 శత్రువిమానాలు పూర్తిస్థాయి నష్టం గానీ, ధ్వంసం చేయబడటంగానీ జరిగింది. 3500 సైనిక శకటాలు ధ్వంసం చేయబడినాయి. 1750 కవచ వాహనాలు, 300 ఫిరంగులు నాశనం చేయబడినాయి. 233 యుద్ధనౌకలను యుద్ధంలో ఉపయోగించే లాంచీలను ముంచివేయటం గానీ నాశనం చేయడంగానీ జరిగింది. 823 స్థావరాలు స్వాధీనం చేసుకోబడినాయి. 350 వంతెనలు పేల్చివేయబడినాయి. ఆయుధాలు, సామాగ్రి నిల్వచేయబడిన 300 భవనాలు నాశనం చేయబడినాయి. 1,600000 జనాభాగల గ్రామాలు మొత్తం 700 పైగా విముక్తి చేయబడినాయి.

కొండప్రాంతంలోని ప్రజలు సైగాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమాయత్తం అవుతున్నారు.

కీలుబొమ్మ ప్రభుత్వం కుప్పకూలిపోతున్నది. అమెరికా సామ్రాజ్య వాదులు తీవ్రంగా వేరుబడిపోతున్నారు. ముందున్న పోరాటం ఇంకా కష్టంగా వుంటుంది.

ఖేసాన్ పై వీత్మిన్ ఫిరంగి దాడి

సైగాన్, మార్చి 24

దక్షిణ వియత్నాంలోని ఖేసాన్ అమెరికా సైనిక స్థావరంపై నిన్న వీత్మిన్‌లు 625 రౌండ్లు మోర్టార్లు పేల్చినట్లు అమెరికా సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు. వీత్మిన్‌లు రెండురోజులుగా ఈ దాడి చేస్తున్నారట. మందుగుండు గిడ్డంగుల పైనా, సరఫరా మార్గాలపైనా, ఫిరంగి స్థావరాలపైనా కాల్పులు జరిపారని ఈ ప్రకటనలో వుంది.

అయితే ఈ దాడులలో తమకు నష్టం స్వల్పంగామాత్రమే జరిగినట్లు యీ ప్రకటన తెలియజేసింది.

ఇదిలావుండగా దక్షిణ వియత్నాం ప్రభుత్వం విమానాలు నేడు నిస్సైనిక మండల ప్రాంతంలో గల వీత్మిన్ స్థావరాంపై బాంబులువేసినట్లు అమెరికన్లు వెల్లడించారు

[illegible]రికా బాంబుదాడి

హనోయ్, మార్చి 24

[illegible] విమానాలు నేడు ఉత్తర [illegible] రాజధాని హనోయ్‌పై రెండుసార్లు [illegible] చేశాయి. [illegible]దాడి ఉదయం 2 గంటలకు. [illegible]దాడి సాయంత్రం గం 8.30 నిము[illegible] జరిగింది.

కానా రేడియో కేంద్రంపై ఫిరంగిదాడి

సైగాన్, మార్చి 24

[illegible]కు ఉత్తరంగా 240 కిలోమీటర్ల [illegible] వున్న [illegible] నగరం [illegible] స్టేషన్‌ను ఆక్రమించటానికి నేడు [illegible] ప్రయత్నం చేశారని కీలుబొమ్మ ప్రభుత్వ సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు.

వీత్మిన్‌లు 82 మిల్లీమీటర్ల ఫిరంగులతో దాడి జరపారనీ కాని రేడియోస్టేషన్‌కు ఎటువంటి హాని కలిగించలేక పోయారనీ వీరు అంటున్నారు.

[illegible]మందితో [illegible] సముద్రం పాలు

డబ్లిన్ (ఐర్లాండు), మార్చి 24

[illegible] విమాన సంస్థకు చెందిన విమానం ఒకటి నేడు 61 మంది [illegible]తో సముద్రంలో కూలిపోయింది. [illegible] విమానం లండన్ వెళుతున్నది. [illegible] వున్న 61 మందిలోనూ 57 [illegible]కులు, మిగతా 4 గురు [illegible]. [illegible] వారిలో ఎవరైనా బ్రతికి [illegible] దారుణమైన విమానాలు, హెలి[illegible] సముద్ర ప్రాంతమంతా [illegible]

విజయవాడలో రెండు వర్గాలమధ్య గలాటా

8 మందికి స్వల్ప గాయాలు

4 గురి నిర్బంధం

విజయవాడ మార్చి 24

విజయవాడలోని రాయల్ హోటల్ సమీపంలో నేడు రెండువర్గాల వారిమధ్య జరిగిన ఒక ఘర్షణలో ఇరుపక్షాలలోనూ 8 మందికి స్వల్ప గాయాలు తగిలాయి. నలుగురు వ్యక్తులను పోలీసులు నిర్బంధించారు.

నగరంలో మత సామరస్యానికై విజ్ఞప్తి

విజయవాడ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి ప్రకటన

విజయవాడ పట్టణంలో 24.3.68 వ తేదీ సాయంత్రం ముస్లిం, ఆర్. యస్. యస్ కార్యకర్తలకు మధ్య కొట్లాట ఉదంతం చిన్నమేము చాలా విచారిస్తున్నాము. కొట్లాటకు కారకులు ఎవరైనప్పటికి వారిచర్యలను తీవ్రంగానిరసిస్తున్నాము. అని నిన్న (విజయవాడ) రాయల్ హోటల్ సమీపంలో జరిగిన ఘటనలపై విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు తెలియజేశారు.

"విజయవాడ పట్టణంలో గత అనేక సంవత్సరాలుగామతకలహాలకు వ్యతిరేకమైన కమ్యూనిస్టు, కాంగ్రెసుపార్టీలు ప్రధానమైనవి. మతాల పునాదిపై పనిచేసే పార్టీలు చాలా బలహీనమైనవి. అందువల్ల యీ ప్రధానమైన పార్టీలు కలుగజేసుకుంటే యీ పట్టణంలో మతకలహం రాకుండా సర్దుబాటు చేయటం సుసాధ్యం. ఐనప్పటికీ తలవని తలంపుగా జరిగిన యీ సంఘటన కొంత నష్టానికి దారి తీయవచ్చును.

"ఏమైనప్పటికీ దేశ సమైక్యతకూ, పురోభివృద్ధికీ అంతరాయమైన ఈ మత విభేదాలను అదుపుచేసేందుకు మా సర్వశక్తులను వినియోగిస్తామని పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున మేము ప్రకటిస్తున్నాము. అలానే యీ మత విభేదాలు సర్దుబాటు చేసే కార్యక్రమం పట్టణంలోని అన్నిరాజకీయ పార్టీలు, పుర ప్రముఖులు ప్రభుత్వ అధికార్లు, పోలీసు అధికార్లు తగినచర్యలు తీసుకొనేందుకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

యీ సమస్యను సామరస్య ధోరణితో పరిష్కారం చేసుకోవలసిందిగాను, ఎవ్వరు రెచ్చిపోకుండా అదుపులో వుండవలసిందిగానూ ముస్లిం - ఆర్. యస్. యస్. కార్యకర్తలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

తమను 25 మంది దళ్ సభ్యులు బలపరుస్తున్నారట

యు. పి. కాంగ్రెస్ కార్యదర్శి వెల్లడి

లక్నో, మార్చి 24

సంయుక్త విధాయక్ దళ్‌కు చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన 25 మంది శాసన సభ్యులు, కాంగ్రెస్ ను బలపరచగలమని స్పీకర్‌కు వ్రాశారని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మీరమణ్ ఆచార్య నేడు పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ చెప్పారు.

రెండు మూడు రోజుల్లో తమను బలపరిచే వారితో సహా కాంగ్రెస్ పార్టీ బలం 230 కి పెరగగలదని ఆయన చెప్పారు.

కర్నూలులో ఒక యింటినుండి రెండు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకొని 5 గురు వ్యక్తులను నిర్బంధించారని తెలుస్తోంది.

ఇజ్రాయిల్ జోర్డాన్ల మధ్య తిరిగి కాల్పులు

టెల్అవీవ్ మార్చి 24

ఇజ్రాయిల్, జోర్డాన్ సైనిక బలగాల మధ్య తిరిగినేడు ఫిరంగికాల్పులు జరిగాయి గత గురువారంనాడు జోర్డాన్‌పై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడిజరిపిన అనంతరం ఉభయ సైన్యాలమధ్య కాల్పులు జరగటం ఇది నాల్గవసారి.

భారత కాలమాన ప్రకారం ఉదయం గం 6.40 నిముషాలకు ఈ కాల్పులు బేసిన్ లోయదగ్గర ప్రారంభమయ్యాయి.

పోరాటం కొనసాగుతున్నట్లు ఇజ్రాయిల్ సైన్యాధికారులు వెల్లడించారు.

ఐరాస, వాణిజ్య అభివృద్ధి మహాసభ పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 24

రేపురాత్రితో ముగియవలసిన ఐ.రా.స. వాణిజ్య- అభివృద్ధి మహాసభ నేడుమరో 24 గంటలపాటు పొడిగించబడింది.

ఈరోజుసాయంత్రం జరిగినవిస్తృతసమావేశంలో యీ నిర్ణయం చేశారు.

భారత్ చే ముసాయిదాతీర్మానం ప్రతిపాదన

ఐరాస వాణిజ్య మహాసభ కార్యక్రమంపై

న్యూఢిల్లీ మార్చి 24

ఐరాస వాణిజ్య అభివృద్ధి మహాసభ మరింత సమర్థవంతంగా పనిచేసే కోసం తాను రేపు ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు భారతదేశంనేడు మహాసభ [illegible] వెల్లడించింది.

అయితే ఈ తీర్మానం ప్రవేశ పెట్టటాన్ని నార్వే, ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర అభివృద్ధి చెందిన దేశాలవారు వ్యతిరేకించారు. మహాసభ ముగియనున్న సందర్భంగా ఈ తీర్మానాన్ని ఆమోదించటం సాధ్యంకాదనీ, తాముతమ ప్రభుత్వాలతో సంప్రదించటానికి తగిన వ్యవధి లేదనీ వీరు వాదించారు.

అయితే యుగోస్లావియా ప్రతినిధి మాత్రం భారతదేశం ప్రతిపాదనను బలపర్చారు.

ప్రతిపాదనను ప్రవేశపెడుతూ భారత ప్రతినిధివర్గ ఉపనాయకుడు శ్రీ కె. బి. లాల్ ఈ ముసాయిదా తీర్మానాన్నివర్తమాన దేశాలు ఇంకా అంగీకరించలేదని వెల్లడించారు.

తమ ప్రభుత్వం, అలాగే వర్ధమాన దేశాల ప్రభుత్వాలు మహాసభ పనితనాన్ని మెరుగు పర్చటం కోసం నెలల తరబడి ఆలోచిస్తున్నవనీ, మహాసభలో లోపించిన దానిని సాధించటానికి ఈ తీర్మానం ప్రయత్నిస్తుందని శ్రీ లాల్ చెప్పారు.

ఆశాజనకమైన నిర్ణయాలతో మహాసభ ముగింపు కావాలనీ, అందుకోసమే ఈ తీర్మానం ప్రవేశపెట్టదలుచుకున్నదనీ ఆయన అన్నారు.

మహాసభ ప్రకటించిన కార్యక్రమం ప్రకారం రేపు ముగియనున్న దానికి కొంత ముందు ప్రశ్నించగా ఇంతవరకు ఎటువంటి నిర్ణయమూ జరుగలేదని శ్రీ లాల్ అన్నారు.

వాణిజ్యనౌకల విషయమై రెండు విధానాల ఆమోదం

తమ స్వదేశ వాణిజ్య నౌకాబలాలని పెంపొందించుకోవటానికి సహకారం అందించవలసిందిగా వర్ధమానదేశాలు చేసిన విజ్ఞప్తిపట్ల అభివృద్ధిచెందిన దేశాలు 'సానుభూతి పూర్వక వైఖరి' అవలంబించాలని మహాసభనేడు తీర్మానించింది.

గుంటూరు పట్టణ మున్సిపల్ కార్మిక మహాసభ ప్రారంభం

గుంటూరు, మార్చి 24

గుంటూరు పట్టణ మునిసిపల్ కార్మికుల యూనియన్ 9వ మహాసభ ఈరోజు సాయంత్రం 4గంటలకు ఇక్కడి ఆంధ్రదేశ్ బి. యస్. టి డి. కార్మికుల యూనియన్ కార్యాలయంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయింది.

శ్రీ పి. చిన్నముని, శ్రీ మాలకల చెంచు, వినుకొండ ప్రకాశం, అధ్యక్షవర్గంగా సభను నిర్వహిస్తున్నారు.

రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రౌతు నాగయ్య; మున్సిపల్ కార్మికుల యూనియన్ వర్ధిల్లాలి కార్మికుల కోర్కెలు వర్ధిల్లాలి అన్న నినాదాల మధ్య యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఏ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య మహాసభను ప్రారంభించారు.

కార్యదర్శి నివేదిక అనంతరం రేపు ఉదయం 11 గంటలకు సభ వాయిదా పడింది.

భీమవరంమున్సిపల్ కార్మికుల సమ్మె

నేటినుండి ప్రారంభం

భీమవరం మార్చి 24

భీమవరం మున్సిపాలిటీకి చెందిన 150 మంది కార్మికులు రేపటినుండి సమ్మె ప్రారంభించ నున్నారు.

మున్సిపాలిటీలో కార్మికులకు అమలు పరచవలసిన కనీస హక్కులనుగూడా అధికారులు అమలు పరచనందుకు నిరసనగా యీ సమ్మె సంకల్పించారు. సమ్మె అనివార్యమైన పరిస్థితికి అధికారులే బాధ్యులని వారు తెలియజేస్తున్నారు.

1967 జూలై నెలలో కౌన్సిల్‌వారు అంగీకరించి తీర్మానం చేసి, రు. 17 వేలు పెట్టి కొన్ని కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు తుండ్లు యింతవరకూ పనిముట్లు కూడా కార్మికులకు సరఫరా చేయటంలేదు. విన్నవించుకొన్నా అధికారులు పట్టించుకొవటం లేదు. కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు యూనియన్‌ల ఆధ్వర్యాన యీసమ్మె జరుగనున్నది.

1962 ప్రభుత్వ జి. వో. ప్రకారం మున్సిపల్ కార్మికులకు పై వస్తువులు అందచేయవలసివుంది.

విజయవాడహోటల్ రేట్లపై ఆందోళన

రెండు వందలమంది యువజన విద్యార్థి కార్యకర్తల ప్రదర్శన: వారంరోజుల కార్యక్రమం ప్రారంభం

విజయవాడ మార్చి 24

విజయవాడలో హోటల్ ధరలను తగ్గించాలని డిమాండ్‌చేస్తూ పట్టణ విద్యార్థి యువజన సంఘాలు చేపటిన 'ఆందోళన వారం' తొలిరోజున నేడు పట్టణంలో విద్యార్థులూ యువకులూ మూడు జట్లుగా హోటళ్ళముందు ప్రదర్శనలను జరిపారు.

ఉదయం సాయంత్రం కూడా జరిగిన విద్యార్థి ప్రదర్శనలో జట్టుకు 60 మంది చొప్పున మూడు జట్లలో దాదాపు200 మంది పాల్గొన్నారు. నగరం వివిధ ప్రాంతాలలోనూ ఉన్న హోటళ్ళ ముందు విద్యార్థులు నినాదాలిస్తూ ప్రదర్శనలు జరిపారు.

అంతేగాక రోడ్ల కూడళ్ళ వద్ద సమావేశాలు జరిపి ఈ సమస్యను గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రసంగాలు చేశారు.

విద్యార్థుల యువకుల ఈ ఆదర్శ ప్రదర్శన మూలంగా వన్ టౌన్‌లో రెండు నిజాం హోటళ్ళవారు తమ హోటళ్ళలో ధరలు తగ్గిస్తున్నామని ప్రదర్శకుల ముందే ప్రకటించారు.

ఉదయం జరిగిన ప్రదర్శనలో సిటీ యూత్ లీగ్, సిటీ స్టూడెంట్స్ యూనియన్‌లు పాల్గొన్నాయి. సాయంత్రపు ప్రదర్శనలో పట్టణ యువజనసంఘం పట్టణవిద్యార్థి ఫెడరేషన్, సిటీ యూత్‌లీగ్, సిటీస్టూడెంట్స్ యూనియన్‌లుసంయుక్తంగా రెండుదళాలుగా పాల్గొన్నాయి.

ఉదయం ప్రదర్శనకు శ్రీయుతులు చంద్రశేఖరరావు, నాగేశ్వరరావు నాయకత్వం వహించారు, సాయంత్రం ప్రదర్శనకు వారితోపాటు శ్రీ గోసుల గంగులు నాయకత్వం వహించారు.

వీధిమొగ సమావేశాల్లో శ్రీ యుతులు జి. రాధాకృష్ణమూర్తి, మస్తాన్, గోవిందరాజులు ప్రసంగించారు.

విద్యార్థుల కృషి పౌరుల్ని ఆకర్షించ చేసింది'

ఈ ఆందోళనా కార్యక్రమం నేటినుండి వారంరోజులపాటు కొనసాగుతుందని ప్రదర్శనల నాయకులు తెలియజేశారు.

విశాఖతహసీల్దార్ శ్రీ అడాల్ఫ్ అరెస్టు

భార్యను హత్యచేశాడన్న అనుమానంపై

విశాఖపట్టణం, మార్చి 24

తన భార్య శ్రీమతి పద్మను హత్య చేశాడన్న అనుమానంపై స్థానిక భూమి స్వాధీన తహశీల్దార్ శ్రీ అడాల్ఫ్‌ను పోలీసులు నేడిక్కడ అరెస్టు చేశారు.

నోటినిండ గుడ్డలు కుక్కబడివున్న శ్రీమతి పద్మ భౌతికకాయం నిన్న ఆమె పడక గదిలో కనుగొనబడింది.

హైదరాబాదునుండి రప్పించబడినరెండు పోలీసు కుక్కలు నేటిఉదయం పరిశోధన జరిపాయి. ఒక కుక్క యింటంతటినీ వాసనచూసి శ్రీ అడాల్ఫ్ దగ్గరే కూర్చోగా రెండవ కుక్క కె.జి. హాస్పటల్ వరకువెళ్ళి తిరిగివచ్చి శ్రీ అడాల్ఫ్ ప్రక్కనకూర్చుంది.

నేపాల్ లో ఆదర్శ పాఠశాలలు

ఖాట్మండు, మార్చి 24

నేపాల్ ప్రభుత్వం వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 10 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను తెరుస్తుంది.

ఇందులో కొత్తపద్ధతులద్వారావిద్యార్థులకు బోధన జరుగటమేకాక ఉపాధ్యాయుల శిక్షణకుకూడా ఇవి ఉపయోగపడతాయి.

ఆర్.ఎస్.ఎస్. కార్యదర్శిగా తిరిగి బాలాసాహెబ్

నాగపూర్, మార్చి 24

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎమ్ డి. దియోరెస్ (బాలాసాహెబ్) నేడిక్కడ ఏకగ్రీవంగా తిరిగిఎన్నికయ్యారు. ఈయన ఈ పదవిలో 3 సంవత్సరాలకాలం ఉంటారు. ఇక్కడ జరుగుతున్న అఖిలభారత ప్రతినిధిసభలో ఈఎన్నిక జరిగింది.

'మేనక' రాకెట్ ప్రయోగం

తుంబా ప్రయోగకేంద్రంనుండి

తిరువనంతపురం, మార్చి 24

భారతదేశం తయారుచేసిన "మేనక" రాకెట్‌ను తుంబా రాకెట్ ప్రయోగకేంద్రం నుండి నేడు విజయవంతంగా ప్రయోగించారు.

ఇది భారతదేశం తయారు చేసిన రెండవ రాకెట్ మొదటిది రోహిణి గత నవంబర్‌లో ప్రయోగించిన విషయం పాఠకులకు విదితమే.

విజయవాడలయన్స్ క్లబ్ వార్షికోత్సవం

పద్మశ్రీ రామారావు ముఖ్య అతిథిగా

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 24

విజయవాడ లయన్స్ క్లబ్ 9 వ వార్షికోత్సవం నేడు స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో జరిగింది. పద్మశ్రీ ఎన్. టి. రామారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీయుతులు మణి (అధ్యక్షులు) చిరంజీవిరావు (కార్యదర్శి) సుబ్బారావు డిప్యూటీ డిస్ట్రిక్ట్‌గవర్నర్, భోగారావు (కౌన్సిల్ చెర్‌మెన్) వేదికనలంకరించారు. ముఖ్య అతిథి పరిచయం చేసిన అనంతరం శ్రీ రామారావు ప్రసంగిస్తూ సాంఘిక శ్రేయస్సే కళాలక్ష్మి అని పేర్కొన్నారు. తనకుఅందించిన గౌరవానికి కృతజ్ఞతలు చెప్పారు. అధ్యక్షులు సావనీరును విడుదల చేశారు. కార్యదర్శి రిపోర్టు నిచ్చారు. విజయవాడ లయన్స్ క్లబ్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

కొత్తగా సాంకేతిక విద్యాసంస్థల ఏర్పాటుకు స్వస్తి

—కేంద్ర విద్యామంత్రి ప్రకటన

చండీఘర్, మార్చి 25

ప్రస్తుతం దేశంలోవున్న సాంకేతిక విద్యాసంస్థలకు తగినంత సిబ్బందిని నియమించేంతవరకు నూతన సంస్థలు నెలకొల్పరాదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ నిన్న ఇక్కడ సూచించారు.

భౌతిక లక్ష్యాలకు చేరడాన్నివిడనాడవలసిన దశకు చేరామని, నైపుణ్యం, స్థాయిని సంపాదించడం ప్రారంభం కావలసివుందని అన్నారు.

ఇక్కడ ఇంజనీరింగ్ అధ్యాపకుల విద్యా విషయక సభలో ప్రసంగిస్తూ డాక్టర్ సేన్ పై విధంగా చెప్పారు.

ఇటీవల కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ జరిపిన పరిశీలన ప్రకారం సాంకేతిక కళాశాలలో దాదాపు 40 శాతం, పాలిటెక్నిక్ కళాశాలల్లో 30శాతం సిబ్బంది కొరతవున్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. నూతనంగా నెలకొల్పిన సంస్థల్లో ఈ కొరత 60 నుండి 70 శాతం వరకు వుందన్నారు.

కాబట్టి ప్రస్తుతం వున్న సంస్థలను సంఘటిత పరచవలసిన్నది ప్రాథమిక ప్రాముఖ్యతగల విషయమని తన అభిప్రాయంగా చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిని మెరుగు పరచడానికి భవిష్యత్తుకు తగినంతమంది అధ్యాపకులను తయారుచేయడానికి ఒకేవ్యూహం చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన సూచించారు.

1951 లో కేంద్రప్రభుత్వం ప్రారంభించిన సాంకేతిక అధ్యాపకుల శిక్షణా కార్యక్రమాన్ని విస్తరింప జేయాలన్నారు.

వివిధ విద్యాసంబంధమైన సమస్యలను, బోధనా పద్ధతిని, పాఠ్యపుస్తకాలు, పరీక్షలు తదితర విషయాలను చర్చించేందుకు వివిధ సంస్థల అధ్యాపకులు అప్పుడప్పుడు సమావేశమౌతుండాలన్నారు.

భూములకు తక్కువ ఖరీదుకో విద్యుత్ సరఫరా

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఆకాంక్ష

హైదరాబాదు, మార్చి 24

వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలపై అన్ని విధాలైన పన్నుల్నీ రద్దుపరచాలని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ అన్నారు.

భూములకు విద్యుత్‌ను తక్కువ ఖరీదులకు సరఫరా చేయనందుకు ఆయనవిద్యుత్ శాఖను విమర్శించారు.

ఆయన విస్తృత వ్యవసాయ డిస్ట్రిక్ట్ కార్యక్రమంపై మూడురోజుల సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా అన్నారు.

వ్యవసాయం విషయంలో ప్రభుత్వం తీసుకొనే చర్యలు వ్యవసాయ ఉత్పత్తి పెంచేదిగా ఉండాలిగాని తద్విరుద్ధంగా ఉండరాదని ఆయన అన్నారు.

దేశంలో నీటి వినియోగం విషయంలో చాలా అవకతవకలున్నాయనీ ఈ విషయం పై సమగ్రమైన అధ్యయనం కొనసాగాల్సి వున్నదని ఆయన వాదించారు.

రాష్ట్ర సంక్షేమ నిధి లాటరీ 'డ్రా'

హైదరాబాదు, మార్చి 24

ఆంధ్రప్రభుత్వం నిర్వహించిన సంక్షేమ నిధి లాటరీలో సికింద్రాబాదు వాస్తవ్యులు శ్రీ జి నారాయణరావుకు రు. 25 వేల ప్రథమ బహుమతి లభించింది.

నేడిక్కడ నిజాంకళాశాల ఆవరణలో జరిపిన 'డ్రా'కు ప్రధాన అతిథిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు.

పరిపాలనా బాధ్యతలను అన్ని పార్టీలుపంచుకోవాలి

బీహార్ ఐక్యసంఘటన ఉపసంఘం నిర్ణయం

పాట్నా, మార్చి 24

శ్రీ భోలాప్రసాద్‌శాస్త్రి ముఖ్యమంత్రిగా వున్న మంత్రివర్గాన్ని బలపరచటమేగాక సాధ్యమైనంత త్వరలో ఐక్యసంఘటనలోని అన్నిపార్టీలు మంత్రివర్గంలో చేరాలని బీహార్ ఐక్యసంఘటన విధాన నిర్ణాయక ఉపసంఘం నిర్ణయించింది.

ఉపసంఘం నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది. ఐక్య సంఘటనలోని పార్టీలన్నీ పరిపాలనా బాధ్యతలను పంచుకోవాలని నిర్ణయించింది.

మంత్రివర్గంలో చేరరాదని ఎస్.ఎస్.పి: పి. యస్. పి. ల అధిష్ఠాన వర్గం నిర్ణయించినందున ఆ పార్టీలు తక్షణం మంత్రివర్గంలో చేరడంలేదు. బీహారులోని ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా వారి విధానాన్ని పునఃపరిశీలించవచ్చు.

విస్తృత ప్రాతిపదికగల ప్రభుత్వాన్ని రూపొందించేందుకు ఐక్య సంఘటనలోని అన్ని పార్టీలు మంత్రి వర్గంలో చేరాలని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్రంలో ఐక్యసంఘటన మద్దతుగల ప్రభుత్వం గాక, ఐక్యసంఘటన ప్రభుత్వం అవసరమని పండిట్ హరినాథ్‌మిశ్రా (లోక్ తాంత్రిక్ దళ్) చెప్పారు.

ఈ సమావేశం మాజీ ఇరిగేషన్ మంత్రి శ్రీ దీప్ నారాయణ్‌సిన్హా ఇంటి వద్ద జరిగింది. శ్రీ సిన్హా ఇటీవల లోక్ తాంత్రిక్ దళ్‌లో చేరారు. ముఖ్యమంత్రి శ్రీ పాశ్వాన్ కూడా సమావేశానికి హాజరయ్యారు.

యుగోస్లావియా నుండి ఆయిల్ టాంకర్ల కొనుగోలు

న్యూఢిల్లీ, మార్చి 24

రెండు ఆయిల్ టాంకర్లు, మూడు సరకుల ఓడలు నిర్మించవలసిందిగా భారత ప్రభుత్వం యుగోస్లావియాకు ఆర్డరు చేసింది.

త్వరలోనే మరికొన్ని టాంకర్లు, సరకుల ఓడలు నిర్మించవలసిందిగా యుగోస్లావియాకు ఆర్డరు యివ్వనున్నట్లు భావించబడుతోంది. ఇదే విషయంలో మరికొన్ని దేశాలతోకూడా సంప్రతిస్తారు.

మాంఘీర్ జిల్లాలో మృతుల సంఖ్య 21 కి పెరుగుదల

వడగళ్ళ వానలో

మాంఘీర్, మార్చి 24

మాంఘీర్‌జిల్లాలో గత బుధవారంనాడు సంభవించిన వడగళ్ళవాన ఫలితంగా మృతి చెందినవారి సంఖ్య 21 కి పెరిగినట్లు నేడిక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

లోగడ వచ్చిన వార్తల ప్రకారం 20 మంది మృతి చెందారు. 150 మందికి పైగా గాయపడ్డారు. తాజా సమాచారం ప్రకారం గాయపడిన వారు కొన్ని వందలు వున్నారు.

అలినగర్‌లోని ధార్‌సుకి గ్రామంలో ఈ వాన ఫలితంగా ఒకమామిడివృక్షం వ్రేళ్ళతో సహా విరిగిపడటంతో ఒక స్త్రీ మరణించింది. మరో బాలిక తీవ్రంగా గాయపడింది.

ఈ వర్షం ఫలితంగా పొలాలలోని రబీ పంట కుప్పలు కొట్టుకపోయాయి.

సికింద్రాబాద్‌లో ఒక కార్మికుడిని చిలకలగూడ రైల్వే బ్రిడ్జివద్ద ఎవరో కత్తిపెట్టి పొడిచారని సికింద్రాబాద్ వార్త.

శ్రీ రంగా సోవియట్ వ్యతిరేకత

పశ్చిమాసియా పట్ల భారత ప్రభుత్వ విధానంపై నిందలు

న్యూయార్క్, మార్చి 24

పశ్చిమాసియా విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ వైఖరి సోవియట్ ప్రభుత్వానికి లొంగిపోవటమేనని ఆరోపిస్తూ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ రంగా పంపిన లేఖ ఒకటి నేటి న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ప్రచురితమైంది.

ఆయన ఆ లేఖలో ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌నువిమర్శిస్తూరాశారు. ఎవరో కొందరు మహ్మదీయులు, ప్రభుత్వ మిత్రులు తప్ప మిగిలిన భారత ప్రజలంతా ఇజ్రాయిల్ పొందిన విజయాలకు, వారి స్వాతంత్ర్యానికి ఆశ్చర్యపోతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఢిల్లీలో జరుగుతున్న ఐరాస వాణిజ్యం, అభివృద్ధి మహాసభను గూర్చి ఉటంకిస్తూ శతాబ్దాలుగా సంపన్న దేశాలుగా ఉంటున్న రాజ్యాలు పేదదేశాలకు లాభంచేకూరుస్తాయని ఆశించటం కష్టం అన్నారు.

క్యూబాలో మరో 17 మంది ప్రభుత్వ వ్యతిరేకుల అరెస్టు

హవానా, మార్చి 24

కాస్ట్రో వ్యతిరేక వ్యాపారస్థులను ఏరివేయడంలో భాగంగా క్యూబా ప్రభుత్వం మరో 17 మందిని అరెస్టు చేసింది. అరెస్టు అయిన వారిలో అత్యధికులు [illegible] వ్యాపారులు. వీరు చట్టవిరుద్ధ కొనటం, అమ్మడం చేస్తున్నారని డిజైన్ చేశారు.

పెట్టుబడిదారీ అనుకూల, ప్రభుత్వ వ్యతిరేక శక్తులనుఏరివేయటం 10రోజులక్రితం, దాదాపు 5 వేల చిన్నవ్యాపార కేంద్రాలను జాతీయంచేయటంతో ప్రారంభమయింది.

ఇల్లెందు కాలరీస్ ఆపరేటర్లచే సమ్మె నోటీసు

కొత్తగూడెం, మార్చి 25

సింగరేణి కాలరీస్‌కు చెందిన ఇల్లెందు కాలరీస్‌లోని మెషిన్ మైనింగ్ ఆపరేటర్లు, షాట్‌పిట్ కేబుల్‌మెన్‌లు ఏప్రిల్ 10 నుండి సమ్మె చేయనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఇల్లెందు శాఖ కార్యదర్శి శ్రీ టి. సి. విలియం ఇటీవల సమ్మె నోటీసు జారీచేశారు. సమ్మె నోటీసుకు గల కారణాలు ఇలా వున్నవి.

మూడుషిఫ్టులలోను పనిచేయడానికి తగినంత మంది ఆపరేటర్‌లు వున్నప్పటికి వారి వద్ద తగినంత సామాగ్రి లేవన్న సాకుతో ఇల్లెందుకాలరీస్‌లోని మెషిన్ మైనింగ్ ఆపరేటర్‌లను, షాట్ పిట్ కేబుల్ మెన్‌లను 2 యంత్రాలను నడపమని యజమానులు కోరారు, ఈవిషయమై యాజమాన్యం వద్దకు యూనియన్ రాయబారం వెళ్లింది, అయితే ప్రయత్నం వృథా అయింది, పై కారణంపై కార్మికులను లేఆఫ్ చేస్తున్నది.

యూనియన్ డిమాండ్‌లో ఇలా వున్నవి.

1. షిఫ్టులో 2 యంత్రాలను నడుపమని మెషిన్ మైనింగ్ ఆపరేటర్‌లను, కేబుల్ మెన్‌ను కోరరాదు.
2. యాజమాన్యం బలవంతాన కార్మికులను లే ఆఫ్ చేయరాదు.

ఆంధ్రప్రదేశ్ పురపాలక మండలి అధ్యక్షుడుగా హనుమయ్య

హైదరాబాద్, మార్చి 24

ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘ అధ్యక్షుల మండలికి అధ్యక్షులుగా శ్రీ సి హెచ్. హనుమయ్య (ఎమ్. ఎల్. ఏ.) నేడిక్కడ ఎన్నికయ్యారు.

రాష్ట్ర పురపాలకసంఘ అధ్యక్షుల సమావేశం నేడిక్కడ జరిగింది. హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ శ్రీ కొండారెడ్డి పురపాలకసంఘాల పాలన రాజకీయాలకు అతీతంగా వుండాలన్నారు.

కలకత్తా, మార్చి 24

బెంగాల్ శాసన సభలో నూతనంగా ఏర్పడిన 'లోక్‌దళ్' పార్టీకి అధ్యక్షుడుగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేడు ఇక్కడ ఎన్నికయ్యారు.

ప్రొ హుమాయూన్ కబీర్ ఉపాధ్యక్షుడుగాను, దండీపాధ్యాయ కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు.

ఏజెంట్లు కావలెను

ప్రసిద్ధి చెందిన 'ఎస్కార్ట్' ఆల్‌వేవ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు అమ్ముటకు 35% కమిషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను.

సాంపిల్ ట్రాన్సిస్టరు కొరకు వ్రాయండి.

Manager (VAV-55),
P. O. Box 1115 DELHI-6

రు. 700 లు సంపాదించండి

రు 125/-ల ఖరీదుగల 'టోక్యో' పెలికింగ్. ట్రాన్సిస్టరు అమ్మి నెలకు రు. 700-లు ఆపైన సంపాదించండి. సాంపిల్ ట్రాన్సిస్టరు మరియు ఉచిత వివరములకు వ్రాయండి.

The Manager (V A - 68)
P. Box 1307. DELHI - 6

వాయిదాపద్ధతిపై ట్రాన్సిస్టరు

జపాన్ మోడల్. ఆల్ వేవ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు రు. 10/- నెలవారీ వాయిదా పద్ధతిపై పొందండి.

PRINCE TRADERS (VA)
P. B. N. 1406 , DELHI-6

సవరణ ప్రకటన

13.3.68 వ తేదీ విశాలాంధ్రలోని మా ప్రకటన పురస్కరించుకొని తెలియజేయునది ఏమనగా, మాచే తీసుకొనబడు టెండర్లు గడువు 21.3.68వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు బదులు 30.3.68 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు మార్చబడ్డమైనది

జి వెంకట్రావు
కార్యదర్శి
సామర్లకోట. మున్సిపాలిటీ
23-3-1968.

ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా, రాజమండ్రి తాలూకా ములకల లంక గ్రామస్థులున్నూ, ప్రస్తుతం మద్రాసు వాస్తవ్యులు అయిన బోలినరాజు సత్యం కుమార్తె వెంకటరత్నం తెలియజేయునది: మా జాయింటు కుటుంబమునకు మా తండ్రి రాజున్నూ వెంకటరత్నం అను నేనున్నూ, నా సోదరులు రామారావు, సుబ్బారావు, విశ్వనాధం సభ్యులము. ములకలలంకలోని మా జాయింటు కుటుంబాస్తి విక్రయించి యింటుకు కుటుంబ క్షేమ్యార్థం మైసూరురాష్ట్రంలో తుంగభద్రలోని గంగావతి తాలూకా శ్రీరామ నగరంలో య 10.00 ల భూమిని కొని క్రయ దస్తావేజు వ్రాయించినాము. సదరాస్తిలో నాకు 1/5 వాటాహక్కుగలదు. నేను మద్రాసులో వుంటున్న సావకాశం తీసుకొని నన్ను దగా పర్చు దురుద్దేశ్యంతో నా తండ్రికి ముఖ్యంగా అనిక్రయదార్లకు చెప్పి దగాపరచి నా తండ్రి నా సోదరులు క్రియదార్లను మభ్యపరచి నట్లుగా కలసి రు 63,000/- లకు అన్యాక్రియ చేసి రిజిష్టరు చేయించి యున్నట్లు యిటీవల తెలిసినది. నా వాటా 1/5 వంతును సదరు క్రయం ఏ విధంగాను భంగింపదనిన్నీ, నావాటా ఆస్తిని వదలకుండా మున్నూ రాబట్టు కొనుటకు అందరిపైన తగు చర్యలు జరుపనున్నానని క్రయదార్లకు మా బంధువులకు యితరులకు యిందు మూలముగా తెలియపర్చట మైనది.

పి. వెంకటరత్నం
రాజా అన్నామలైపురం.
Door No 39 రామకృష్ణ మఠంరోడ్డు
మద్రాసు - 28.

ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు

హైదరాబాద్‌లో మార్చి 25 న ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశంగారి విగ్రహావిష్కరణ జరుగుతుంది ఆ సందర్భంలో జనసంబంధ శాఖ పంపిన ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం.

వి. సం॥

శ్రీ టంగుటూరి ప్రకాశంగారు గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా కనపర్తి గ్రామములో 1872 ఆగస్టు 23వ తేదీన జన్మించారు. ఆయన తండ్రి శ్రీ గోపా కృష్ణయ్య గ్రామ కరిణీగా ఉండేవారు. వారు స్థితిపరులు కారు. 1884 లో ఆయన మరణించడంతో పిల్లలసంరక్షణ భారం ప్రకాశంగారి తల్లిపైబడింది. ప్రకాశంగారి ప్రారంభ విద్య ఎల్లూరు, నాయుడుపేట ఒంగోలు రాజమండ్రిలో సాగింది. ఆయన చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. చిన్నతనంలో నాటకాలంటే చాల ఆసక్తి చూపేవారు. కుస్తీలు పట్టడంలో కూడా ఎంతో ఆసక్తి ప్రదర్శించేవారు.

శ్రీ ప్రకాశం, మద్రాసు న్యాయ కళాశాల నుంచి రెండవ గ్రేడ్ ప్లీడరు డిప్లొమా పొంది న్యాయవాదవృత్తిని చేపట్టారు. ప్రారంభంలో ఒంగోలులో ప్రాక్టీసు పెట్టారు కాని తర్వాత ఈ వృత్తిలో ఇతోధికం అవకాశాలు ఉండే రాజమండ్రికి తమ కార్యస్థానాన్ని మార్చారు. తమ 29వ యేటనే ఆయన రాజమండ్రి పురపాలకసంఘానికి అధ్యక్షులయ్యారు. పౌర వ్యవహారాలను ఎంతో దక్షతతో నిర్వహించారు

జాతీయోద్యమం పట్ల ఆకర్షణ

న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం శ్రీ ప్రకాశం 1904 లో ఇంగ్లాండు వెళ్ళారు న్యాయశాస్త్ర పరీక్షలో విశేష ప్రతిభతో ఉత్తీర్ణులై స్వదేశానికి తిరిగివచ్చి మద్రాసులో ప్రాక్టీసు సాగించారు. కొద్ది కాలంలోనే గొప్ప న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నారు. బాగా ధనార్జన చేశారు. అయితే న్యాయమూర్తుల దయనీయ స్థితివల్ల, దోపిడీ విధానాలవల్ల దేశమంతటా నెలకొని వున్న దుర్భర పరిస్థితులను సహించలేక పోయారు. కార్యరంగంలోనికి ప్రవేశించడానికి సంసిద్ధులయ్యారు. అప్పటికి సాగుతున్న జాతీయోద్యమం ఆయనను ఆకర్షించింది.

ఈ శతాబ్ది ముప్పయి ప్రారంభంలో గాంధీజీ బహిష్కరణోద్యమం ప్రారంభించారు. ఆయన పిలుపునందుకుని దేశమంతటా దేశభక్తులైన అనేకమంది న్యాయవాదులు తమ వృత్తి త్యజించి, ఉద్యమానికి అంకితులయ్యారు. 1921 లో ప్రకాశం న్యాయవాద వృత్తిని విడిచిపెట్టి ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యోద్యమానికి సారథ్యం వహించారు.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి

శ్రీ ప్రకాశం 1921లో ఆంధ్రప్రాంతీయ కాంగ్రెసు సంఘం అధ్యక్ష పీఠాన్ని అలంకరించారు. పదమూడు సంవత్సరాలకు పైగా ఆయన యీ పదవి నిర్వహించారు దీనివల్ల ఆంధ్రదేశంలో అనేక ఉద్యమాలకు, ముఖ్యంగా 1928 లో సైమన్ కమిషన్ బహిష్కరణోద్యమం, 1930-31 లో ఉప్పు సత్యాగ్రహోద్యమాలకు - ముందు నిలిచి ఆంధ్రజనులను నడిపించే అవకాశం ఆయనకు లభించింది. మద్రాసులో పోలీసులకు ఎదురు రొమ్మొడ్డి నిలిచిన వీరసాహస గాథ సర్వజన విదితమే.

స్వరాజ్య సంపాదకుడుగా....

ప్రకాశం పంతులుగారిలోని రాజకీయ వ్యక్తిత్వంకన్న పాత్రికేయ ప్రతిభే బహుశా ఈ కాలం మన హృదయాలమీద ముద్రితమై నిలిచిపోయిందేమో. "స్వరాజ్య" పత్రిక ఆగిపోకుండా అనేక సంవత్సరాలపాటు వస్తూ ఉండడానికి ఆయన చేసిన త్యాగాలు పత్రికా ప్రపంచచరిత్రలోనే అపూర్వాలు. దక్షిణాదిన గాంధీజీ కార్యక్రమాలకు, ఉద్యమాలకు నిరంతరం ప్రోత్సాహాన్ని సేవలను ఇవ్వడానికే ఆదిలో యీ దినపత్రిక ప్రారంభించబడింది 1921 అక్టోబరు 26 వ తేదీన యీ పత్రిక తొలి సంచిక ప్రజల ముందు కొచ్చింది.

వచ్చిన కొద్దికాలానికే దీని సర్క్యులేషన్ విశేషంగా పెరిగిపోయింది. పెరిగిపోవడమేకాదు. దీనిని తెలుగులోనూ తమిళంలోనూ ప్రచురించాల్సి వచ్చింది కూడా. స్వరాజ్య పత్రిక దక్షిణ భారతావనిలో పన్నెండేళ్ళపాటు ప్రజా హృదయాలను దోచుకుని అప్రతిహతంగా విరాజిల్లింది. ఈ కాలంలో ఇది సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సమస్యలూ దక్షిణ దేశం స్వాతంత్ర్య సమర పోరాట చరిత్రలో సముజ్జ్వలమైన ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించాయి.

1937-39లో రాజాజీ మంత్రి వర్గంలో తొలిసారిగా ప్రకాశం పంతులు ప్రవేశించి, రెవెన్యూ శాఖను చేపట్టారు ఆశాఖ వున్నప్పుడు వీరు జమీందారీ విచారణ సంఘానికి అధ్యక్షత వహించారు. మధ్య దళారీలకు ఉద్వాసన పలుకుతూ "దున్నేవాడిదే భూమి" అన్న నినాదాన్ని లేవనెత్తారు. అప్పటికి జమీందారులు ఇంకా ప్రాబల్యంలో, పలుకుబడికలిగివున్న రోజులు. అందువల్ల వీరి సిఫారసులు కొంత కాలం పాటు అడుగున పడిపోయాయి. అయితే కొన్నేళ్ళ తర్వాత యీ సంస్కరణల ఆవశ్యకతను గుర్తించి కళా వెంకట్రావు తమకు మార్గదర్శకత్వానికి, అభినివేశం కలిగించడానికి ప్రకాశంపంతులు రిపోర్టుపై దృష్టి సారించవలసివచ్చింది.

1945 ప్రాంతం ద్వితీయ ప్రపంచ సంగ్రామం పూర్తికానున్న రోజులవి అంతవరకు గవర్నర్ల అధీనంలోని ప్రాంతీయ ప్రభుత్వాల స్థానే ప్రజాస్వామిక పద్ధతులను అమలు పరించాలని ఆరాటపడుతున్న రోజులవి. ఆలాంటి రోజులలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసనసభకి కాంగ్రెసుపార్టీకి ఎవరిని నాయకుడిగా నిలబెట్టాలి అన్న సమస్య కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆలోచనల్లో ప్రధానంగా ఆక్రమించబడింది

అయితే కాంగ్రెసు అగ్రనాయకుల ఆశీస్సులు వీరికి లభించలేదు. అయినప్పటికీ నాయకత్వానికి ప్రకాశంగారు పోటీచేసి విజయాన్ని సాధించారు. ఉమ్మడి రాష్ట్రానికి 1946 ఏప్రిల్ 30న ముఖ్యమంత్రి అయ్యారు. వీరు సుమారుగా పదమూడు నెలలపాటు అవిభక్త మద్రాసురాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నారు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమాల వల్ల ప్రభావితులై ఎన్నో నిర్మాణాత్మక పథకాల్ని ప్రారంభించారు. వాటిలో ముఖ్యంగా చెప్పదగినవి హరిజనోద్ధరణ, చరఖా ప్రచారం ఉత్పత్తి, వినిమోగదార్ల సహకారసంఘాలు విద్యా అభివృద్ధి వంటి పథకాలు. తర్వాత కాలంలో గ్రామీణ భారతావని స్వరూపాన్ని మార్చివేయగలిగిన సమాజాభివృద్ధి పథకానికి యీ యనే మూలకారకులు.

మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి వదులుకున్న తర్వాత ప్రకాశంగారి రాజకీయ జీవితంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఆ సంఘటనలన్నీ ప్రజల హృదయాలలో ఇప్పటికీ మెదులుతూనే ఉంటాయి. ఎన్ని ఒడుదుడుకులు, సంక్షోభదశలు సంభవించినా ప్రకాశంగారిపై ప్రజలకుగల ప్రేమాభిమానాలు, గౌరవాదరణలు చెక్కు చెదరలేదు. ఆయన సాహస కృత్యాలు అప్రతిహతమైనవి, సాటిలేనివి దేశసేవకు ఆయన చేసిన త్యాగాల్ని ఆంధ్రులకు ఆయనపైగల ప్రేమను దక్షిణ దేశంలో కథలుగా చెప్పుకుంటూ వుంటారు ఆయన తన జీవిత కాలంలోనే ప్రసిద్ధ పురుషుడుగా గణుతికెక్కారు.

1952 డిసెంబరులో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి గావించడంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు సమస్యకు నూతన బలం చేకూరింది. ప్రకాశం పంతులుగారు యీ ఆందోళనకు నిర్మాణాత్మకమైన మార్గదర్శకత్వం నిర్వహించి, ఉద్రేకంతో ఉడికిపోతున్న ప్రజల మనస్సులను సక్రమ తాల నిచ్చే మార్గం చూపించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరి, 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. భారతదేశంలోని ప్రప్రథమ భాషారాష్ట్రమైన ఆంధ్రరాష్ట్రంలో ప్రథమ మంత్రివర్గానికి నాయకత్వం వహించడం సహజసిద్ధమైనది.

ఈ సందర్భంలో ప్రకాశం మంత్రివర్గం సాధించిన విజయాలను ప్రస్తావించడం అప్రస్తుతమేమీకాదు. ఆంధ్రకేసరి నేతృత్వంలో ఎన్నో మంచిపనులు జరిగాయి ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టువంటి బృహత్తర ప్రాజెక్టు, కృష్ణా బ్యారేజి, కొత్తగా ఏర్పాటైన రాష్ట్రానికి ఉన్నత న్యాయస్థాన (హైకోర్టు), తిరుపతిలో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు పేర్కొనదగినవి. 13 నెలల ఆయన పరిపాలనలో ఎన్నో అపూర్వ సంఘటనలు జరిగాయి.

1954లో రాష్ట్ర అవతరణ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోగల 2,000 మంది ఖైదీలను విడుదల చేశారు. ఈ సంఘటన స్వామీజీ వాదులను దళితులను గాంభించింది. నేరపరిశోధనలో ప్రయోగాత్మకమైన దశగా మానసిక శాస్త్రవేత్తలు దీనిని భావిస్తుంటారు. సాధారణ అభిప్రాయాలకు వ్యతిరేకంగా విడుదలయిన యీ ఖైదీలు కొత్త జీవితాన్ని ప్రారంభించి. "సమాజ భద్రతకు భంగం కలుగనిరీతిలో సంఘానికి ఉపయోగపడే సభ్యులుగా వారు స్థిరజీవితాన్ని అలవర్చుకున్నారు" అని ప్రకాశం పరిపాలనను గూర్చి అభిప్రాయపడారు.

పూర్ణ జీవితాన్ని గడిపి, సర్వజనుల ప్రశంసలను, గౌరవాభిమానాలను చూరగొని 1957 మే 20 వ తేదీన ప్రకాశంగారు శాశ్వతంగా కన్నుమూశారు ఆయన జీవితం. ఆయన నిర్వహించిన ఘనకార్యాలు ఆయన జీవితంలో జరిగిన కల్లోలాన్ని ఎత్తిచూపుతాయి. ఆయన ధైర్యస్థైర్యాలు స్వామి శ్రద్ధానందులవారిని గుర్తుకుతెస్తాయి పోరాట సమయంలో ఆయన ప్రదర్శించిన అజేయమైన శక్తి సుభాస్ చంద్రబోసును మరపిస్తుంది. కొండంత వ్యక్తిత్వమే ఆయనకు కొదవలేని ఆస్తి, ఆయుధ దృఢచిత్తము. ఆంధ్రరాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రి కావడం అనివార్యమైంది. దాదాపు 40 సంవత్సరాలపాటు ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాలపై అధిపత్యం వహించారు. ఆంధ్ర చరిత్ర ఆయనను మహోన్నతునిగా ప్రస్తుతించింది.

శ్రీ ప్రకాశం పంతులుగారి విగ్రహావిష్కరణ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ సందేశంలో ఇలా అన్నారు:

"ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారి సాహస జీవితయాత్ర భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక ముఖ్యఘట్టం. మన దేశ చరిత్రపై ఆయన జీవితం చెరగని ముద్రవేసింది. గాంధీయుగంలో దక్షిణాదిన పేరొందిన స్వాతంత్ర్య యోధుల్లో అగ్రేసరుడు ప్రకాశం పంతులుగారు. ఆయన అవిరళ దేశభక్తి, ధైర్యసాహసాలు, రాజకీయ సమ్యగ్దర్శనం మన జాతీయస్వాతంత్ర్య ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రముఖపాత్ర వహించినవి. పోరాట దశనుండి ప్రజల్లో క్రొత్త ఆశలు చిగురింపజేసే విజయపథకు బాటను నిర్మించినవి. ఆయన సేవానిరతి, త్యాగనిరతి ముందు తరాలవారికి మార్గదర్శకము, భవిష్యత్తులో కూడా స్మరణయోగ్యమూ గౌరవనీయమూ కాగల జీవితాన్ని అర్పించి చూపిన మహావీరుడు తెలుగుతల్లి బిడ్డడు కావడం మనందరి అదృష్టం. ఆ ఆదర్శ పురుషుని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకునే అవకాశం మనకు కలుగడం మనకు గర్వకారణం. పవిత్ర ప్రజాస్వామిక వ్యవస్థకు చిహ్నమైన శాసనసభా భవనం సమీపంలోనే ప్రజానాయకుడైన ప్రకాశం పంతులుగారి విగ్రహ ప్రతిష్ఠ జరగడం సముచిత నిర్ణయం."

జనసంబంధ మంత్రి సందేశం

రాష్ట్ర జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ తమ సందేశంలో ఇలా అన్నారు

"హైదరాబాదు నగరం మధ్యభాగంలో శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న సందర్భంగా మరు ప్రచురిస్తున్న అభినందన సంచికకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రకాశంగారు ప్రముఖ జాతీయ నాయకుడు. దేశ స్వాతంత్ర్యానికై ఆయన చేసిన త్యాగాలు సుప్రసిద్ధమైనవి. ప్రకాశంగారు సాహసవంతుడైన రాజకీయవాది నిర్భయుడైన పరిపాలనాదక్షుడు వీటన్నిటిని మించి దళితవర్గాల ప్రజల ఉద్ధారకుడు. ఈ లక్షణాలవల్లనే ఆయన ప్రజాహృదయములలో శాశ్వత గౌరవస్థానం అలంకరించారు."

మద్రాసులో హిందీ సినిమాల నిర్మాణం నిలిపివేత

మద్రాసు, మార్చి 24

మద్రాసులో యీ సంవత్సరం మార్చి 31 నుంచి హిందీ చిత్రాల నిర్మాణం నిలిపివేయబడుతుంది.

ఇండియన్ మోషన్ పిక్చర్స్ అసోసియేషన్, ఫిలిం ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సంప్రదించిన అనంతరం, బొంబాయి సినిమా ప్రొడ్యూసర్ల కోర్కెకు అనుగుణంగానే మద్రాసు హిందీ సినిమా ప్రొడ్యూసర్లు నేడు పై నిర్ణయం చేశారు.

స్థిరమైన ద్రవ్యనిధి ఏర్పాటుకు ఫ్రాన్స్ సంసిద్ధత

డిగాల్ వెల్లడి

(లియాన్), ఫ్రాన్స్. మార్చి 24

వివక్షరహితమైన, స్థిరమైన, సమానమైన, ప్రపంచ వ్యాపారానికి న్యాయం చేకూర్చే అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఏర్పరచే విషయంలో ఫ్రాన్సు తాను చేయగలిగిన సహాయం చేయటానికి సిద్ధంగా ఉందని ఫ్రాన్సు అధ్యక్షుడు చార్లెస్ డిగాల్ నేడు చెప్పారు.

లియాన్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా చెప్పారు. అయితే ఆ నిధి విషయంలో ఆయన "బంగారం" పేరును ఉచ్చరించలేదు.

తమదేశానికి సహకారం విషయంలో చాలా అభిలాష ఉన్నదని ముఖ్యంగా ప్రతి విషయానికి ఆధారమైన ద్రవ్యనిధి విషయంలో తాను చేయగలిగిన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉమ్మడి మార్కెట్‌లోని ఇతర దేశాలుకూడా ఈ విషయంలో తమకు సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ బాక్సింగ్ పోటీల్లో సర్వీసెస్ జట్టు ఘనవిజయం

రైల్వేలకు ద్వితీయ స్థానం, ఆంధ్రకు 7 వ స్థానం

జమ్‌షెడ్‌పూర్, మార్చి 24

నేడిక్కడ పూర్తయిన జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీ ఫైనల్స్‌లో 50 పాయింట్లు సాధించి సర్వీసెస్ జట్టు 12 వ సారి విజయాన్ని సాధించింది.

జంషెడ్‌పూర్‌లో ఈ 14 వ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు మార్చి 21 న ప్రారంభమై, నేడు అంతమైనాయి. 50 పాయింట్లు సాధించి సర్వీసెస్ జట్టు ఛాంపియన్‌షిప్‌ను గెల్చుకొనగా 18 పాయింట్లు మాత్రమే సాధించిన రైల్వే జట్టు ద్వితీయస్థానం పొందింది. ఆంధ్రకు 3 పాయింట్లు మాత్రమే లభించాయి. 7 వ స్థానంలో ఉన్నది. సర్వీసెస్ జట్టు 1956 నుండి (ఒక్క 1962 పోటీలలో పాల్గొననప్పుడు తప్ప) ఇప్పటివరకూ ఆ ఛాంపియన్‌షిప్‌ను సాధిస్తూనే ఉంది.

లైట్ ఫ్లయివెయిట్‌లో లాన్స్ నాయక్ హర్నామ్ బహదూర్ థాపా (సర్వీసెస్) ఎ. సి. మూర్తి (రైల్వేస్)ను ఓడించారు ఫ్లయి వెయిట్‌లో దాసా మహారాష్ట్రకు చెందిన పిహావాలాను ఓడించారు. బాంటం వెయిట్‌లో లాన్స్ నాయక్ వేణు రామమూర్తి (రైల్వేస్)ను మొదటి రౌండులో నాకౌట్ చేశారు.

ఫెదర్ వెయిట్‌లో: దెసిస్వామి జాతీయ ఛాంపియన్ (సింహళం). సోమయ్య (బీహార్)ను రెండవ రౌండ్‌లో ఓడించారు.

లైట్ వెయిట్: భూమ్ బహదూర్‌సింగ్ (సర్వీసెస్) బీహార్‌కు చెందిన దాస్‌ను రెండవ రౌండ్లో ఓడించారు.

వెల్టర్ వెయిట్‌లో లాన్స్‌నాయక్ భోస్లా (సర్వీసెస్) రైల్వేలకు చెందిన ఇనాసిని ఓడించారు.

లైట్ మిడిల్ వెయిట్‌లో లాన్స్‌నాయక్ ఆలిక్‌సింగ్ రాబర్ట్స్ (బీహార్)ను మొదటి రౌండ్లోనే ఓడించారు. మిడిల్ వెయిట్‌లో లాన్స్‌నాయక్ పాల్‌సింగ్, రైల్వేలకు చెందిన మెక్‌మార్టిన్‌ను, లైట్‌హెవీవెయిట్‌లో సర్దార్‌సింగ్ (సర్వీసెస్), రైల్వేలకు చెందిన వియర్స్‌ను మొదటి రౌండ్లో ఓడించారు.

ఉత్తమ బాక్సర్‌గా డి. స్వామి (సర్వీసెస్) ఉత్తమ లూజర్‌గా వి. బీస్ (బీహార్)లు గెలుపొందారు. హరనాసింగ్‌కు (ఆసియన్ ఛాంపియన్) ప్రత్యేక బహుమతి లభించింది.

వివిధజట్లకు లభించిన ఛాంపియన్‌షిప్ పాయింట్లు ఈ క్రిందివిధంగా వున్నాయి: సర్వీసెస్-50, రైల్వేస్-18, బీహార్-14, బెంగాల్-4, మహారాష్ట్ర 3, పంజాబ్-2, హర్యానా-0, ఒరిస్సా-1, ఆంధ్ర-3, మధ్యప్రదేశ్-6.

వచ్చే సంవత్సరపు జాతీయ బాక్సింగ్ పోటీలు కూడా జమ్‌షెడ్‌పూర్‌లోనే బహుశా జరగవచ్చునని తెలుస్తోంది. అయితే ఈ పోటీలు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరగాలనే ఒక ప్రతిపాదన కూడా ఉన్నందున ఎక్కడ జరిపేదీ అమెచ్యూర్ బాక్సింగ్ ఫెడరేషన్ కౌన్సిల్ నిర్ణయించుకోవాల్సి ఉంది.

వెస్టిండీస్ జట్టులో మార్పులు

ఇంగ్లండుతో 5 వ టెస్టుకై

జార్జిటౌన్, మార్చి 24

జార్జిటౌన్‌లో వచ్చే గురువారంనుండి ఇంగ్లండుతో 5 వ క్రికెట్ టెస్ట్‌లో పాల్గొనబోతున్న వెస్టిండీస్ జట్టులోకి లెస్టర్ కింగ్ అనే జమైకా ఫాస్టుమీడియం బౌలర్ నూతనంగా చేర్చుకొనబడుతున్నారు.

ఈసారి టెస్ట్ ఆరురోజులపాటు జరగబోతోంది. సిరీస్ సమానం చెయ్యాలంటే వెస్టిండీస్ ఈసారి గెలవాల్సివుంది. అందుకని వెస్టిండీస్ జట్టులో ఈ సారి మూడు మార్పులు జరిగాయి. వెస్‌హాల్ మరల జట్టులోకి ప్రవేశిస్తున్నాడు. లోగడ దెబ్బతగిలి కోలుకొన్న డేవిడ్‌ హోల్‌ఫోర్డ్ కూడా ఈసారి ఆటలో పాల్గొంటాడు.

ట్రినిడాడ్ టెస్ట్‌లో ఆల్‌రౌండర్లుగా ఉన్న జోయ్‌కారూ, విల్లీ రోడ్రిగుయెజ్‌లు ఈసారి వదలివేయబడుతున్నారు. అంతేగాదు టోనీవద్ద గట్టిదెబ్బతిన్న గిబ్స్ కూడా ఈసారి పోటీల్లో పాల్గొంటాడో లేదో తెలియదు.

కొత్తగా జట్టులో ప్రవేశిస్తున్న కింగ్ 1961-62 లో కింగ్‌స్టన్‌లో భారత్‌పై జరిగిన 5 వ టెస్ట్‌లో మాత్రం పాల్గొన్నాడు. అప్పుడు అతడు 46 పరుగులకు 5 వికెట్లు, 18 పరుగులకు 2 వికెట్లు పడగొట్టాడు.

అయితే ప్రస్తుతం వెస్టిండీస్‌కు ఫాస్టు బౌలర్ల అవసరం దృష్ట్యా ఇతణ్ణి ఎన్నుకొనడం జరిగింది తప్ప అంతకన్నా ప్రత్యేకత లేమీ లేదని రాయిటర్ రాస్తున్నాడు

కలకత్తా హాకీలో ప్రతిష్టంభన

కలకత్తా, మార్చి 24

కలకత్తా హాకీ లీగ్ మాచ్‌లనుండి 'అంపైర్లు' వెళ్ళిపోవడంవల్ల లీగ్ హాకీలో ఏర్పడ్డ ప్రతిష్టంభన నేడు కూడా కొనసాగుతోంది.

రెండవ డివిజన్ లీగ్ మేచ్‌ల విషయంలో అంపైర్ల రిపోర్టుకు బెంగాల్ హాకీ అసోసియేషన్‌కు చెందిన లీగ్ సబ్ కమిటీ ఏమీ ప్రాముఖ్యత ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ అంపైర్లు ఈ చర్య తీసుకొన్నారు.

అయితే బెంగాల్ హాకీ అసోసియేషన్ ఇవాళ జరిగే పోటీలను మాత్రం ప్రకటించి ఉభయ పక్షాలు ఏర్పాటు చేసిన అంపైర్లతో మొదటి డివిజన్ లీగ్ పిక్చర్స్‌లో నేడు రేంజర్లకు, తూర్పు రైల్వే క్రీడా క్లబ్‌కు మేచ్ జరిపింది. అది ఎవరూ గోల్ చేయని డ్రా అయింది.

పాకిస్తాన్‌పై కెన్యా గెలుపు

2 వ హాకీ టెస్ట్‌లో

నైరోబీ మార్చి 24

ఇక్కడ పాకిస్తాన్ కెన్యా జట్ల మధ్య జరిగిన రెండవ ఆఖరి హాకీటెస్ట్‌లో 1-0 గోల్సులో కెన్యా గెలుపు సాధించింది. నిన్న మేచ్‌లో 4-0 తో పాకిస్తాన్ గెలిచింది. ఇప్పుడు పాకిస్తాన్ ఉగాండా వెళుతోంది. అక్కడ రెండు టెస్ట్ మేచ్‌లు, రెండు డిస్ట్రిక్ట్ మాచ్‌లు ఆడిన అనంతరం ఈనెలాఖరుకు పాకిస్తాన్ చేరుతుంది.

నేతాజీ యువజన గ్రంథాలయం వార్షికోత్సవం

విజయవాడ, మార్చి 25

విజయవాడ సీతారాంపురంలోని నేతాజీ యువజన గ్రంథాలయం 6 వ వార్షికోత్సవం నిన్న జరిగింది.

రాత్రి జరిగిన బహిరంగసభలో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ, దేశ రాజకీయ పరిస్థితులను వివరించి, కాంగ్రెసు ప్రభుత్వం మారిననాడే ప్రస్తుతం యువజనులు ఎదుర్కొంటున్న దుస్థితులు తొలగిపోతాయని అన్నారు.

సభకు శ్రీ అనరావు లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ కొర్లి నాగేశ్వరరావు పోలీసు అత్యాచారాలను గూర్చి, యువజనుల సమస్యలు, కర్తవ్యం గురించి మాట్లాడారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీయుతులు కవతం సుబ్బారావు (అధ్యక్షులు) ఇకారి అప్పలనాయుడు (ఉపాధ్యక్షులు) ఎడారి నర్సాపితావు (కార్యదర్శి), అంకిరెడ్డి వెంకటేశ్వరరావు (సహ కార్యదర్శి), చీపురుపల్లి సింహాచలం (కోశాధికారి) వీరుగాక మరినలుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. రాత్రి సభానంతరం యువజన గ్రంథాలయ నాట్యమండలి వారిచే 'పరీక్ష' కార్మికపురం యువజన కళాక్షేత్రం వారిచే 'పోలీసు' నాటికలు ప్రదర్శించబడ్డాయి.

సర్వసభ్య సమావేశంలో విజయవాడ హోటళ్ళ ధరలు పెరిగింపబడ్డ నిరసన వ్యక్తపరుస్తూ, సీతారాంపురంలో రోడ్లు బాగుచేయించాలనీ, పబ్లిక్ లావెటరీస్ నిర్మించాలనీ డిమాండ్ చేస్తూ తీర్మానించారు.

దేశంలో ఆహార మండలాలు కొనసాగుతాయి

కేంద్ర ఆహారమంత్రి వెల్లడి

బెంగుళూరు, మార్చి 24

ప్రస్తుతం ఉంటున్న కంట్రోళ్ళు, ఆహార మండలాల విధానం ప్రస్తుతానికి ఇలాగే కొనసాగుతాయని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజీవనరామ్ నేడిక్కడ చెప్పారు. అంతేకాక ఆహార సేకరణ ధరల్లోకూడా దేశం మొత్తంపై మార్పేమీ ఉండబోదన్నారు.

అయితే, దేశం ఆహారపరంగా మెరుగయినట్లయితే ఈ కంట్రోళ్ళు నెమ్మదిగా తొలగింపబడతాయని ఆయన హామీ ఇచ్చారు.

పనామా అధ్యక్షుని తొలగింపు

జాతీయ శాసన సభచే

పనామాసిటీ, మార్చి 24

పనామా జాతీయ శాసనసభ నేడు పనామా అధ్యక్షుడు మార్కో రోబెల్స్‌ను ఆ పదవి నుండి తొలగించింది.

అతడు రాజకీయ కార్యకలాపాలను విస్తృత పర్చటం మూలంగా రాజ్యాంగాన్ని ధిక్కరించారనే అభిప్రాయంతో ఈ చర్య తీసుకోబడింది.

అయితే జాతీయ శాసనసభ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ఆమోదించేవరకూ ఇది అమలుపరచటానికి వీలులేదు. అధ్యక్షుడు సెనేటర్ రోబెల్స్ తమ పదవీకాలం అక్టోబరులో పూర్తయేవరకు శాసనసభ ఏంచేసినా పదవిలో ఉండదల్చినట్లు తేటతెల్లం చేశారు.

గత మే 21 న ప్రెసిడెన్సీ అభ్యర్థిగా డేవిడ్ సామ్యూడియోను అధికార పక్ష అభ్యర్థిగా ఎన్నుకొన్నందుకు నిరసనగా 8 పక్షాల ఐక్యసంఘటన ప్రభుత్వంనుండి రిపబ్లికన్ పార్టీ విడిపోయింది. దేశంలో ఇది మూడవ పెద్దపార్టీ. దానికి నాయకుడు ప్రస్తుత ఉపాధ్యక్షుడు డెల్‌వాల్లే.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టరుగారిచే అప్రూవ్ కాబడినది వ్యవసాయదారుని పనిలో పరీక్ష చేయబడినది
మంచి ఉత్పత్తులు 'రాజశ్రీ' సమర్పిస్తుంది.

"రిఫ్‌కో" పంపులు. మోటార్లు స్విచ్‌గేరులు, విడిభాగములు

జిల్లాలవారి డీలర్లు, స్టాకిస్టులు మరియు ఏజెంట్లు కావలెను.

వివరములు

హెడ్ ఆఫీస్ & ఫ్యాక్టరీ
రాజశ్రీ ఇండస్ట్రియల్ ఫౌండ్రీ కం.
అమ్మాంకులం రోడ్ పి మెన్, పలయన్
కోయంబత్తూరు - 18

బ్రాంచి
పి. పద్మనాభయ్య నేమ్సు ఆర్గనైజరు
రాజశ్రీ ఇండస్ట్రియల్ ఫౌండ్రీ కం
4/3/303, ఓల్డు బోయిగూడ.
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.3



బ్రాంచీలు
మధుర, సేలం, బెంగుళూరు

తెలుగులో
గోర్కీ పుస్తకాలు

నా బాల్యసేవ	398 పేజీలు	రు. 3-20
నా ప్రపంచం	380 ,,	రు. 6-00
నా విశ్వవిద్యాలయాలు	170 ,,	రు. 1-70
డాలరు పిశాచం	38 ,,	రు. 1-50
అమ్మ		రు. 3-00

పోస్టేజి అదనం

ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్

ADMARK



ప్రతి సంవత్సరమూ లక్షలాది ప్రవేశించే బ్యాంకులో అతడు ప్రవేశించాడు

పతి సంవత్సరమూ వేలకొలది జనులు తమ ఆదా సొమ్మును స్టేట్ బ్యాంకు దాఖలలో దాచుకొంటున్నారు. ఈ నాడు సుమారు 950 కోట్ల రూపాయలకు పెరిగిన మొత్తం నిలవయున్న నిధి. అది పరిశ్రమను మరియు వ్యవసాయమును స్టేట్ బ్యాంకు చాలా ఎక్కువగా సహకరించునట్లు చేయుచున్నది. అది లక్షలాది భారతీయులు నివసించియుండే చోట్లకు బ్యాంకు సౌకర్యములు సంభవనీయ మగునట్లు చేయుచున్నది. అన్నిటిమించి, అది విశ్వాసముకు, నమ్మకము నిశ్చల గుఱుతుగా నిలిచియున్నది. జనులు తమ బ్యాంకుయందు కలిగియున్న నమ్మకము.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపు ఎడిటర్. ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకుడు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.